నవతెలంగాణ
1
వరంగల్
మంగళవారం నవంబర్ 12, 2024

వరి కోతల్లో రైతులు పద్ధతులు పాటించాలి

నవతెలంగాణ-నెక్కొండ



వరి కోత సమయంలో యంత్రాలతో వరి కోస్తున్న సమయంలో తాలు, మట్టి లేకుండా చూసుకునేందుకు పలు జాగ్రత్తలు తీసుకోవాలని నర్సంపేట ఏడిఏ దామోదర్ సూచించారు. నెక్కొండ రైతు వేదికలో వరి కోత మిషన్ ఓనర్స్, డ్రైవర్స్, రైతులకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఏడిఏ దామోదర్ మాట్లడుతూ వరి కోత సమయంలో వరి చేను పూర్తిగా పక్వానికి వచ్చిన తర్వాత మాత్రమే కోయాలని, తాలు లేకండా చూసుకోవాలన్నారు. వరి కోత మిషన్ ఉపయోగించే సమయం భోయర్ ఆన్లో ఉంచుకోవాలని, కోత మిషన్ యొక్క ఆర్పీఎం 19-20 మధ్య వుండేటట్లు, గేర్. స్ప్రోట్ ఏ2 నుంచి బి10పెట్టి కోత కోయలన్నారు. తాసిల్దార్ రాజకుమార్, మార్కెట్ సెక్రటరి కష్ణ మినన్రావు, మండల వ్యవసాయ అధికారి ఏ. నాగారాజు, ఎస్సై మహేందర్, వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

సమగ్ర కుటుంబ సర్వేలో గందరగోళం

శిక్షణలోనే లోపాలు.. టీచర్లకు తప్పని పాట్లు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల సమగ్ర కుటుంబ సర్వే గందరగోళంగా మారింది. 75 కాలమ్‌లలో వివరాలను భర్తీ చేయడానికి టీచర్లు, సిబ్బంది తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. తొలుత టీచర్లు మధ్యాహ్నం వరకు పాఠశాలల్లో తరగతులు చెప్పి, అనంతరం సర్వే నిర్వహించాలని నిర్ణయించిన ప్రభుత్వం వాస్తవ పరిస్థితులను తెలుసుకొని ప్రతి రోజు ఉదయం నుండి సర్వే చేసేలా ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల నేపథ్యంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, సిబ్బంది సర్వే చేస్తున్న టీచర్లపై పెత్తనం చేసేలా ప్రయత్నించడం ఇబ్బందికరంగా మారింది. హన్మకొండ జిల్లా వేలేరు మండలంలో ఎంపిడిఓ ఆదివారం ఉదయం హుటాహుటిన టీచర్లు వచ్చి సర్వేకు సంబంధించిన పత్రాలను తీసుకువెళ్లాలని ఆదేశాలివ్వడంతో టీచర్లు ఆదివారం వారి కార్యక్రమాలన్నింటినీ రద్దు చేసుకొని హుటాహుటిన వేలేరుకు వెళ్లి పత్రాలతోపాటు సామాగ్రిని అందుకున్నారు. ఈ క్రమంలో ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది టీచర్లపై అధికారం చెలాయించే ప్రయత్నించడంపై టీచర్లు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. ఇదిలావుంటే మండలంలో సర్వేకు సంబంధించిన శిక్షణలోనూ అనేక లోపాలు దొర్లినట్లు సమాచారం. 75 కాలమ్‌లను పూర్తి చేయడానికి అనుసరించాల్సిన విధివిధానాలను సమగ్రంగా వివరించలేదన్న ఆరోపణలున్నాయి. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం సమగ్ర సర్వేను నిర్వహించిన విషయం విదితమే. దూరప్రాంతంలో వున్న వాళ్ల సైతం





సొంతూళ్లకు వచ్చి మరీ సర్వేలో పాల్గొని కుటుంబ వివరాలను సర్వే చేస్తున్న సిబ్బందికి వివరించి సహకరించారు. మళ్లీ తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం సమగ్ర కుటుంబసర్వే అంటూ మళ్లీ చేపట్టడం అటు ప్రజల్లో ఇటు అధికారుల్లోనూ అసహనం వ్యక్తమవుతుంది. గతంలో చేసిన సమగ్ర సర్వేకే దిక్కు లేదు.. మళ్లీ ఇప్పుడు సర్వేదేనికి ? అంటూ ప్రజలు సైతం అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

టీచర్ల పరేషాన్..

ఎక్కడ పని చేస్తున్న టీచర్లకు అక్కడే సర్వే బాధ్యతలు ఇచ్చినా ఇంటినెంబర్లు తెలియక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వీరికి సహాయకంగా పంచాయతీ సిబ్బందిని కూడా నియమించకపోవడంతో తొలి వారం రోజులు ఇంటినెంబర్ల వారీగా తెలుసుకొని స్టిక్కర్లు వేయడమే కష్టసాధ్యమైంది. శిక్షణా కార్యక్రమంలో ఇచ్చిన మ్యాప్‌లను బట్టి వెళితే సర్వే చేయాల్సిన ఇళ్లు, కుటుంబాలు తెలియకపోవడం గందరగోళానికి కారణమైంది. స్థానిక పాఠశాలల్లో టీచర్లుగా పనిచేస్తున్నా వార్డుల వారీగా ఇంటి నెంబర్లు తెలియకపోవడంతో చాలా సమయం తెలుసుకోవడానికి పట్టిందని టీచర్లు వాపోతున్నారు. 75 కాలమ్‌లను భర్తీ చేయడానికి అన్ని కోడ్‌లవారీగా భర్తీ చేయాల్సి వస్తుండడంతో ఒక్కో ఇంటికి 45 నిమిషాల నుండి గంట సమయం పడుతుందని వాపోతున్నారు.

స్థానికుల విముఖత

చాలా గ్రామాల్లో ఈ సర్వేకు సమాచారం ఇవ్వడానికి సైతం స్థానికులు విముఖత వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తుంది. 'అప్పుడు సీఎం కేసీఆర్ కూడా సర్వే చేయించిండు.. దానితోటి ఏం చేసింద్రు.. ఆ సర్వే నివేదికతోటి ఇప్పుడు కూడా చేయాలనుకుంటే చేయ్యొచ్చు కదా ..' అంటూ టీచర్లను ప్రశ్నిస్తున్నారు. సర్వే ఫారమ్‌లలో వున్న ప్రశ్నలకు సమాధానాలు చెప్పడానికి కూడా ఇష్టపడడం లేదు. ఇలావుంటే అద్దె ఇండ్లలో వున్న వారి పరిస్థితి మరింత భిన్నంగా వుంది. అద్దెకు ఉంటున్న వారి వివరాలు మా ఇంటి నెంబర్‌పై రాయొద్దని అంటున్న భవన యజమానులు కూడా వున్నారు. దీంతో అద్దె ఇండ్లలో వున్న వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆర్థిక స్థితిగతులు, ప్రభుత్వం నుండి పొందుతున్న పథకాల వివరాలు, ఆస్తిపాస్తుల వివరాలు చెప్పడానికి ఇష్టపడడం లేదు. దీంతో టీచర్లు 75 కాలమ్‌లను భర్తీ చేయడానికి తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.

కోడ్‌లతో తీవ్ర జాప్యం..

కుటుంబసర్వేలో కుటుంబసభ్యుల వివరాలు రాయడానికి బదులు కోడ్‌లను భర్తీ చేయాల్సి రావడంతో ఆ కోడ్‌లను మాన్యువల్‌ను చూసి భర్తీ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో ఎక్కువ సమయం పడుతుంది. ఒక్కో కుటుంబానికి చెందిన సమాచారం భర్తీ చేయడానికి గంట పడుతుండడంతో టీచర్లలో ఆందోళన వ్యక్తమవుతుంది. పలువురు టీచర్లు వారి కుటుంబసభ్యుల సహకారంతో ఆదివారం సైతం సర్వేలో పాల్గొన్న పరిస్థితి వుంది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన సమయంలోపు సర్వే పూర్తవుతుందో, లేదోనన్న ఆందోళన టీచర్లలో వ్యక్తమవుతుంది. క్షేత్రస్థాయిలో పంచాయతీ సిబ్బంది సర్వే చేస్తున్న టీచర్లకు సహకరించేలా ఆదేశాలు జారీ చేస్తే సర్వే త్వరితగతిన పూర్తయ్యే అవకాశముందని టీచర్లు అభిప్రాయపడుతున్నారు.

ఘనంగా మైనార్టీ వెల్ఫేర్ డే

నవతెలంగాణ-వర్ధన్నపేట

వర్ధన్నపేట పట్టణంలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలలో భారత రత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ 136 జన్మదినం పురస్కరించుకుని (మైనార్టీ వెల్ఫేర్ డే)ను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ శ్రీధర్, మున్సిపాలిటీ చైర్మన్ అరుణ



పాల్గొని ఆయన సేవల గురించి కొనియాడారు. మౌలానా అబ్దుల్ కలాం ఎనలేని సేవ చేశారన్నారు ఆయన జన్మదినం సందర్భంగా మైనారిటీ కళాశాలలో స్కూల్ డే నిర్వహించుకుంటున్నట్టు తెలిపారు. అనంతరం ప్రిన్సిపాల్ వస్కుల రాజు మాట్లాడుతూ భారత స్వతంత్ర ఉద్యమంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఎనలేని సేవ చేశారని వారిస్ఫూర్తి, పోరాట ప్రతిమను గుర్తు చేసుకుని విద్యార్థులు ఉన్నత స్థాయిలో ముందుకెళ్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ రెండవ కౌన్సిలర్ తోటకూరి రాజమణి, ఉపాధ్యాయులు సరిత, అనిత సౌజన్య, మురళి, రమేష్, ఉపేందర్, శేఖర్, గౌస్, అక్బర్, పలువురు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండలంలోని అమీనాబాద్ సొసైటీ పరిధిలోని పాపయ్యపేట, ఎల్లాయిగూడెం, తిమ్మరాయన్ పహాడ్, గొల్లబామతండా, సెంటర్లో సొసైటి చైర్మన్ మురహరి రవి, మాజీ సర్పంచ్ సిద్ధన రమేష్, జెడ్పీటీసీ పత్తినాయక్ ప్రారంభించారు.ఈ సందర్భంగా సంఘ చైర్మన్ మురహరి రవి మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వం సూచించిన విధంగా కొనుగోలు కేంద్రంలో అమ్మితే ప్రభుత్వం ప్రకటించిన రూ.500 రూపాయల బోనస్ వర్తిస్తుందన్నారు.



ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు జాటోత్ స్వామి, అమీనాబాద్ మాజీ ఎంపీటీసీ కడారి సునీత సాయిలు, ఎల్లాయి గూడెం మాజీ ఎంపీటీసీ వెంకన్న, కనకమల్లు ,అమీనాబాద్ మండల యూత్ ప్రెసిడెంట్ బండి హరీష్, కంచ ప్రభాకర్, భూక్య భాస్కర్, అమీర్, బుర్ర సుదర్శన్, గుర్రం రవి, భానుదేవ్ సింగ్, సతీష్ , మాజీ ఎంపీటీసీ ధారావత్ భద్రు పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ సాగుతో అధిక లాభాలు

జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సంగీతలక్ష్మి

నవతెలంగాణ-వర్ధన్నపేట

ప్రస్తుతం రైతులకు ఆయిల్ సాగు చాలా ఉపయోగంగా ఉందని, సాగుతో రైతులు ఆర్థికంగా బలపడతారని జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సంగీత లక్ష్మి అన్నారు. శుక్రవారం వర్ధన్నపేట మండలం ఇల్లందలో రైతు తక్కలపల్లి సత్య నారాయణ రావు ఆయిల్ ఫామ్ క్షేత్రంలో ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో రైతులకు ఆయిల్ ఫామ్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా



జిల్లా ఉద్యానవన శాఖ అధికారిక సంగీత లక్ష్మీ మాట్లాడుతూ దేశంలో అత్యధికంగా ఆయిల్ పామ్ సాగు చేసే రాష్ట్రాలలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు ముందు వరుసలో ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా రైతులతో కలిసి అధికారులు ఆయిల్ పామ్ తోటను పరిశీలించారు. రైతు అవలంబిస్తున్న విధానాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.కొత్తగా ఆయిల్ సాగుకు ప్రభుత్వం ప్రోత్సాహకాలను అందిస్తుందని రైతులకు ఆమె వివరించారు .ఈ కార్యక్రమంలో రామ్ చరణ్ ఆయిల్ ఇండస్ట్రీస్ జి యం సతీష్ నారాయణ్, హెచ్ ఓ టీ రాకేష్, ఫైల్డ్ ఆఫీసర్ దేవరాజ్ పాల్గొన్నారు.

సైబర్ క్రైం, రోడ్డు ప్రమాదాల పట్ల అవగాహన

ఏసిపి నరసయ్య

నవతెలంగాణ-వర్ధన్నపేట

రోడ్డు ప్రమాదాలు నిత్యం ఏదో ఒక చోట జరుగుతున్నాయని వాహనాదారులు ప్రజలు అప్రమత్తంగా రోడ్డు ప్రమాదాల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని వర్ధన్నపేట ఏసిపి నర్సయ్య అన్నారు. వర్ధన్నపేట పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు సైబర్ క్రైమ్, రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఏసీపీ నరసయ్య మాట్లాడుతూ ఆన్లైన్ సోషల్ మీడియా వినియోగం



బాగా పెరిగిందని సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో యువత అప్రమత్తంగా సైబర్ నేరాలపై పలు జాగ్రత్తలు తీసుకోవాలని డయల్ 100కు తెలిపి వారి ఫిర్యాదు చేయడంతో పాటు పోలీసులను సంప్రదించి సైబర్ మోసాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు రోడ్డు ప్రమాదాల నివారణ కోసం వాహనదారులకు ప్రతి ఇంటిలోని వారి కుటుంబ సభ్యులకు ప్రమాదాల పట్ల కొంత అవగాహన కల్పించి విద్యార్థులు వారి వంతుగా కృషి చేయాలని ఏసిపి కోరారు. పలు దుకాణ సముదాయాలతో పాటు రద్దీగా ఉండే ప్రాంతాల్లో ఇంటి యజమాలను సైతం సీసీ కెమెరాలపై దృష్టి పెట్టాలన్నారు. సిసి కెమెరాలు ప్రతి చోట ఉన్నట్లయితే నేరాలు జరగకుండా ఉంటాయని ఎక్కడ ప్రమాదాలు జరిగిన సత్వరమే వారిని గుర్తించే విధంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ కె శ్రీనివాసరావు ఎస్సై లు చందర్, రాజు పోలీసు సిబ్బంది కళాశాల ప్రిన్సిపాల్ విద్యార్థులు పాల్గొన్నారు

గొల్ల కురుమలకు న్యాయం చేయాలి

జీఎంపీఎస్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పరికి మధుకర్

నవతెలంగాణ-వరంగల్

మూగజీవాల మేత కోసం ఉపయోగపడే 559, 1016,432 జీవోలను పూర్తిస్థాయిలో అమలు చేసే గొల్లకురుమలకు న్యాయం చేయాలని తెలంగాణ గొర్రెలు, మేకల పెంపకందార్ల సంఘం వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పరికి మధుకర్ అన్నారు. గొల్ల కురుమలకు సంబంధించిన పలు సమస్యలను పరిష్కరించాలని, పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ సత్యశారద కు



జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం జిల్లా అధ్యక్షులు నగరబోయిన సారంగం అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ మాట్లాడుతూ గత ప్రభుత్వాలు గొర్రెలు, మేకల మేత కోసం పంచరాయి, పోరంబోకు, చెరువు శిఖరం, ప్రభుత్వ భూములలో మేపుకునేలా 559జీవోను తీసుకువచ్చారని అన్నారు. చెరువు కట్టలకు ఉన్న తుమ్మ చెట్ల కొమ్మలను నర్కొని గొర్రెల, మేకలకు మేత కోసం ఉపయోగించుకోవచ్చని 1016,432 జీవోను తీసుకు వచ్చినా పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదన్నారు. వెంటనే ప్రభుత్వానికి సంబంధించిన పంచరాయి, పోరంబోకు, అసైంటు,చెరువుశిఖం భూములకు,కాల్వ కట్టు భూములకు హద్దులు ఏర్పాటు చేసి, మూగజీవాల మేత కోసం కేటాయించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం గొల్లకురుమలకు రెండో విడత గొర్రెలు పంపిణీలో భాగంగా లబ్ధిదారుల అకౌంట్లోకి రూ.2లక్షల నగదు బదిలీ చేస్తామని హామీ ఇచ్చి గొల్లకురుమలను మరిచారని అన్నారు. తక్షణమే వారిచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రమాదవశాత్తు చనిపోయిన గొర్రె కాప ర్లకు రూ.10 లక్షల ఎక్స్గ్రేషన్ ఇవ్వాలని,ఖాళీగా ఉన్న వెటర్నరీ పోస్టులను భర్తీ చేయాలని, మూగ జీవాలకు సరిపడు మందులు అందించాలని, ప్రభుత్వమే డిమాండ్ చేశారు.కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు చల్ల మల్లయ్య, జిల్లా ఉపాధ్యక్షులు కావటి సారయ్య,మైల రాజు, జిల్లా కమిటీ సభ్యులు జక్క రవి, పులిపాటి శ్రీనివాస్, కడిదల రామారావు ,ఆబర్ల రాజు పాల్గొన్నారు.

ఇలాగైతే..ఎలా ?

నాలుగేండ్లయినా సమస్య పరిష్కారం కావాట్లే..?

'ప్రజావాణి'పై బాధితుల అసంతృప్తి

కలెక్టర్ ఆదేశించినా పరిష్కారం కాని సమస్యలు

నవతెలంగాణవరంగల్

ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం వరంగల్ కలెక్టరేట్‌లో అధికారులు ప్రజావాణి కార్యక్రమం చేపడుతున్నారు. అయితే సమస్యల పరిష్కారం కోసం ప్రజలు వినతిపత్రాలు అందజేస్తున్నా కొన్ని సమస్యలు పరిష్కారం కావట్లేదు. దీంతో వినతిదారులు కార్యాలయాల చుట్టూ తిరుగుతూ విసిగివేసారిపోతున్నారు. దీంతో పాటు ప్రజావాణి కార్యక్రమంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రతి సమావేశంలో కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసినప్పటికీ సమస్యలు పరిష్కారం కాకపోవడంతో ఆ ఆదేశాలను అధికారులు బేఖాతరు చేస్తున్నట్టుగా కనిపిస్తోందని పలువురు చర్చించుకోవడం గమనార్హం. కొన్ని సమస్యలు ఏండ్లు గడుస్తున్నా పరిష్కారానికి నోచుకోకపోవడంతో బాధితులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలి : కలెక్టర్

వరంగల్ జిల్లా కలెక్టరేట్లో నిర్వహించే ప్రజావాణికి పదుల సంఖ్యలో ప్రతివారం వినతిదారులు తమ సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రాలను అందజేస్తున్నారు. ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా చూడాలని వెంట వెంటనే పరిష్కరించి ప్రజలకు ప్రభుత్వం మీద నమ్మకాన్ని పెంచేదిగా ఉండాలని జిల్లా అధికారులను ఆదేశించారు.



పరిష్కారం కాని కొన్ని వినతులు

వరంగల్ జిల్లాలోని నెక్కొండ మండలం రెడ్లవాడలో బైకాని సోమయ్య పేరు మీద ఉన్న రెండున్నర ఎకరాల భూమిని నారబోయిన ఎల్లయ్య అక్రమంగా పట్టా చేయించుకున్నారు. వెంటనే అతడి పాస్‌బుక్‌ను తొలగించి తమ పేరిట పాస్ బుక్కులో నమోదు చేయాలని బైకాని సోమయ్య కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. పర్వతగిరి మండలం కేంద్రంలోని పెద్ద చెరువు రిజర్వాయర్ పోలకమ్మ చెరువు మధ్యలో ఉన్న 100ఎకరాల పట్టా భూములు కలిగి ఉండి వరద నీరుతో నష్టపోతున్న రైతులకు న్యాయం చేయాలని కలెక్టర్‌కు రైతులు వినతిపత్రం అందజేసినప్పటికీ ఇప్పటి వరకు పరిష్కారం కాలేదు.

110క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

నవతెలంగాణ-నెక్కొండ

వరంగల్ టాస్క్ ఫోర్స్ పోలీ సులు, నెక్కొండ పోలీస్ సంయు క్తంగా నెక్కొండలో 110 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారు. నమ్మదగిన సమాచారం మేరకు అక్ర మంగా



రేషన్ బియ్యం నిలువ ఉన్నాయనే సమాచారం మేరకు నెక్కొండలోని రాజీవ్‌నగర్ కాలనీలో ఎండీ పాషా అనే వ్యక్తి అక్రమంగా నిలువ చేసిన 110.5 క్వింటాల రేషన్ బియ్యాన్ని స్వాధీన పరుచుకుని కేసు నమోదు చేయనట్లు ఎస్ఐ మహేందర్ తెలిపారు. స్వాధీనపరచుకున్న పిడిఎస్ బియ్యం విలువ రూ.2.76 ఉంటుందన్నారు.

ప్రజల నుండి వినతులు స్వీకరించిన మంత్రి సురేఖ

- మంత్రిని సన్మానించిన వర్తక సంఘం ప్రతినిధులు

నవతెలంగాణ-కాశిబుగ్గ

రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సోమవారం ఓసిటీలోని తన క్యాంపు కార్యాలయంలో ప్రజల నుండి వినతులు స్వీకరించారు. మంత్రి సురేఖ క్యాంపు కార్యాల యానికి వస్తున్న విషయం తెలుసుకున్న నియోజక వర్గంలోని పలు డివిజన్లకు చెందిన ప్రజలు, పార్టీ శ్రేణులు పార్టీ కార్యాలయానికి చేరుకొని తమ సమస్యలను మంత్రికి వివరించారు. ప్రజల



సమ స్యలను తెలుసుకున్న మంత్రి సురేఖ అధికారులతో మా ట్లాడి అక్కడికక్కడే సమస్యలు పరిష్కరించారు. గతంలో పలు కారణాలతో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై మంత్రి ఆరా తీశారు. సంబంధిత అధికారులతో మాట్లాడి ప్రాధాన్యత క్రమంలో దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.

మంత్రిని కలిసిన వర్తక సంఘం ప్రతినిధులు :

మంత్రి కొండా సురేఖను సోమవారం వరంగల్ కూరగాయల మార్కెట్ వర్తక సంఘం ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. వరంగల్ కూరగాయల మార్కెట్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మంత్రి కొండా సురేఖ అన్ని విధాల అభివృద్ధి పరుస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖకు పూలబొకే అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జారతి రమేష్, పీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్ వర్తక సంఘం అధ్యక్షుడు జారతి శ్రీనివాస్ కార్యదర్శి బూర్గుపల్లి శ్రీనివాస్ సంఘం సభ్యులు మల్లేశం, సత్యం, బాబురావు, అశోక్, వెంకన్న, గోపి, రాజు, భద్రయ్య, ఆనంద్, రాజు, నరేష్ బాబు, రవీందర్ పాల్గొన్నారు.

నిత్య అన్నదానానికి సహకరించండి

కాశిబుగ్గలోని సీతా రామాంజనేయ హరి హరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో జరుగు తున్న నిత్య అన్నదానానికి ప్రభుత్వం తరపున తగిన ఏర్పాట్లు చేయాలని సోమవారం ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు వెలిశాల ఆనంద్, దాసరి రాజేష్‌లో మంత్రి కొండా సురేఖను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యప్ప స్వాములు, దాతల సహకారంతో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు కార్తీక మాసంలో నిత్య అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.

కోనాయమాకుల ఎత్తిపోతల పనుల్లో వేగంపెంచాలి

డిసెంబర్ 31న ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో ప్రారంభోత్సవం

ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి

నవతెలంగాణ-గీసుగొండ

కోనాయమాకుల ఎత్తిపోతల పథకం పనులను వేగవంతం చేయాలని, డిసెంబర్ 31 నాటికి పూర్తి కావాలని ఎమ్మెల్యే రేవూరి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మండలంలోని ఎస్సారెస్పీ కెనాల్‌పై చేపడుతున్న ఎత్తిపోతల పథకం పనులపై ఇరిగేషన్ అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కోనాయమాకుల ఎత్తిపోతల పథకం పనుల్లో అలసత్వం వహించిన కాంట్రాక్టర్‌కు చురకలు అంటించారు. 2007లో దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి జలయజ్ఞం భాగంగా ఎత్తిపోతల పథకం ప్రారంభించారు. డిబియం 38,40 వద్ద



గీసుకొండ సంగెం మండలాల 14 వేల ఎకరాలకు సాగునీరు అందించడం ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశం అన్నారు. కాలయాపన జరిగి 17ఏండ్లుగా పనులు కొనసాగుతున్నాయని నిరుత్సాహం వ్యక్తం చేశారు. 12 కిలోమీటర్ల కెనాల్‌ను ఒక మినీ రిజర్వాయర్ మాదిరిగా ఏర్పాటుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. పంపుహౌస్ ఎత్తు పెంచి , పంట భూమి నుంచి పైకి గ్రావిటీ కెనాల్ ఏర్పాటు చెయాలని, గ్రావిటీ కెనాల్లకు గేట్ వాల్స్(ఒక నల్లా మాదిరిగా)ఏర్పాటు చేసి పంట పొలాలకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఎత్తిపోతల పనులను డిసెంబర్ 31 ఇరిగేషన్ మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డితో ప్రారంభిస్తానని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో పరకాల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి చాడ కొమురారెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు తుమ్మనపల్లి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ భీమగాని సౌజన్య, వీరగోని రాజ్‌కుమార్, కొండేటి కొమురారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కూసం రమేష్, మాజీ సర్పంచ్ గోనె మల్లారెడ్డి, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ప్రజా పక్షపాతి

కొనయమాకుల గ్రామం నూతనంగా ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని, సిసి రోడ్డు పైపులైన్ అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. గత పాలకుల చేతుల గ్రామాలు నిరాధారణకు అయ్యాయని అన్నారు, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం గ్రామాల అభివద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. ప్రతి గ్రామంలో దాతలు ముందుకు గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసుకోవాలన్నారు.

క్రీడలతో విద్యార్థినులకు ఉజ్వల భవిష్యత్తు

- జిల్లా ఇంచార్జ్ అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి

- గురుకుల విద్యార్థులు మట్టిలో మాణిక్యాలు

- జోనల్ ఆఫీసర్ అలివేలు

- రాయపర్తి గురుకులంలో అట్టహాసంగా మొదలైన 10వ జోనల్ క్రీడలు

నవతెలంగాణ-రాయపర్తి

క్రీడలతో విద్యార్థినిలకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని వరంగల్ జిల్లా ఇంచార్జ్ అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి అన్నారు. 10వ జోనల్ క్రీడలు మండల కేంద్రం శివారు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాలలో సోమవారం అట్టహాసంగా మొదలయ్యాయి. ముఖ్యఅతిథిగా విచ్చేసిన అదనపు కలెక్టర్ కు విద్యార్థినిలు ఘన స్వాగతం పలికారు. తదుపరి విద్యార్థినిలు చేసిన సాంప్రదాయ నత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. 14 గురుకులాలకు చెందిన విద్యార్థులు అద్భుతమైన



మార్చ్ ఫస్ట్ ద్వారా ముఖ్యఅతిథిగా గౌరవ వందనం తెలిపారు. మార్చ్ ఫస్ట్ లో రాయపర్తి విద్యార్థినిలు అదనపు ఆకర్షణగా నిలిచారు. అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జోనల్ ఆఫీసర్ అలివేలు, వరంగల్ డిసిఓ అపర్ణ, హన్మకొండ డిసిఓ ఉమామహేశ్వరి క్రీడా జ్యోతిని వెలిగించి క్రీడ పోటీలను ప్రారంభించారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ మాట్లా డుతూ... రాయపర్తి గురుకులం జోనల్ క్రీడల పోటీలతో ఒలంపిక్స్ తలపించే విధంగా ఉందన్నారు. 14 గురుకులాలకు చెందిన విద్యార్థినిలు ఓకే చోటకు చేరడంతో ఇంద్రధనస్సు విరబూసిన విధంగా కనువిందు చేస్తున్నారని అభివర్ణించారు. విద్యార్థినిల ఆత్మవిశ్వాసం వారు చేసిన నత్యాల్లో, మార్చ్ ఫాస్ట్ లో కనిపించింది అన్నారు. పల్లెల్లో, తండాలో అక్షర జ్ఞానానికి దూరంగా ఉండే ఆడ పిల్లలు గురుకులాలతో అంతర్జాతీయ స్థాయిలో పతిభ కనబరుస్తున్నారని ఉపోద్ఘాటించారు.

గురుకుల విద్యార్థులు మట్టిలో మాణిక్యాలు..

గురుకులాల విద్యార్థులు మట్టిలో మాణిక్యాలు అని జోనల్ ఆఫీసర్ కే అలివేలు అన్నారు. రాయపర్తి గురుకులంలో జోనల్ క్రీడలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. విద్యార్థినిలు నత్యాలో, మార్చు ఫస్ట్ లో, లేజీయమ్స్ విన్యాసాలు, బ్యాండ్ పార్టీ విన్యాసాలు, చిత్రలేఖనం వంటివి మైమరిపించాయని కొనియాడారు. క్రీడలతో జీవితంలో ఉన్నత శిఖరాలను అవరోధించవచ్చని తెలిపారు. క్రీరుడాస్ఫూర్తిని చూపుతూ విద్యార్థినిలు వారి ప్రతిభను కనబరిచాలని వ్యాఖ్యానించారు. నేటి నుండి 14వ తేదీ వరకు 1190మంది విద్యార్థినిలకు భోజన వసతి కల్పించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సరిత, ఇంచార్జ్ సమ్మయ్య గేమ్స్ కోఆర్డినేటర్ కళమ్మ, పీడీ ప్రభావతి, ఉపాధ్యాయులు సృజన, రమ్య సుధ, కల్పన, వేణు తదితరులు పాల్గొన్నారు.

స్టడీ సర్కిళ్లకు సొంత భవనాలు నిర్మించాలి

డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కిశోర్, తిరుపతి

నవతెలంగాణ-సుబేదారి

నిరుద్యోగ యువతకు కోచింగ్ ఇవ్వడం కోసం ఏర్పాటుచేసిన స్టడీ సర్కిల్లకు సొంత భవనాలను ఏర్పాటు చేయాలని కోరుతూ భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నోముల కిషోర్, కార్యదర్శి డి. తిరుపతి సహాయ కార్యదర్శి ఓ.చిరంజీవి, హనుమకొండ కలెక్టర్ కార్యాలయంలో ఎస్సీ, ఎస్టీ రాష్ట్ర కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కు వినతి పత్రం అందజేశారు. స్టడీ సర్కిల్ ఏర్పాటు చేసిన వాటికి సొంత భవనాలు మంజూరు చేయకపోవడంతో అద్దె భవనాలలో నిరుద్యోగ యువకులు కోచింగ్ తీసుకోవడానికి వచ్చిన వారు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. అందులో కోచిం ఇచ్చే వారికి వేతనాలు తక్కువగా ఇస్తూ వేతనాల్లో అసమానతలను పాటిస్తున్నారని విమర్శించారు. విద్యార్థులకు అందించే భోజనం నాణ్యత పాటించకుండా, టెండరు కాంట్రాక్టర్‌కు ఇవ్వడంతో నాసిరకమైన బియ్యాన్ని వండుతున్నారని, హాస్టల్లో విద్యార్థులకు సన్న బియ్యం అందించినట్లుగానే, స్టడీసర్కిల్‌కు సన్నబియ్యం ప్రభుత్వమే సరఫరా చేయాలని, ప్రతి సంవత్సరం ఒకే బ్యాచ్‌కి కోచింగ్ ఇవ్వకుండా, రెండుబ్యాచ్‌లకు కోచింగ్ ఇవ్వాలని, స్టడీ సర్కిల్ సిబ్బందికి కనీస వేతనాలు ఇవ్వాలని, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలని, ప్రభుత్వ గురుకులాలకు సొంత భవనాలను నిర్మించాలని వినతి పత్రంలో కోరారు.

ప్రహరీ క్లబ్‌తో మత్తుకు దూరం : ఎస్ఐ

నవతెలంగాణ-శాయంపేట



పాఠశాల స్థాయిలోని విద్యార్థులు మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా, వారిని అరికట్టడానికి ప్రహరీక్లబ్ ఎంతో ఉపయోగపడుతుందని ఎస్ఐ సిహెచ్.ప్రమోద్ కుమార్ అన్నారు. మండలంలోని కాట్రపల్లి గ్రామంలోని సిఎస్ఐ బీజేయం ఉన్నత పాఠశాలలో పాఠశాల కరస్పాండెంట్ రెవరెండ్ సామ్‌జార్జ్ ఏర్పాటు చేసిన ప్రహరీ క్లబ్ ను సోమవారం ఎస్సై ప్రమోద్‌కుమార్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ డ్రగ్స్‌కు విద్యార్థులు, యువకులు బానిస అవుతున్నారని, పాఠశాల వయసు నుండి డ్రగ్స్ వలన వచ్చే సమస్యలను అధిగమించడానికి, అరికట్టడానికి అవగాహన కల్పించడం కొరకు ప్రభుత్వం ప్రహరీ క్లబ్ ను ఏర్పాటు చేసిందని తెలిపారు. ఇష్టపడిచదివి ఉన్నత శిఖరాలు చేరుకొని చదువుకున్న పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచిపేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లిబియా, ఉపాధ్యాయులుఅనిల్‌కుమార్, రాజు నాయక్, రాజన్న, శామ్యూల్, విజయ్, శైలజ, మౌన్య, ఉమ, శశి, విద్యార్థులు పాల్గొన్నారు.

102లో ఉద్యోగ నియామకాలకు దరఖాస్తులు

నవతెలంగాణ-సుబేదారి

102 వాహనాల్లో పైలట్ డ్రైవర్‌గా పనిచేయుటకు ఉద్యోగ నియమకాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఉమ్మడి వరంగల్ జిల్లాల 108 ప్రోగ్రాం మేనేజర్ పాటి శివకుమార్ తెలిపారు. అసక్తిగల అభ్యర్థులు ఈనెల 13న బుధవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటలవరకు నేరుగా హన్మకొండ కలెక్టరేట్ కార్యాలయంలోని జీ 32 రూమ్108 కార్యాలయంలో దరఖాస్తులు అందించాలన్నారు. 22 నుండి 30 ఏళ్లలోపు వయస్సు మాత్రమే ఉండాలన్నారు. విద్యార్హతలు 10వ తరగతి ఉత్తీర్ణులై హెవీ ట్రాన్స్‌పోర్ట్ బ్యాడ్జి నెంబర్ కలిగి ఉండాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ఏ జిల్లాలోనైనా ఉద్యోగాలు చేయుటకు సంసిద్ధంగా ఉండాలని తెలిపారు. వివరాలకు 9100799258 సంప్రదించాలని కోరారు.

నాటుసారా తరలిస్తున్న నలుగురు అరెస్ట్

నవతెలంగాణ-శాయంపేట

ప్రభుత్వ నిషేధిత నాటుసారా తరలిస్తున్న నలుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఎక్సైజ్ సిఐ తాతాజీ తెలిపారు. సీఐ కథనం ప్రకారం మండలంలోని సూర్యనాయక్‌తండా శివారులో సోమవారం తెల్లవారుజామున రూట్ వాచ్ నిర్వహిస్తుండగా తండాకు చెందిన మాలోతు కొమురయ్య, మాలోతు సమ్మక్క, జర్పుల రవీందర్, జర్పుల కవితలు రెండు ద్విచక్ర వాహనాలపై 48 లీటర్ల నాటుసారాను తరలిస్తుండగా, పట్టుకొని స్వాధీనం చేసుకొని, రెండు ద్విచక్ర వాహలను స్వాధీనం చేసికుని నలుగురిని అరెస్ట్ చేసినట్లు సిఐ తెలిపారు. ఈ దాడుల్లో ఎస్సై జ్యోతి, కానిస్టేబుల్ అఖిల్ కుమార్ పాల్గొన్నారు.

కుటుంబ సమగ్ర సర్వేకు సహకరించాలి

నవతెలంగాణ-ఆత్మకూరు

రాష్ట్రంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపట్టిన సమగ్ర కుల గణన సర్వే ప్రజలందరు సహకరించాలని డిఎస్‌పి హనుమకొండ జిల్లా కార్యదర్శి మైదం రవి కోరారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం మీడియాతో మాట్లాడుతూ కుల గణన సర్వే భారత రాజ్యాంగం మూల సిద్ధాంతం పై ఆధారపడిందని అదేసమయంలో ప్రభుత్వం, ఆ సర్వే రిపోర్టును త్వరగా తెప్పించి రాష్ట్రంలో 90శాతం ఉన్న అణగారిన వర్గాలకు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా వారిని భాగస్వామ్యం చేయాలని,అదేవిధంగా కుల జనాభా ప్రకారం ఎవరి వాటావారికి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

హామీలకే పరిమితమైన అంబులెన్స్

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట మండలానికి అంబులెన్స్ కేటాయిస్తానని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఎన్నికల ప్రచారంలో చెప్పి, అధికారం చేపట్టి పది నెలల గడిచిన ఇప్పటివరకు అంబులెన్స్ కు మోక్షం లేదని, కేవలం హామీకే పరిమితమైందని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి నరహరిశెట్టి రామకృష్ణ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ శాయంపేట మండలానికి అంబులెన్స్ లేకపోవడం వల్ల రోడ్డు ప్రమాదంలో గాయపడి క్షతగాత్రులు సరియైన సమయానికి వైద్యం అందక దుర్మరణం చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈసమావేశంలో బీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పురాజు, నాయకులు బాసాని విద్యాసాగర్, కొత్తపల్లి శ్రీకాంత్, అనుమాండ్ల రమేష్ పాల్గొన్నారు.

మండలంలో ఒడితెల సుడిగాలి పర్యటన



నవతెలంగాణ-ఎల్కతుర్తి

బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే ఒడితెల సతీష్‌కుమార్ సోమవారం మండలంలో సుడిగాలి పర్యటన చేశారు. మండలంలోని శ్రీ రాజరాజేశ్వర గార్డెన్ లో బిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు శ్రీకాంత్- అనుష ల వివాహ రిసెప్షన్ కి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. మండలం లోని కోతుల నడుమలో తానిపర్తి రాజేశ్వర్‌రావు, పెంచికల్‌పేట్ గ్రామంలో యాల్ల భాస్కర్ రెడ్డి, నాగం సమ్మయ్య, జిల్లుల గ్రామంలో రావుల పుష్ప , మండల కేంద్రంలో నాగెల్లి ఆదిరెడ్డి, ఇటీవల మరణించిన విషయం తెలుసు కొని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ సర్పంచ్ దుగ్యాని సమ్మయ్య, మర్రి రాజ య్యాల ఇళ్లకు వెళ్లి పరామర్శించారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్, సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, మాజీ వైస్ఎంపీపీ తంగెడ నగేష్, మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కడారి రాజు, బిఆర్ఎస్వి నియోజకవర్గ ఉపాధ్యక్షులు గోడిశాల వినయ్ గౌడ్, యువసేన అధ్యక్షులు చిట్టి గౌడ్, చెవుల కొమురయ్య, దేవేందర్‌రావు, గడ్డంరవి, దేవేందర్ రెడ్డి, పుల్లూరి రవీంద్రావు, శ్రీపతి సంపత్ బాబురావు,భాష బత్తిని రాజేందర్ తదితరులు ఉన్నారు.

పరస్పర దాడుల్లో గాయాలు

నవతెలంగాణ-హసన్‌పర్తి

సొంత బావమరిదిపైన బావ దాడి చేసిన ఘటన హసన్ పర్తి మండల కేంద్రంలో చోటు చేసుకుంది. వివరాలలోకి వెళ్తే బిల్లా రణధీర్ అనే వ్యక్తి తన సొంత బావమరిది సాయిరి రాకేష్ పైన ఇనుప సలాకితో దాడి చేశారని రణధీర్ భార్య షాలిని హసన్ పర్తి పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసింది.తన భర్త రణధీర్ తనను అధిక వరకట్నం తెమ్మని,తనను నిత్యం కొట్టుచూ శారీరకంగా, మానసికంగా వేధిస్తున్నాడని షాలిని పిర్యాదులో పేర్కొంది. కాగా హసన్‌పర్తిలో షాలిని తన తల్లిగారింటి వద్ద ఉండగా భర్త రణధీర్ ఆమె కొరకు రాగా, బావమరిది రాకేష్ బావ రణధీర్‌ను బీరుసీసాతో పొడువగా రణధీర్‌కు తీవ్ర రక్తస్రావం అవుతుండగా స్థానికుల సమాచారం అందుకున్న 108 అంబులెన్సు సిబ్బంది ఇ.యం.టి సురేష్, పైలట్ సాదిక్ పాషా సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రుడు రణధీర్ ను వరంగల్ యంజియం ఆసుపత్రికి చేర్చారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఫెలోషిప్‌ను అందించాలి : డీవైఎఫ్ఐ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



కాకతీయ యూనివర్సిటీ: యూనివర్సిటీలో పరిశోధన చేసే ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఫెలోషిప్ ఇవ్వడం కోసం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరుతూ డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి, సహాయ కార్యదర్శి ఓ.చిరంజీవి ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కు వినతి పత్రం అందజేశారు. గతంలో పీహెచ్‌డీ చేసే విద్యార్థులకు ప్రభుత్వం ఎలాంటి నిబంధనలో లేకుండానే ఫెలోషిప్ ఇచ్చేదని, బీజేపీ కేంద్రంలో అధికారంలోకి వచ్చి నప్పుడు నుంచి ఫెలోషిప్ ని తొలగించిందని, దానిపై అనేక ఆంక్షలు విధిం చిందని, దీంతో యూనివర్సిటీలో పరిశోధన చేసే విద్యార్థులకు ప్రభుత్వం నుంచి సహాయం అందకపోవడంతో చాలా ఇబ్బందులు పడుతున్నారు. బిజెపి ప్రభుత్వం కావాలనే ఎస్సీ,ఎస్టీలకు ఉన్నతవిద్యను దూరం చేసేందుకు కోసమే ఫెలోషిప్‌ను తొలగించిందని, ఫెలోషిపును పునరుద్ధరించడం కోసం రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ కేంద్రంపై ఒత్తిడి ఒత్తిడి చేయాలని, ఎస్సీ,ఎస్టీ విద్యార్థులకు యూనివర్సిటీ నుంచే సహాయం అందించేలా చూడాలని వినతి పత్రంలో కోరారు.

కాంగ్రెస్ ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి



నవతెలంగాణ-నయీంనగర్

ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి అన్నారు. సోమవారం జరిగిన సీపీఐ(ఎం) మహాసభను హనుమకొండ జిల్లా కార్యదర్శి బోట్ల చక్రపాణి ప్రారంభ సూచికంగా జెండా ఆవిష్కరించి జాతీయ కార్యదర్శి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం చక్రపాణి మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం 10 నెలలు గడుస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాల్సిన ఆరు గ్యారెంటీలు అమల్లో పేదలకు గృహ నిర్మాణ పథకం, వితంతువులు, వృద్ధులు, వికలాంగులు పెన్షన్ల పెంపుదల ఊసేలేదన్నారు. డబుల్ బెడ్ రూమ్, దళితబంధు, ఇతర సంక్షేమ పథకాలు అమలు వైఫల్యం వల్లే కేసీఆర్ ప్రభుత్వాన్ని ఎన్నికల్లో ఓడించారని, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పేదలకు ప్రాధాన్యత ఇవ్వడం లేదన్నారు. గోపాలపురం గుడిసెవాసులకు పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు కట్టించాలన్నారు.

గుడిసెల జోలికివస్తే బీఆర్ఎస్‌కు ఏరకంగా ప్రజలు తిరస్కరించారో కాంగ్రెస్‌నుకూడా అదే విధంగా తిరస్కరిస్తారన్నారు. అనంతరంసీపీఐ(ఎం) మండల కార్యదర్శి వీ.వీరన్న మాట్లాడుతూ గాంధీనగర్ కాలనీ వాసులకు హౌస్‌నంబర్లు ఇవ్వాలని , 200 యూనిట్ల ఉచిత కరెంటు అందరికీ ఇవ్వాలని ,మహిళలకు రూ. 2500లు ఇవ్వాలని, గాంధీనగర్ వాసులకు అంగన్వాడీ సెంటర్‌ను ఏర్పాటు చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజాసమస్యలను గుర్తించి ప్రజలను కదిలించి పోరాటాలకు సిద్ధం చేయాలని కోరారు. అలాగే గాంధీనగర్ పార్టీ శాఖ కార్యదర్శిగా వల్లెపు లింగమూర్తి, వాంబేకాలనీ పార్టీ శాఖ కార్యదర్శిగా వల్లెపు రాజు, విద్యానగర్‌పార్టీ శాఖ కార్యదర్శిగా గోపరాజు యాకయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు తేలూరి,ఉప్పలయ్య, కుక్కమూడి రవీందర్, వల్లెపు లింగమూర్తి, వల్లెపు రాజు, బొంత కొమురెల్లి , గోపరాజు యాకయ్య, సూరయ్య ,ఐలయ్య, స్వప్న, రమేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

అబ్దుల్‌కలాంఆజాద్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి

నవతెలంగాణ-దామెర



భారతరత్న, విద్యాశాఖ మంత్రి అబ్దుల్‌కలాం ఆజాద్ జీవితాన్ని నేటి విద్యార్థులు ఆదర్శంగా తీసుకుని జీవితంలో ఉన్నతశిఖరాలకు చేరుకోవాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. దామెర మండలంలోని ఒగ్గులాపూర్ ఎస్‌బీటిలోని మైనార్టీ కళాశాల పాఠశాలలో అబ్దుల్ కలాంఆజాద్ జయంతిని జాతీయ విద్యాదినోత్సవం మైనార్టీ దినో త్సవాన్ని పురస్కరించుకొని ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హా జరై ఆజాద్ చిత్రపటా నికి పూలమాల వేసి ఘ నంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎ మ్మెల్యే రేవూరి మాట్లాడుతూ ఈనాటి పిల్లలే దేశాని కి రేపటి భావి భారతపౌరులు మహనీయులైన అ బ్దుల్‌కలాం ఆజాద్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. మొదటి విద్యాశాఖ మంత్రిగా ఆయన చేసిన సేవల్ని స్ఫూర్తిదాయకంగా తీసుకొని జీవితంలో ఎదగాలని అన్నారు. ముస్లిం సమాజం నుండి అబ్దుల్‌కలాం ఆజాద్ దేశానికి చాలాసేవలు చేశారని విద్యార్థులు తల్లి దండ్రులను పెద్దలను గురువులను ఎల్లవేళలా గౌర వించాలన్నారు. మైనార్టీ పాఠశాల చాలా చక్కగా నడుస్తు న్నందుకు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

రాష్ట్రం లో అన్ని ప్రభుత్వ గురుకుల పాఠశాలలో డైట్ కాస్మో టీచార్జీలను పెంపుచేసిన ఘనత తమ కాంగ్రెస్‌దే అన్నారు. విద్యార్థిని విద్యార్థులకు మంచి పోషకహారాన్ని అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమనిఅన్నారు. మెనూప్రకారం విద్యార్థులకు రుచికరమైన పౌష్టికాహారం ప్రతీవిద్యార్థికి అందించాలన్నారు. విద్యాప్రమాణాలు పెంపొందించడానికి ప్రణాళికబద్ధమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లెక్చరర్స్, విద్యార్థినీ విద్యా ర్థులు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మన్నెం ప్రకాష్ రెడ్డి, గుడిపాడి శ్రీధర్‌రెడ్డి, సదిరం పోశయ్య, పోలే పాక శ్రీనివాస్, ఆత్మకూరు మార్కెట్ డైరెక్టర్ దామెర శంకర్, దుబాసి రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

దయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లున్న కేటీఆర్ మాటలు

- ఉద్యమకారుల వేదిక రాష్ట్ర చైర్మన్ కూరపాటి వెంకటనారాయణ



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

మాజీ మంత్రి కల్వకుంట్ల రామారావు బీసీ సామాజిక వర్గాలకు స్థానిక సంస్థల్లో 42 శాతం అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేయడం దయ్యాలు వేదాలు వల్లించినట్లే ఉందని తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర చైర్మన్ కూరపాటి వెంకటనారాయణ దుయ్యబట్టారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 4 కోట్ల తెలంగాణ ప్రజలు అనేక త్యాగాలు, 1200 మంది ప్రాణత్యాగాలు చేసి సాధించుకున్న తెలంగాణలో తొమ్మిదిన్నరేళ్ల పాటు మీ కుటుంబ, వారసత్వ, ఆధిపత్య, నిరంకుశ పాలన సాగించిన మీకు, మీ కుటుంబానికి వెనుకబడిన కులాల గురించి, ప్రజాస్వామ్యం గురించి, రాజ్యాంగ విలువల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీచేసి నిరంకుశ పాలన సాగించిన మీ కుటుంబానికి ప్రజాస్వామ్య విలువలు, ప్రజల హక్కుల గురించి మాట్లాడడం హాస్యాస్పదమని ఎద్దేవ చేశారు. అధికారం రాగానే ఎంతో ఆర్భాటంతో తెలంగాణ కుటుంబ సమగ్ర సర్వే నిర్వహించి ఆ గణాంకాలను కేవలం కుటుంబ ఆధిపత్య రాజకీయాల కొరకు మాత్రమే ఉపయోగించుకొని బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజలనునట్టేట ముంచింది మీరు కాదా ? అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటి ముఖ్యమంత్రి దళితవర్గాల నుంచిమాత్రమేనని వెయ్యి సార్లు చెప్పిన మీ తండ్రి చివరికి ఆ పీఠాన్ని ఆయనే అధిష్టించి కుటుంబాన్ని అత్యధికమంది దగ్గర బంధు వులను అధికార పదవుల్లో కూర్చుండబెట్టి తెలంగాణ అన్ని వనరులను దోపిడికి గురిచేసిన పాలనను ప్రజలు ఇంకా మర్చిపోలేదు. 73వ రాజ్యాంగ సవరణ ద్వారా స్థానిక సంస్థల్లో బీసీలకు సంక్రమించిన 33 శాతం కేటాయించిన రిజర్వేషన్లను కల్వకుంట్ల పాలనసందర్భంగానే 22 శాతానికి తగ్గించింది నిజం కాదా ? అని ప్రశ్నించారు.

మీ బంధువులు సిరిసిల్ల, కరీంనగర్ జిల్లాలో అక్రమంగా ఇసుక ఇతర గనుల అక్రమ రవాణా చేస్తున్న దానిని ప్రశ్నించిన దళిత యువకులను పోలీసులతో తొక్కించి చిత్రహింసలకు గురిచేసింది మీరు కా దా ? ప్రశ్నించారు. పోలీసు, ఆర్థిక, గనులు, నీటి పారుదల మొదలగు వివిధ ప్రభుత్వ అధికార పదవులలో దగ్గర బంధువులను కూర్చుండబెట్టి బీసీ, ఎస్సీ,ఎస్టీ నాయకులను, మేధావులను అవమాన పరిచింది మీ పాలన కాదా ? అని ఎద్దేవా చేశారు.

రెండుదశాబ్దాల పాటు పోరాటం చేసి టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావానికి దాని ఎదుగుదలకు కృషిచేసి పత్రికను మీడియాను పెంచి పోషించి రాష్ట్రాన్ని సాధించిన తర్వాత పార్టీ తమ సొంత ఆస్తిగా మార్చుకొని దానిని ప్రశ్నించిన ఈటల రాజేందర్ ను పార్టీ నుండి భర్తరఫ్ చేసి అనేక అవమానాలు చేసింది మీ కుటుంబం కాదా? ఓడిపోయిన మీ కుటుంబ సభ్యులకు అధికార పదవులు ఇచ్చి గౌరవించింది నిజము కాదా ? 18 మంది క్యాబినెట్ మంత్రులలో బీసీలకు కేవలం మూడు మంత్రిత్వ శాఖలు మాత్రమే ఇచ్చి కుటుంబానికి నాలుగు ప్రధానమైన మంత్రిత్వ శాఖలు తీసుకున్నది మీరు కాదా? అన్ని పదవులను మీ దగ్గర బంధువులకు అప్పగించి ముఖ్యమంత్రి క్యాంప్ ఆఫీసులో ఒక్క బీసీ అధికారిని కూడా లేకుండా చేసి 52 శాతం ప్రజలు ఉన్న బీసీ సమాజాన్ని అవమానం చేసింది మీరుకాదా ? అన్నారు.

మంత్రి పదవులు, పార్టీ పదవులు మీరే దక్కించుకొని ప్రజాస్వామ్యం వెలిగిపోతున్నదని ప్రచారం చేసుకున్నది మీరు. మీరు అధికారం కోల్పోయిన తర్వాత బీసీల భజన చేయడం సిగ్గుచేటు కాదా అని ప్రశ్నించారు. ప్రశ్నించిన జర్నలిస్టులు తీన్మార్ మల్లన్న, గంజిరఘును నిర్బంధంలోకి తీసుకొని నెలల తరబడి చిత్రహింసలకు గురి చేసింది మీ కుటుంబ పాలనే కదా. సిరిసిల్ల నుండి నాలుగు సార్లు గెలిచి తొమ్మిదిన్నరేళ్ల మంత్రివర్గంలో రెండవ ర్యాంకు మంత్రిగా అన్నిరకాల సౌకర్యాలు అనుభవించి నేడు సిరిసిల్లలో నేత కార్మికుల వరుస ఆత్మహత్యలు జరగడానికి మీ పాలన బాధ్యత వహించదా? అన్నారు.

ఈ సమావేశంలో బీసీ న్యాయవాదుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయాల సుధాకర్, లీగల్ సెల్, వైస్ చైర్మన్ రైట్ టు ఇన్ఫర్మేషన్ యాక్ట్ గుని గంటి శ్రీనివాస్‌గౌడ్, చెన్నూరి రమేష్ వరంగల్ ఉమ్మడి జిల్లా న్యాయవాదుల కోఆపరేటివ్ సొసైటీ డైరెక్టర్, బగ్గిరాజు జాతీయ బిసి సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ కూడా పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలో కొనసాగుతున్న ప్రతీకారపాలన

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రజాపాలన సాగిస్తున్నామని ప్రగల్భాలు పలుకుతూ ప్రతీకార పాలన సాగిస్తుందని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి విమర్శించారు. సోమవారం దాస్యం వినయ్‌భాస్కర్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి కేటీఆర్‌పై కొందరు అవాకులు చెవాకులు పేలుతున్నారన్నారు. కేవలం కాంగ్రెస్ గత ఏడాది హామీ ఇచ్చిన కామారెడ్డి డిక్లరే షన్ గురించి, కాంగ్రెస్ 420 హామీలు, 6 గ్యారెంటీ లు ప్రజలకు ఇచ్చిందిబీసీలకు వరాలు జల్లిబీసీల ఓట్లు దండుకొని ఇప్పుడు బీసీలకు అన్యాయం చేస్తోందని స్థా నిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్‌కు మంగళంపాడాలని చూస్తోందన్నారు. అవినీ తి, దోపిడికి కేరాఫ్ కాంగ్రెస్‌వారి పాలన గురించి మాట్లాడితే తట్టుకోలేక పోతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రజా పాలన అన్నారుకానీ ప్రతీకార పాలన చేస్తున్నారు. ముఖ్యమంత్రి నుంచి గల్లీ లీడలర్ల దాకా ప్రతిపక్ష నాయకులపై స్థాయిని మరిచి సిగ్గు మాలిన ప్రకటనలు చేస్తున్నారు.కాంగ్రెస్‌లోని సీనియర్ నాయకులు జీవన్ రెడ్డి లాంటి వారు బీసీలకు జరుగుతున్న అన్యాయంపై మాట్లాడుతున్నారు.

బీసీ, దళిత బంధు ఏమైందన్న మా ఎమ్మెల్యేపై ఎల దాడి చేస్తారని ప్రశ్నించారు. బీసీ డిక్లరేషన్ అడిగాం అడిగితే సమాధానం చెప్పాలి. బలహీన వర్గాలకు, ముదిరాజ్, యాదవ్‌లకు ఏం చేశారో చెప్పాలికానీ స్థాయి మరచి విమర్శలు చేస్తున్నారన్నారు.

అభ్యంతరకర ప్రశ్నలతో సర్వే

సర్వేపై అధికారులను ప్రజలు ప్రశ్నిస్తు న్నారని 2014 సమగ్ర సర్వే పై రేవంత్ ఏమీ మాట్లాడాడు నాడు వివరాల సేకరణపై నాడు ఒక మాట, నేడు ఒక మాట ద్వంద్వ ధోరణి సరికాదన్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వంకు ప్రజల నుంచి వ్యతిరేకత ఎదురైవుతోందని పుట్టినరోజు సంతోషంగా ఉండాలని కానీ కెసిఆర్ ఎందుకు విమర్శిస్తున్నారన్నారు. మద్దతు ధరకు పత్తి కొనడం లేదని ఆరోపించారు. కొన్నారు. రైతులకు అన్యాయం చేస్తున్నారు బోనస్ ఎగొట్టచ్చుని చూస్తు న్నారు. దృష్టిని రైతులు, ప్రజలపై పెట్టండి అన్నారు.

ఈ సమావేశంలో కో-ఆర్డినేటర్ పులి రజినీకాంత్, కార్పొరేటర్ బొంగు అశోక్ యాదవ్, మాజీ కార్పొరేటర్ కుసుమ లక్ష్మీనారాయణ, డివిజన్ అధ్యక్షులు పున్నం చందర్, ఖలీల్, సీనియర్ నాయకులు సుంచు కృష్ణ, మైనారిటీ నాయకులు ఖుద్దూస్, నయీమొద్దీన్, షఫీ, మహమూద్, నాయకులు రామూర్తి,జానకిరామ్, వెంకన్న, విద్యార్థి నాయకులు, ప్రశాంత్, వీరు, మహేష్ రఘు, దేవి, రాజు, అరవింద్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

మహోన్నత వ్యక్తి అబ్దుల్ కలాంఆజాద్

- హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



నవతెలంగాణ-సుబేదారి

భారతరత్న అబ్దుల్‌కలాంఆజాద్ మహోన్నత వ్యక్తి అని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. సోమవారం హనుమకొండ కలెక్టరేట్ ప్రధాన సమావేశం మందిరంలో జాతీయ విద్యాదినోత్సవంలో మౌలానా అ బ్దుల్‌కలాంజయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలువేసి హనుమకొండ జిల్లా కలెక్టర్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ విద్యా దినోత్సవం కలెక్టరేట్‌లో,మైనారిటీ సంక్షేమ హాస్టల్స్‌లో కూడా జరుపుకుంటున్నామన్నారు. నేటి చాలా సంస్థలు ఐఐటి, సిఎస్ఐఆర్ సంస్థలు అన్నీ కూడా ఆయన చేసిన కృషి ఫలితమేనన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ వైవీ.గణేష్, డిఎండబ్యూఓ మురళీధర్‌రెడ్డి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సీసీరోడ్డుకు మరమ్మత్తులు

'నవతెలంగాణ' కథనానికి స్పందన

నవతెలంగాణ-ధర్మసాగర్



రద్దీగా ఉండే సీసీ రోడ్డును ధ్వంసం చేయడం అమానుషం అనే కథనా నికి గ్రామపంచాయతీ సిబ్బంది వెంటనే స్పందించి మరమ్మతులు చేసిన ఘటన సోమవారం జరిగింది. రోడ్‌కటింగ్ గుంతలో సరైన మరమ్మతులు చేపట్టక పోవడంతో గుంతలో ఇరుక్కుపోతున్న ట్రాక్టర్ సిసి రోడ్డు కటింగ్‌తో గుంతలతో పొంచి ఉన్న ప్రమాదాన్ని బట్టి 16వ వార్డుసభ్యులు పత్రికా సమావేశం నిర్వహించారు. ప్రధాన రహదారిని లక్షలు వెచ్చించి సీసీరోడ్ పోసింది ఒకరిద్దరి అవసరాల కోసం కాదని, ఇలాంటి అనుమతులు లేకుండా బీసీబీలతో కటింగ్ చేసి నల్ల కనెక్షన్లు ఇవ్వడం సరైంది కాదన్నారు. సీసీ రోడ్డు కటింగ్ గుంతలో ఆదివారం రైతు ట్రాక్టర్ ఇరుక్కుపోయి ఇబ్బందులు పడుతున్నారని ఆవేదనవ్యక్తం చేయడంతో 'నవతెలంగాణ' ప్రచురించడంతో స్థానిక గ్రామపంచాయతీ సిబ్బంది, స్థానిక ఏఇ,స్థానిక పంచాయతీ కార్యదర్శి, కారోబార్‌లు వెంటనే రోడ్డుకు మరమ్మతులు చేయడం జరిగింది.

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

- హనుమకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ సతీష్ కుమార్
- మోషన్ కాలేజీలో కెరీర్ గైడెన్స్‌పై అవగాహన సదస్సు

నవతెలంగాణ-నయీంనగర్



విద్యార్థులు మాదకద్రవ్యాలకు, సైబర్ క్రైమ్ లకు దూరంగా ఉండాలని హనుమకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ సతీష్ కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం హనుమకొండ నయీంనగర్‌లోని మోషన్ కాలేజీలో విద్యార్థులకు కెరియర్ గైడెన్స్‌పైన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ సతీష్ కుమార్ మాట్లాడుతూ నేటి రోజుల్లో యువత సెల్‌ఫోన్ పట్ల అప్రమత్తంగా ఉంటూ, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. నగరంలోని విద్యార్థులు ఎక్కువగా డ్రగ్స్ కు, గంజాయి వాటికీ బానిసలుగా మారుతున్నారని, దీని వలన విద్యార్థుల జీవితాలు వారి కుటుంబాలు వీధినపడతాయన్నారు. విద్యార్థులు తమతో తామే పోటీ పడుతు గతం కంటే ఇంకా మంచి మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని కోరారు. సమయం అనేది చాలా విలువైనదని దానిని వృథా చేయకుండా విద్యార్థులు ఒక ప్రణాళిక ప్రకారం కష్టపడి చదివి కళాశాలకు, తల్లి దండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మోషన్ కాలేజీ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, ప్రిన్సిపాల్ ముత్యాల సురేష్, ఏవో మురళి తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే ఉన్నత భవిష్యత్తు

నవతెలంగాణ-శాయంపేట



ప్రతి ఒక్కరూ విద్యను అభ్యసించినప్పుడే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు చేరుకుంటారని నవోదయ హై స్కూల్ ప్రిన్సిపాల్ మామిడి పృథ్వీ అన్నారు. మండల కేంద్రంలోని నవోదయ ఉన్నత పాఠశాలలో సోమవారం జాతీయ విద్యా దినోత్సవం పురస్కరించుకొని మౌలానా అబుల్ కలాంఆజాద్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ మామిడి అనురాధ, ఉపాధ్యాయులు శివ, రాజేందర్, వెంకట్, సందీప్, స్వాతి, ప్రసూన, నాగలత, మౌనిక, సౌమ్య, జయ, మాధవి, సంధ్య, జ్యోత్స్న పాల్గొన్నారు.

నడికూడ : మండలంలోని చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో జాతీయ విద్యా దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా హెచ్ఎం అచ్చ సుదర్శన్ మౌలానా అబుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఉపాధ్యాయ బృందంతో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు లకావత్ దేవా, కంచు రాజకుమార్, బత్తుల రవీందర్, అంగన్వాడీ టీచర్స్ భీముడి లక్ష్మీ, నందిపాటి సంధ్య, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

టీటీడీ బోర్డు సభ్యులు నర్సిరెడ్డికి సన్మానం

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

తెలంగాణ రాష్ట్రం నుంచి టిటిడి బోర్డు మెంబర్గా నియమింపబడిన నన్నూరి నర్సిరెడ్డిని హైదరాబాదులోని ఎన్టీఆర్ భవన్లో టిడిపి వరంగల్ పార్లమెంట్ కన్వీనర్ అర్షణపల్లి విద్యాసాగర్ రావు కలిసి వారికి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా టిడిపి సీనియర్ నాయకులు ఇతర జిల్లాల పార్లమెంటు కన్వీనర్ పాల్గొన్నారు. టిడిపి అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
జయశంకర్ ములుగు - భూపాలపల్లి
మంగళవారం నవంబర్ 12, 2024

కోటగుళ్ళలో ఘనంగా కార్తీక మాసం పూజలు

- పాల్గొన్న భూపాలపల్లి డీఎస్పీ దంపతులు



నవతెలంగాణ-గణపురం

కార్తీకమాస ఉత్సవాల్లో భాగంగా సోమవారం కోటగుళ్లలో అర్చకులు గంగాధర్ నాగ రాజులు పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. కా ర్తీక సోమవారం సందర్భంగా భూ పాలపల్లి డీఎస్పీ అవిరినేని సంపత్ రావు విజయ దంపతులు, జిల్లా ఎస్సీ డెవలప్మెంట్ అధికారి రాజబోయిన సునీత శ్రీశైలం దంపతులు పాల్గొని రుద్రాభిషేకం చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో కార్తీక దీపాలను వెలిగించి పూజలు నిర్వహించారు. కార్తీక మాసం రెండవ సోమవారం కావడంతో వివిధ ప్రాంతాల నుండి తరలిరావడంతో ఆలయం రద్దీగా మారింది. క్యూలైన్‌లో భక్తులు స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు జూలపల్లి నాగరాజు, కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో డీఎస్పీ సంపత్ రావు, విజయ దంపతులను ఘనంగా సన్మానించారు.

ఆశాలకు కేంద్ర ప్రభుత్వం కనీస వేతనం అమలు చేయాలి

కేంద్ర హెూం శాఖ సహాయమంత్రి బండి సంజీవ్‌కు ఆశా వర్కర్స్ వినతి



నవతెలంగాణ - ములుగు

క్షేత్రస్థాయిలో నిరంతరం అందరికి అన్ని రకాలుగా ఆరోగ్య సేవలు అందిస్తున్న ఆశా వర్కర్స్ పారితోషికాల పద్ధతిని తక్షణమే రద్దు చేసి కనీస వేతనం రూ.26 వేలు ప్రకటించాలని ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ)జిల్లా కమిటీ సభ్యురాలు ఎస్డి షాహీదా కోరారు. సోమవారం వెంకటాపూర్ మండలం నందిపాడు గోత్తికోయగూడెంకు కేంద్రహెూం శాఖ సహాయ మంత్రి బండి సంజీవ్ వచ్చిన సందర్భంగా ఆయనకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి బండి సంజీవ్ మాట్లాడుతు ఆశాల సమస్యల పరిష్కారం కొరకు కేంద్రం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగ్యలక్ష్మి, మమత, రమాలీలా,మాధవి, సౌజన్య, శోభ, కవిత, ఇంద్ర తదితర ఆశా వర్కర్స్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలుకు సన్నద్ధంగా ఉండాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి కొనుగోలుకు సన్నద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో రెవెన్యూ, పౌర సరఫరాలు, పౌర సరఫరాల సంస్థ, సహకార శాఖల అధికారులతో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు పై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పీఏసీఎస్, ఐకెపికి కేటాయించిన అన్ని సెం



టర్లను ప్రారంభించాలని ఆదేశించారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో బ్యానర్లు ఏర్పాటు చేయాలని, ప్రతి కేంద్రంలో సన్న, దొడ్డు రకం ధాన్యాన్ని సూచించే విధంగా అలాగే విడి విడిగా కేంద్రాలు ఏర్పాటుతో పాటు గుర్తించడానికి వీలుగా బ్యానర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ట్యాబ్ లలో వివరాలు నమోదులు చేయాలని డిఎంను ఆదేశంచారు. కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో నీడ కొరకు షామియానా, తాగునీరు, ప్యాడి క్లీనర్, మాయిశ్చర్స్, తూకపు యంత్రాలు, టార్పాలిన్లు ఉండేలా మార్కెటింగ్ శాఖ అధికారిని ఆదేశించారు. సంఘానికి సంబంధించిన అన్ని సెంటర్లను యాప్ లో వెంటనే రిజిస్టర్ చేయాలన్నారు. ధాన్యం వచ్చిన సెంటర్లలో ఏతఓచే టోకెన్ తీసుకొని వెంటనే కొనుగోలు చేయాలని అన్నారు. ధాన్యం కొనుగోలులో ఎలాంటి అవకతవకలు జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి సమస్యలు వచ్చినా తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, జిల్లా పౌరసరఫరాల అధికారి శ్రీనాథ్, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రాములు, జిల్లా సహకార అధికారి వాలియానాయక్, ఆర్డిఓ మంగిలాల్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రజావాణిలో వచ్చిన సమస్యల దరఖాస్తులు పరిష్కారానికి తక్షణ చర్య లు చేపట్టాలని జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కా ర్యాలయంలో జరిగిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వ చ్చిన ప్రజల నుండి సమస్యల దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో సమస్య పరిష్కారానికి వచ్చిన దర ఖాస్తులు పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులకు దరఖాస్తులు ఎండా ర్స్మెంట్ చేశామని తెలిపారు. మొత్తం 57 దరఖాస్తులు వచ్చినట్లు తెలియ జేశారు. పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించా రు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్, ఆర్డీఓ మంగిలాల్, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటిని సమగ్రంగా సర్వే చేయాలి

కాటారం డివిజన్ సబ్ కలెక్టర్‌మయాంక్ సింగ్

నవతెలంగాణ-మల్హర్‌రావు

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన సామాజిక, ఆర్థిక సర్వే కార్యక్రమంలో భాగం గా మండలంలోని అన్ని గ్రామా ల్లో ప్రతి ఇంటిని తప్పకుండా సమగ్రంగా సర్వే నిర్వహించాలని కాటారం సబ్ సబ్ డివిజన్ సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ ఆదేశించారు. సోమవారం మండల తహసీల్దార్ కార్యాలయాన్ని ఆయన సందర్శించి సమగ్ర కుటుంబ సర్వేపై అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఎన్యూమ రేటర్స్ సర్వే ద్వారా కుటుంబ వివరాల సేకరణ ప్రక్రియను వేగవంతంగా తప్పులు లేకుండా చేయాలని సూచించారు. సర్వే పామ్స్అందుబాటులో ఉంచుకోవాలని, ఎన్యుమరేటర్లు చేపట్టిన సర్వే రిపోర్టు ఎప్పటికప్పుడు సూపర్ వైజర్లు సేకరించి తెలియపర్చాలని ఆదేశించారు.ఆ సర్వేకు ప్రజలు ఎన్యుమరేటర్లకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల్ స్పెషల్ ఆఫీసర్, అవినాష్, తహసీల్దార్ రవికుమార్, ఎంపీడీఓ శ్యామ్ సుందర్, ఎంపీఎస్ఓ శివ కృష్ణ, సూపరింటెండెంట్ శ్రీరామ మూర్తి, సీఆర్పీ సబిత పాల్గొన్నారు.

శ్రీధర్‌రావు మృతి కేటీపీపీకి తీరని లోటు

జెన్కో సీఈ ప్రకాష్



నవతెలంగాణ-గణపురం

గణపురం మండలం చెల్పూర్ కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ అకౌం ట్స్ విభాగంలో అకౌంట్స్ ఆఫీసర్ చెప్యాల శ్రీధర్‌రావు అకాల మృతి కేటీపీపీకి తీరని లోటు అని కేటీపీపీ సీఈ ప్రకాష్ అన్నారు. సోమవారం కేటీపీపీ సర్వీస్ బిల్డింగ్ శ్రీధర్‌రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అ ర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీధర్‌రావు కేటీపీపీలో మంచి పేరు సంపాదించుకున్నాడన్నారు. ఆయన గుండెపోటుతో మృతి చెందడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఇంజి నీర్లు, అకౌంట్స్ అధికారులు, ఇంజినీర్స్, మహిళా ఉద్యోగులు వివిధ ట్రేడ్ యూనియన్ నాయకులు, ఆర్టిజన్ కార్మికులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం



నవతెలంగాణ-చిట్యాల

భారతదేశ మొట్టమొదటి విద్యాశాఖ మంత్రి స్వర్గీయ అబుల్ కలాం ఆజాద్ యొక్క 137వ జన్మదిన కార్యక్రమాన్ని భారత ప్రభుత్వం నవంబర్ 11వ తేదీన జాతీయ విద్యా దినోత్సవం గా జరుపుతారు. అందులో భా గంగా చిట్యాల మండల కేంద్రంలోని కాకతీయ పాఠశాలలో అబుల్ కలాం చిత్రపటానికి పూలమాలవేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ మహమ్మద్ రాజ్ మహమ్మద్ మాట్లాడుతూ భార తదేశానికి మొదటి విద్యా శాఖ మంత్రిగా మొదటి ఉపరాష్ట్రపతిగా సేవలం దించిన గొప్ప విద్యావేత్త అన్నారు. దేశంలో ఉన్న యూనివర్సిటీ విద్యకు ఆరాధ్యుడు భారతరత్న అబుల్ కలాం ఆజాద్ సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. విద్యార్థులు అబుల్ కలాం జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని బావి భారత పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



మారుమూల గ్రామాలకు

టెలీకాం సేవలు

- జాయింట్ కంట్రోలర్ సీఎం సంపత్

నవతెలంగాణ-భూపాలపల్లి

మారుమూల గ్రామాలకు సైతం టెలికాం సేవలు అందుంచేందుకు చర్యలు చేపట్టనున్నట్లు టెలి కమ్యూనికేషన్ జాయింట్ కంట్రోలర్ సీఎం సంపర్ తెలిపారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో టెలి కమ్యూనికేషన్ సేవలపై బీఎస్ఎన్ఎల్, టి ఫైబర్, ఎయిర్ టెల్, జియా సంస్థల అధికారులతో సమావేశం నిర్వహించి సేవల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా టెలి కం సేవల ప్రగతిని పరిశీలించి నివేదికను పంపనున్నట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో సేవలు, ప్రాజెక్టులు ఆశించిన లక్ష్యాలు సాధనలో ఎదుర్కొంటున్న అడ్డంకులు, పరిష్కారానికి చర్యలు అనే అంశాలపై సమీక్షించారు. దేశ వ్యాప్తంగా 2.50 లక్షల గ్రామ పంచాయతీల్లో టెలికం సేవలు విస్తృత పరచడం కేంద్ర ప్రభుత్వ లక్ష్యం కాగా ఇప్పటి వరకు 2.14లక్షల గ్రామ పంచాయితీలకు టెలికం సేవలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. మిగిలిన గ్రామ పంచాయతీల్లో అటవీ తదితర సమస్యలు అనుమతులు రావాల్సి ఉన్నదని, సమస్యలు పరిష్కరించి టెలికాం సేవలు అందుబాటులోకి తేనున్నట్లు స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ..జిల్లాలో 189 గ్రామ పంచాయతీల్లో టి ఫైబర్ సేవలు అందుబాటులో ఉన్నాయని, మిగిలిన గ్రామ పంచాయతీలకు టి ఫైబర్ సేవలు అందుబాటులోకి తేవడానికి అటవీ అనుమతులు రావాల్సి ఉందని తెలిపారు. టి ఫైబర్ సేవలు అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు అందించడానికి 1844 కిమి మేర ఆప్టికల్ ఫైబర్ లైన్ వేయాల్సి ఉండగా ఇప్పటి వరకు 1670 కిమి పూర్తి చేసినట్లు తెలిపారు. జిల్లాలో బీఎస్ఎన్ఎల్ 40 ట వర్లు, ఎయిర్ టెల్ 54 టవర్లు ఉండగా మరో 5టవర్లు ఎయిర్ టెల్ ఏర్పాటు చేయాల్సి ఉన్నదని తెలిపారు. జిల్లాలోని ప్రతి మారుమూల ప్రాంతానికి సెల్, అంతర్జాల సేవలు అందుబాటులోకి తేవాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ సమావేశంలో సీపీఓ బాబూరావు, బీఎస్ఎన్ఎల్, టి ఫైబర్, ఎయిర్ టెల్, జియో తదితర అధికారులు పాల్గొన్నారు.



సీఐటీయూ చొరవతో..

కుదిరిన హమాలిల రేట్ల ఒప్పందం

నవతెలంగాణ-గోవిందరావుపేట

హమాలీ కార్మికులు పెంచిన హమాలి రేట్ల కోసం సిఐటియు ఆధ్వర్యంలో మిల్లర్లకు హమాలీలకు మధ్య సోమవారం చర్చలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నవంబర్ 2024 నుంచి అక్టోబర్ 2026 వరకు రేట్ల ఒప్పందం ఖరారు చేసుకున్నారు. ఈ సందర్భంగా సీఐటీయూ రైస్ మిల్లర్స్ హమాలి మేస్త్రీలు చర్చల్లో పాల్గొన్నారు. అనంతరం హమాలీ సంఘం అధ్యక్షుడు మందడి అనంతరెడ్డి, ఇడ్లీ రాము మాట్లాడుతూ ఈ ఒప్పందం రెండు సంవత్సరాల పాటు కొనసాగుతుందని 23 రకాల పనులకు సంబంధించిన రైట్ల ఒప్పందం కుదిరిందని తెలిపారు. ఈ ఒప్పందం ప్రకారం గతంలో కంటే 18 శాతం పెంచుకున్నట్లు వివరించారు. ఈ చర్చలో హమాలీ సంఘం గౌరవ అధ్యక్షుడు గుండు రామస్వామి సంగం నాయకులు ఏ లింగయ్య , అజ్మీర నరసింహ ,బర్ల నర్సిరెడ్డి ,చంద్రావు, కల్తి నరేష్, కట్టయ్య ,ఎం సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

మహిళ ఆత్మహత్య

నవతెలంగాణ-మంగపేట

ఆర్థిక విషయాలలో మనోవేదనకు గురై పురుగుల మందు తాగి వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. ఎస్సై టివిఆర్ సూరి తెలిపిన వివరాల మేరకు మండల కేంద్రానికి చెందిన బత్తుల ఇందిర(48) మహిళ మండల కేంద్రంలోని ఓ వ్యక్తికి కొంత సొమ్మును అప్పుగా ఇచ్చింది. కాగా ఇటీవల అప్పు తీసుకున్న ఆ వ్యక్తి మరణించడంతో తన డబ్బుల కోసం వారి కుటుంబ సభ్యుల్ని సంప్రదించింది. మనిషిని కోల్పోయి దుఃఖంలో ఉన్న ఆ కుటుంబ సభ్యులు తర్వాత ఇస్తామని తెలుపగా ఆ డబ్బులు వస్తాయో రావో అని మనోవేదనకు చెందిన ఇందిరా ఈనెల 9వ తేదీన పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నం చేసింది. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం ఉదయం ఆమె మృతిచెందింది. మృతురాలి కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

నాపాక ఆలయ కమిటీ ప్రమాణస్వీకారం

- ఆలయ అభివృద్ధికి కృషి చేయాలి
- ఎమ్మెల్యే జీఎస్సార్

నవతెలంగాణ-చిట్యాల

నాపాక ఆలయ అభివృద్ధికి నూతనంగా ఎన్నికైన చైర్మన్ డైరెక్టర్‌లు కృషి చేయాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. సోమవారం భూపాలపల్లి నియోజకవర్గం చిట్యాల మండలం నైన్‌పాక గ్రామంలోని నాపాక శ్రీలక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం ప్రాంగాణంలో ఆలయ కమిటీ నూతన చైర్మన్, డైరెక్టర్లు, సభ్యుల ప్రమాణ స్వీకారం చేశారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుట్ట తిరుపతి మార్కెట్ కమిటీ చైర్పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మధువంశీకృష్ణ, గంగాధర రవీందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఎంతో పురాతనమైన దేవాలయం అని ఈ దేవాలయ అభివృద్ధికి తన వంతు సహాయాన్ని అందజేస్తానని తెలిపారు. దేవాలయానికి సంబంధించిన భూమిని దేవాలయానికి చెందేలా పై అధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. నూతన కమిటీతో కలిసి ఆ భూమిని స్వాధీన పరుచుకునేందుకు కృషి



చేస్తానని తెలిపారు. ఆలయ అభివృద్ధికి నూతనంగా ఎన్నికైన చైర్మన్ డైరెక్టర్‌లు నిస్వార్థంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ స్టేషన్‌కు స్థలం కేటాయించాలి

తమ గ్రామంలో విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు కోసం స్థలాన్ని కేటాయించాలని మండలంలోని నవాబుపేట గ్రామ రైతులు సోమవారం భూపాలపల్లికి వెళ్లి జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. నవాబుపేట గ్రామంలో 33/11కేవీ సబ్ స్టేషన్ కోసం సర్వే నెంబర్ 31,32లలో ఒక ఎకరం స్థలం కేటాయించాలని కోరారు. సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయడం కోసం త్వరలో స్థలాన్ని కేటాయించి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. రైతులు కసిరెడ్డి రత్నాకర్ రెడ్డి, మందల రాఘవరెడ్డి, ఏలేటి రామ్‌రెడ్డి, బిల్ల రాజిరెడ్డి, దొంతుల శ్రీనివాస్‌లు, తదితరులు పాల్గొన్నారు.

దాహార్తి తీర్చేందుకే వాటర్ ట్యాంకులు

గణపురం : మంచి నీటి దాహార్తి తీర్చేందుకే వాటర్ ట్యాంకులు నిర్మిస్తున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. సోమవారం మండలం లోని బుద్దారం గ్రామంలో డీఎంఎఫ్టీ నిధులు సుమారు రూ.73లక్షలతో రెండు వాటర్ ట్యాంక్‌ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. గ్రామాల్లో మంచినీటి ట్యాంక్ ఉండడంవల్ల గ్రామాల్లోని ప్రజలకు సకాలంలో మంచి నీటిని అందించవచ్చు అన్నారు. ఈ పనులను త్వరగా పూర్తి చేయాలని గుత్తేదారుకు సూచించారు.





జాకారం గురుకులంలో

ఘనంగా జోనల్ లెవల్ క్రీడలు

- విద్యార్థులు రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణించాలి

డీఐఈఓ చంద్రకళ

నవతెలంగాణ - ములుగు

క్రీడలలో విద్యార్థులు నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని డిఐఈఓ చంద్రకళ తెలిపారు. టీఎస్ డబ్ల్యూ ఆర్ఎస్ జాకారంలో టీఎస్ డబ్ల్యూఆర్ఎస్ సొసైటీ ఆధ్వర్యంలో జోనల్ లెవెల్ క్రీడలు ఘనంగా నిర్వహించారు. టీఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ ములుగు జిల్లా డిసిఓ డాక్టర్ ఏ వెంకటేశ్వర్లు అధ్యక్షతన క్రీడలకు ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించగా, ముఖ్యఅతిథిగా డిఐఈఓ చంద్రకళ హాజరై మాట్లాడారు. విద్యార్థులు చదువుతోపాటు, క్రీడల్లో రాణించి సొసైటీకి పేరు సంపాదించాలన్నారు. విద్యార్థులు క్రీడరంగంలో ముందు ఉంటే ఏ రంగన్నైనా సాధించగలరని తెలిపారు. జాకారంలో క్రీడలపట్ల ఘనంగా ఏర్పాట్లు చేయడాన్ని ప్రత్యేకంగా అభినందించారు. ములుగు ఎంఈఓ శ్రీనివాసులు మాట్లాడారు. క్రీడల్లో గెలుపు ఓటమిలు సహజమని,స్నేహభావంతో ముందుకు పోవాలన్నారు. జాతీయస్థాయి క్రీడాకారులు డిసిఓలు, పీఈడీలు, పీఈటీలు అందరు కలిసి ఒలంపిక్ టార్చిని వెలిగించి సంబరాలు జరుపుకున్నారు. కాగా టీఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ విద్యార్థులు, పేరెంట్స్ కమిటీ చైర్మన్ సాంబయ్య పటేల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. ములుగు బాలికల గురుకులం విద్యార్థినిలు ఆకర్షణీయంగా నిలిచారు. అతిథులకు మెమోంటో ఇచ్చి సత్కరించారు. ఈ కార్యక్రమంలో డీసీఓలు బిక్షపతి, శ్రీనివాసరావు, యాదగిరి అన్ని గురుకులాల ప్రిన్సిపాల్‌లు, వైస్ ప్రిన్సిపల్ పిచ్చిరెడ్డి, సీనియర్ అధ్యపకులు సురేష్ బాబు, రామ్ రెడ్డి, పీఈడీ వెంకట్ రెడ్డి, అన్ని గురుకులాల పీఈ డీలు, పీఈటీలు, జాకారం అధ్యాపక బ ందం రామచంద్రం, యాదగిరి, బ్రహ్మచారి, సదయ్య, ఆనంద్, దయానంద, పుల్లయ్య, మమత, రజిని, క్రీడాకారులు గురుకుల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీ సబ్‌సెంటర్లను డీఎంహెచ్‌ఓ తనిఖీ



నవతెలంగాణ - ములుగు

ములుగు మండలం రాయిని గూడెం ప్రాథమిక ఆరోగ్యం కేంద్ర పరిధిలోని మల్లంపల్లి ఆరోగ్య ఉప కేంద్రం, బండారుపల్లి ఉప కేంద్రాలను డీఎంహెచ్ఓ గోపాలరావు సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఉపకేంద్రంలోని సిబ్బంది సమయపాలన పాటించాలని, ఉపకేంద్రానికి వచ్చే రోగులను ఆప్యాయతతో పలకరించి వైద్య సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. జాతీయ కార్యక్రమాల పనితీరును అడిగి తెలుసుకుని 100 శాతం లక్ష్యాలను సాధించాలని లేదంటే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని తెలి పారు. కార్యక్రమంలో జిల్లా మాతాశిశు సంరక్షణ, పోషణ ప్రోగ్రాం అధికారి డాక్టర్ శ్రీకాంత్ రాయి నిగూడెం పీహెచ్‌సీ డాక్టర్ ప్రసాద్, డాక్టర్ ప్రేమ్ సింగ్, డాక్టర్ శ్రావణ్, సూపర్వైజర్ దేవేందర్, హెల్త్ అసిస్టెంట్ రాజన్న, ఆరోగ్య కార్యకర్త సత్యనారాయణమ్మ, ఉష, సావిత్రి, వసంత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మిత్రుడి కుటుంబానికి ఆర్థికసాయం



నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని పస్రా గ్రామంలో కాగితోజు రాజకుమార్ సోమవారం మృతచెందాడు. అతడి పదవ తరగతి పస్రా హై స్కూల్ 1990- 1991 బ్యాచ్ మిత్రులు కలిసి మిత్రుడి కుటుంబాన్ని పరామర్శించి రూ.50 వేల ం ఆర్థిక సహాయం అందించారు. భవిష్యత్తులో కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని తెలిపారు. ప్రభుత్వం ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అంతకుముందు మిత్ర బృందం సభ్యులు సోమ మల్లారెడ్డి, పొదిల చిట్టిబాబు, తో కలిసి రాజకుమార్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఏనుగు రవీందర్ రెడ్డి, అంబాల మురళి ,రెడ్డి పురుషోత్తం రెడ్డి, వెంకటరమణారెడ్డి, ముంద్రాతి అశోక్, యహ్యా ఖాన్, రమేష్ బాబు, ఎలమకొండ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

వనదేవతలను బాసర జోన్ ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి కుటుంబం సందర్శన



నవతెలంగాణ -తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మం డలం మేడారం లోని సమ్మక్క సారల మ్మ వనదేవతలను సోమవారం బాసర జోన్ ఐజి చంద్రశేఖర్ రెడ్డి, ఆయన భార్య మాధురీ, బంధువులు సకుటుంబ సమేతంగా దర్శించుకు న్నారు. ఎండోమెంట్ అధికారులు, పూజారులు ఆదివాసి సాంప్రదాయాల ప్రకా రం వారికి ఘనంగా స్వాగతం పలికారు. వనదేవతలకు పసుపు, కుంకుమ చీరే సారే సమర్పించి ప్రత్యేక మొక్కులు చెల్లించారు. సమ్మక్క-సారలమ్మ, పగిడి ద్దరాజు గోవిందరాజు వనదేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎం డోమెంట్ అధికారులు వారిని ఘనంగా సన్మానించారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా పస్రా సిఐ గద్ద రవీందర్, స్థానిక ఎస్సై ననిగంటి శ్రీకాంత్ రెడ్డి దగ్గరుండి వనదేవతల దర్శనం చేయించారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ సిబ్బంది, పూజార్లు, తదితరులు పాల్గొన్నారు.

వికారాబాద్ కలెక్టర్‌పై దాడిని ఖండిస్తున్నాం

తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎం సంపత్‌రావు



నవతెలంగాణ - ములుగు

విధి నిర్వహణలో ఉన్న వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్‌పై, కొడంగల్ డెవలప్మెంట్ అథారిటీ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డిపై జరిగిన దాడిని ఖండిస్తు న్నామని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు ఎం సంపత్‌రావు ప్రకటనలో పేర్కొన్నారు. దాడికి నిరసనగా వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా నేడు జిల్లా జిల్లా అధికారులు, ఉద్యోగులందరూ నల్ల బ్యాడ్జిలు ధరించి విధులకు హాజరు అయ్యి నిరసన చేపడతారని, దోషులు ఎంతటి వారైనప్పటికీ చట్ట పరిధిలో శిక్షలు విధించాలని డిమాండ్ చేశారు. ప్రజాసేవలో ప్రభుత్వ ఉద్యో గులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంటుందన్నారు. ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు ప్రజలకు సేవ చేయడానికే ఉన్నారని, కొంతమంది సంఘ వ్యతిరేక శక్తుల మాటలు నమ్మి దాడిచేయడం తగదని తెలిపారు. జిల్లా కార్యదర్శి కందుల జీవన్ కుమార్, అసోసియేట్ ప్రెసిడెంట్ ఆర్ రామక కృష్ణ, కోశాధికారి ప్రకాష్ రెడ్డి, ఉపాధ్యక్షులు కే.కొమురయ్య, బి శ్రీనివాస్, శిరీష, వెంకటరమణ, రఫీక్, రహీం, రంజిత్ కూడా నిరసన వ్యక్తం చేశారు.

ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి

- హాజరైన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే

నవతెలంగాణ-భూపాలపల్లి

భారతరత్న పురస్కార గ్రహీత, కేంద్ర తొలి విద్యాశాఖ మంత్రి అబుల్ కలాం ఆజాద్ 136వ జయంతి వేడుకలను జిల్లా బీసీ వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వ ర్యంలో సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ అబుల్ కలాం ఆజాద్ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహస్తున్నట్లు తెలిపారు. 11 ఏళ్ల విద్యాశాఖ మంత్రిగా దేశ ప్రజలకు ఆజాద్ ఎనలేని సేవలు అందించారని ఆయన సేవలు కొనియాడారు. అబుల్



కలాం ఆజాద్ జాతీయ విద్యా విధానం అమలు చేసిన గొప్ప వ్యక్తి అన్నారు. అబుల్ కలాం ఆజాద్ సేవలకు గుర్తింపుగా ప్రతి సంవత్సరం నవంబర్ 11వ తేదీన జాతీయ విద్యా దినోత్సవం నిర్వహిస్తున్నట్లు వివరించారు. స్వాతంత్ర్య ఉద్యమంలో మైనార్టీ వర్గాల్లో మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ అగ్రస్థానంలో నిలుస్తారన్నారు. రచయితగా, కవిగా, తత్వవేత్తగా, విద్యావేత్తగా మరియు రాజకీయవేత్తగా అనేక సేవలందించారన్నారు. ఆజాద్ మైనార్టీ అభ్యున్నతికి చేసిన సేవలను గుర్తు చేశారు. అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, బిసి సంక్షేమ అధికారి శైలజ, జిల్లా అధికారులు, మైనార్టీ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అబుల్ కలాం ఆజాద్ సేవలు చిరస్మరణీయం.

భూపాలపల్లి టౌన్ : స్వాతంత్ర్య సమరయోధుడు, దేశ మొదటి విద్యాశాఖ మంత్రిగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. సోమవారం మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కార్యాలయం, మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాల లో వేరు వేరుగా నిర్వహించిన కార్యక్రమాలల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఎమ్మెల్యే ఆజాద్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ప్రజా పాలనలో సీఎం రేవంత్ రెడ్డి విద్యకు పెద్దపీట వేస్తూ విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువ స్తున్నారని తెలిపారు. అనంతరం గతేడాది మొదటి సంవత్సరం బైపీసీ గ్రూపులో మైనారిటీ కళాశాల నుండి అత్యధిక మార్కులు సాధించిన సాయి తేజ, వసిం అహ్మద్ లకు ఎమ్మెల్యే జ్ఞాపిక లను అందించి, శాలువా కప్పి సన్మానించారు. కలెక్టర్ రాహుల్ శర్మ, వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి శైలజ, ఆర్డీవో మంగీలాల్, కో ఆప్షన్ సభ్యులు కౌన్సిలర్ ముంజాల రవీందర్, టిపిసిసి సభ్యులు చెల్లారి మధు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 4
నమ్మిన తెలుగు దినపత్రిక
జనగామ
మంగళవారం | నవంబర్ 12, 2024 | www.navatelangana.com

సీసీఐ కొనుగోలు కేంద్రంలోనే పత్తిని విక్రయించాలి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

రైతుల సంక్షేమం, ప్రాధాన్యతల దష్ట్యా, మార్కెటింగ్ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ సంచాలకుల ఆధ్వర్యంలో సీసీఐ సీఎండీ లలిత్ కుమార్‌గుప్తా, జిన్నింగ్ మిల్లుల సంఘం అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు ఇతర సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి చర్చలు జరిపిన పిదప జిన్నింగ్ మిల్లర్ల అభ్యంతరాలను చర్చించి పరిష్కరించాక తదనగుణంగా రాష్ట్రంలో పత్తి మార్కెట్లు, సీసీఐ కొనుగోలు కేంద్రాల వద్ద యధాతధంగా కొనుగోలు జరుగుతాయని తెలిపారు. జనగామ జిల్లా పత్తి రైతులందరూ వారికి దగ్గరగా ఉన్న సీసీఐ కొనుగోలు కేంద్రాల వద్ద తమ పత్తి పంటను యధావిధిగా నేరుగా అమ్ముకోవచ్చు అని తెలిపారు.

బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు పరిశీలించిన డీసీపీ

నవతెలంగాణ-లింగాలఘణపురం



మండలంలోని జీడికల్ గ్రామంలో స్వయంభువుగా కొలువైన శ్రీ వీరాచల జీడికంటి శ్రీ రామచంద్ర స్వామి దేవస్థానంలో ఈనెల 14 నుండి జరగబోయే బ్రహ్మోత్సవాల సందర్భంగా డీసీపీ రాజ మహేంద్రనాయక్, ఎస్ఐ శ్రవణ్ కుమార్ లు సోమవారం దేవస్థానాన్ని సందర్శించి ముందస్తు శాంతి భద్రత ఏర్పాట్లు గురించి సందర్శించి పరిశీలించారు. జనగామ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొల్లూరి నర్సింహులు ఆర్‌డబ్ల్యుఎస్ డీఈ,ఏఈలతో జరుగుతున్న పనులపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మూర్తి, ఈవో వంశీ, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఆంజనేయులు, కాంగ్రెస్ మండల నాయకులు, యువజన నాయకులు, డైరెక్టర్లు, గ్రామస్తులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎంబీబీఎస్ విద్యార్థి అనూషకు టీఆర్ఆర్ఎస్ సన్మానం

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండల కేంద్రానికి చెందిన గవ్వల శ్రీనివాస్ కూతురు అనూషకు ఎంబీబీఎస్ సీటు సాధించింది. సోమవారం మం డల కేంద్రంలో చాకలి ఐలమ్మ విగ్రహంవద్ద అనూషను తెలంగాణ రజక రిజర్వేషన్ల సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏదునూరి వీరయ్య ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్, టిఆర్ఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు నరేష్, నాయకులు పెద్దవీరయ్య, సోమనర్సయ్య ,చెన్నూరు మల్లేశం, లింగరాజు , ఏదునూరి అంజయ్య నాగరాజు, సత్యనారాయణ, అంజనేయులు, యాదగిరి పద్మ డి.శంకరయ్య, నర్సయ్య, గవ్వల మల్లేశం, పద్మలు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) మండల కార్యదర్శిగా గుండెబోయిన రాజు

నవతెలంగాణ-జఫర్‌గడ్



సీపీఐ(ఎం) జఫర్‌గడ్ మండల కార్యదర్శిగా మండలంలోని తమ్మడపల్లి(జి) గ్రామానికి చెందిన గుండెబోయిన రాజు 8వ మండల మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులుగా కాట సుధాకర్, నల్లతీగల శ్రీనివాస్, ఎస్‌కె.ఇక్బాల్, వడ్లకొండ సుధాకర్, ముక్కెర గంగరాజు, నర్సింగోజు రాజు, యాతం సమ్మయ్య, ఎంపెల్లి అజయ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి రాజు మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం కషి చేస్తానన్నారు. ప్రభుత్వ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను చైతన్యవంతం చేసేందుకు పోరాటం నిర్వహిస్తానని పేర్కొన్నారు. నిరంతరం ప్రజలకు సీపీఐ(ఎం) కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాటం చేస్తానని అన్నారు.

కొడకండ్ల ఏఎంసీ చైర్‌పర్సన్‌గా నల్ల ఆండాలు

నవతెలంగాణ-దేవరుప్పుల



కొడకండ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నల్ల ఆండాలు నియమితులైనట్టు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు తెలిపారు .ప్రమాణ స్వీకారం కార్యక్రమ రేపు కొడకండ్ల మండలకేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో నిర్వహించనున్నారని నల్ల ఆండాలు గతంలో దేవరుప్పుల జెడ్పీటీసీగా పని చేశారని తెలిపారు .ఈ సందర్భంగా పలువురు నాయకులు నల్ల అండాలు శ్రీరాములుకు శుభాకాంక్షలు తెలిపారు .

చికిత్సపొందుతూ వివాహిత మృతి

నవతెలంగాణ-కొడకండ్ల



ఇంట్లో ఎవరు లేని సమయంలో సత్తు శోభారాణి (30) అనే వివాహిత ఒంటిపై డీజిల్ పోసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండల కేంద్రంలో చోటు చసుకుంది. స్థానిక ఎస్సై చింత రాజు కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. శోభారాణి భర్త యాకన్న తాగుడుకు బానిస కావడంతో జీవితంపై విరక్తి చెంది ఈనెల 6న రాత్రి డీజిల్ పోసుకొని నిప్పంటించుకోగా చికిత్స నిమిత్తం ఎంజీబీ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం మృతిచెందినట్లు తెలిపారు. మృతురాలికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. మృతురాలి తండ్రి పలాస మారయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

వాహనం ఢీకొని మహిళ మృతి

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండలంలోని నెల్లుట్ల బైపాస్ జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో సోమవారం మహిళ మృతి చెందారు. ఎస్ఐ శ్రవణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం నెల్లుట్ల గ్రామానికి చెందిన శివరాత్రి రాములమ్మ అనే మహిళ నెల్లుట్ల నుండి యశ్వంతపూర్ వెళ్లే రోడ్లో తన భూమి వద్దకు వెళుండగా వెనుక నుంచి వచ్చిన వాహనం నడుపు డ్రైవరు అతివేగంగా రావడంతో రాములమ్మను వెనుక నుంచి వచ్చి గుద్ది డ్రైవర్ పరిపోగా,తీవ్ర గాయాలు కావడంతో 108 లో ఆసుపత్రికి తరలించగా మృతిచెందారు. మృతురాలి కుమారుడు మహేష్ ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాను.

పేకాట రాయుళ్ల అరెస్టు

నవతెలంగాణ-పాలకుర్తి

పేకాట స్థావరాలపై దాడులు నిర్వహించిన పోలీసులు 8 మందిని సోమవారం అరెస్టు చేశారు. ఎస్సై దూలం పవన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని హరిజన కాలనీ గ్రామ సమీపంలో గల అనంతరెడ్డి ఇంటి ముందు చెట్లమధ్యలో పేకాట ఆడుతున్నారని సమాచారంతో పోలీసు సిబ్బందితో దాడులు చేశామని తెలిపారు. 8 మంది పేకాట రాయుళ్లను అరెస్టు చేశామని, 3300 నగదు, నాలుగు ఫోన్లను స్వాధీనం చేసుకుందామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసులు సోమిరెడ్డి, సంపత్, వల్లాల రాజ్ కుమార్ పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

నవతెలంగాణ-జఫర్‌గడ్



మండలంలోని కు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను పూర్వ విద్యార్థి ముచ్చ భాస్కర్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా దాత మాట్లాడుతూ విద్యార్థులు మెటీరియల్‌ను ఉపయోగించుకొని ఈ సంవత్సరం ఎక్కువ మంది 10జీపీఏ సాధించాలన్నారు. మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు పాఠశాలకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం ఎండి.పర్వాజ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కబడ్డీ రాష్ట్రస్థాయికి అరుణ్‌కుమార్ ఎంపిక

నవతెలంగాణ-నర్మెట్ట



స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్‌లో భాగంగా నర్మెట్ట మండలం జడ్పీ ఉన్నత పాఠశాల నుండి మాలో తరుణ్‌కుమార్ జనగామ జిల్లా తరపున కబడ్డీ కెప్టెన్ గా ఉమ్మడి వరంగల్‌జిల్లాలో గెలిచి రాష్ట్ర స్థాయి కబడ్డీకి ఎంపిక అయ్యారు. రాష్ట్ర స్థాయి కబడ్డీ యాదాద్రి భువనగిరి జిల్లాలో మాదాపూర్ ఊరిలో ఆడడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సామల.కమల గారు,ఫిసికల్ డైరెక్టర్ సంగీత మాధురి, ఉపాధ్యాయులు అందరు అరుణ్ కుమార్ ని శాలువా కప్పి అభినందించడం జరిగింది. ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు అందరు క్రీడల్లో పిల్లల్ని ఉత్సాహ పరుస్తూ, మెలకువలు నేర్పిస్తూ ఉన్నత స్థాయిల్లో తీసుకెళ్తున్నందుకు గాను సంగీత మాధురిని అభినందిచడం జరిగింది.

ఘనంగా మౌలానా అబుల్ కలాంఆజాద్ జయంతి వేడుకలు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



భారతరత్న, కేంద్ర తొలి విద్యాశాఖ మంత్రి మౌలాన అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం సమీకత జిల్లా కార్యాలయాల సమావేశ హాలులో ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, జిల్లా అధికారులు మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. దేశ విద్యా వ్యవస్థను అబుల్ కలాం ఆజాద్ తీర్చిదిద్దారని, 11 ఏళ్ల విద్యాశాఖ మంత్రిగా ఎనలేని సేవలు అందించి జాతీయ విద్యా విధానం అమలు చేశారని కలెక్టర్ గుర్తు చేశారు.

రచయితగా, కవిగా, తత్వవేత్తగా, విద్యావేత్తగా, రాజకీయవేత్తగా అనేక సేవలందించిన బహుముఖ ప్రజ్ఞాశాలి మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని కలెక్టర్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో కలెక్టరెట్ ఏఓ మన్సూర్, బీసీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కులగణన సర్వేను దేశవ్యాప్తంగా నిర్వహించాలి

- **విద్వేష ప్రసంగాలు చేస్తున్న వారిపై కేసులు పెట్టాలి**
- **సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు అబ్బాస్**



నవతెలంగాణ-జనగామ

కులగనణ దేశవ్యాప్తంగా నిర్వహించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి.అబ్బాస్ డిమాండ్ చేశారు. సోమవారం సీపీఐ(ఎం) జనగామపట్టణ 20వ మహాసభ జిల్లా కేంద్రంలోని కామాక్షి ఫంక్షన్‌హాల్లో నిర్వహించారు. ఈ మహాసభ కు అధ్యక్షవర్గంగా పట్టణ కమిటీ సభ్యులు పందిళ్ళ కళ్యాణి, కల్యాణం లింగం, బాల్నే వెంకటమల్లయ్య వ్యవహరించారు. మహాసభకు ముందు మహాసభల ప్రారంభ సూచకగా పార్టీపతాకాన్ని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు ఇర్రి అహల్య ఆవిష్కరించారు. ఈ మహాసభకు ముఖ్యఅతిథులుగా అబ్బాస్ హాజరై మాట్లాడుతూ స్వాతంత్ర్యం అనంతరం నుండి దేశంలో కులగణన జరగక వెనుకబడిన కులాలు ఆర్థికంగా, సామాజికంగా వెనుకబాటు గురవుతున్నారన్నారు. వారికి రాజ్యాంగబద్ధంగా అందించే సంక్షేమ పథకాలు అందక పేదరి కంలో కూరుకపోతున్నారని తెలిపారు. మహారాష్ట్ర, జార్ఖండ్ రాష్ట్రాల్లో జరుగు తున్న ఎన్నికల్లో ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్‌షా,అస్సాం సీఎం హేమంత్ బిస్వశర్మలు అనేక విద్వేషపూరిత ప్రసంగాలు చేస్తూ ప్రజలను రెచ్చగొడుతున్నారన్నారు. దేశాన్ని పరిపాలిస్తున్న బీజేపీ చేసిన అభివృద్ధిని చెప్పుకోవాలి తప్ప విద్వేషపు ప్రసంగాలు చేసి ప్రజలను రెచ్చగొట్టే ప్రసంగాలు మంచిది కాదన్నారు.

దేశ జనాభాలో సగానికి పైగా ఉన్న వెనుకబడిన తరగతుల ఆర్థిక సామాజిక స్థితిగతుల గురించి ప్రభుత్వం దగ్గర సరైన సమాచారం లేదు లేదన్నారు. వారి అభివృద్ధికి చర్యలు తీసుకోవడానికి తగిన ప్రాతిపదికగా లేదన్నారు. సీపీఐ (ఎం) పార్టీగా దేశవ్యాప్తంగా కులగనన చేపట్టి వెనుకబడిన తరగతుల సమగ్రమైన సమాచారాన్ని సేకరించి అందులో వెనుకబడిపోయిన వారి అభివృద్ధికి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. బీజేపీ ప్రభుత్వం పదేపదే కుల మతాలను రాజకీయాల కోసం వాడుకుంటున్నప్పటికీ వెనకబడిన కులాల అభివద్ధి గురించి చిత్తశుద్ధి కనపరచడం లేదన్నారు. అందుకే కులగరణ చేపట్టడానికి వెనకాడుతున్నద న్నారు. రాష్ట్ర ప్రభుత్వం వడ్ల కొనుగోలు కేంద్రాలను పెంచకుండా ఉన్న కొనుగోలు కేంద్రాల్లో వారాల తరబడి ధాన్యాన్ని ఆరపోసి రైతులు ఇబ్బందులు పడుతున్నార న్నా రు. తేమ పేరుతో కొనుగోలు చేయకుండా రైతులను అవస్థలు పెడుతున్నారన్నారు. అలాగే రైస్ మిల్లుల వద్ద మూడు నుండి నాలుగు కిలోల ధాన్యాన్ని కోతవిధించే పద్ధతిని మానుకోవాలని లేనిపక్షంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో రైతులను సమీకరించి ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనక రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు, సాంబరాజు యాదగిరి, సింగార రమేష్, బోట్ల శేఖర్, పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, సుంచు విజేందర్, పోత్కనూరి ఉపేందర్, ఎండి హజార్, బల్నే వెంకట మల్లయ్య, ఎం డి.దస్తగిరి, బోట్ల శ్రావణ్, మంగ వీరయ్య, పందిల్ల కళ్యాణి, పల్లేర్ల లలిత, పాము శ్రీకాంత్, బూడిద ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

సర్వే సమగ్రాభివృద్ధికి తొలిమెట్టు : అదనపు కలెక్టర్

నవతెలంగాణ-జనగామ

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియ సమగ్ర అభివృద్ధికి తొలిమెట్టు అని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ అన్నారు. సోమవారం, జనగామ మున్సిపాలిటీ పరిధిలో గల 14వ వార్డులో నిర్వహిస్తున్న ఇంటింటి సమగ్ర సర్వేను అదనపు కలెక్టర్ పర్యటించి పరిశీలించి పర్యవేక్షించారు. ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సరైన విధంగా కుటుంబాల సమగ్ర సమాచారాన్ని నమోదు చేయాలని సూచించారు. అదే విధంగా హనుమకొండ రోడ్డులో గత నెలలో వరదల కారణంగా దెబ్బతిన్న డివైడర్ ల మరమ్మతుల పనులను తనిఖీ చేసి, డివైడర్ లను మరింత వెడల్పుతో నిర్మాణం చేపట్టాలని, అలాగే రోడ్డుపై సెంటర్ లైట్స్ (రిఫ్లెక్టర్ లైట్స్) ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.అనంతరం జిల్లా కేంద్రంలోని మునిసిపల్ కార్యాలయంలో సూపర్వైజర్‌లు, ప్రత్యేక అధికారులతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సర్వే సమగ్రాభివృద్ధికి తొలిమెట్టు అన్నారు. ఏ ఒక్క ఫార్మ్ పట్ల నిర్లక్ష్యం చేయరాదని అన్నారు. ప్రతిఫాం అత్యంత జాగ్రత్తగా నమోదు చేసి, సమాచారాన్ని గోప్యంగా ఉంచాలన్నారు.

సర్వే మెటీరియల్ భద్రతకు స్ట్రాంగ్ రూంలను ఏర్పాటు చేయాలని, ప్రతి



రోజూ సర్వే నివేదికలను సమర్పించాలన్నారు. రిజిస్టర్ లను సక్రమంగా నిర్వహించాలని, కోడ్‌ల వారీగా ప్రతి ఫాంను క్షుణ్ణంగా, ఖచ్చితత్వంతో నమోదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, మునిసిపల్ ఏఈ మహిపాల్, సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఆడపిల్లలు విద్యావంతులుగా ఎదగాలనే ఆకాంక్ష : కడియం

- **ఘనంగా మైనార్టీ రెసిడెన్షియల్ డే వేడుకలు**
- **లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే**



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

ఆడపిల్లలు విద్యావంతులుగా ఉన్నతంగా ఎదిగినప్పుడే, సమాజం బాగుంటుందనుకునే వ్యక్తుల్లో ఒకరినని, చదువుపై ఆసక్తికనపరిచేది ఆడపిల్లలేనని..చదువుకుంటున్నది...మీరేబిడ్డా... ఐయామ్ రియల్లీహ్యాపీ అని, ఆడపిల్లలకు అవకాశమిస్తే ఆకాశమే హద్దుగా ఎదుగుతారని.. నిరూపిస్తున్నారని, తనకు ముగ్గురు ఆడపిల్లలేని సమాజంలోని ఆడపిల్లలంతా మంచిగా చదువుకోవాలనేది రాష్ట్ర ప్రభుత్వం ఆకాంక్ష అని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. సోమవారం మండలంలోని సమిలిగొండలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో మొట్టమొదటి విద్యాశాఖ మంత్రి మౌలానా అబ్దుల్‌కలాంఆజాద్ జయంతి సందర్భంగా మైనారిటీ వెల్ఫేర్ దినోత్సవంను ప్రిన్సిపాల్ మాధవీలత ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొని మాట్లాడుతూ పాఠశాలలో గతేడాది ఫలితాలను పరిశీలించి అభినందించారు. చదువుకున్న తన గతజ్ఞాపకాలు గుర్తుకొస్తున్నాయని సంతప్తి వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక్క విద్యార్థిపై యేటా రూ.1.25వేలు ఖర్చు చేస్తుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను వినియోగించుకొని భవిష్యత్తులో వృత్తిపరమైన కోర్సులు విద్యార్థులు ఎంచుకొని తల్లిదండ్రులకు భారం కాకుండా సమా జంలో ఉన్నతస్థాయిలో నిలవాలని ఆకాంక్షించారు. రాజకీయాల్లో మహిళలకు ప్రత్యేక రిజర్వేషన్లు రాబోతున్నట్లు పేర్కొన్నారు.

ఈకార్యక్రమంలో తహశీల్దార్ వెంకటేశ్వర్లు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జూలుకుంట్ల లావణ్యశిరీష్ రెడ్డి, ప్రిన్సిపాల్ మాధవీలత, అధ్యాపక సిబ్బంది, పాల్గొన్నారు.

సమగ్ర కుటుంబ సర్వేకు సహకరించాలి

కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలి ఎమ్మెల్యే కడియం శ్రీహరి కోరారు. సోమవారం నియోజక వర్గ కేంద్రంలో చిల్పూర్, ఘనపూర్ మండలాల పరిధిలో 39మందికి లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్, 34మందికి సీఎం సహాయ నిధి ద్వారా రూ 9.5 లక్షలు విలువైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ జూలు కుంట్ల లావణ్య, వైస్ చైర్మన్ నూకల ఐలయ్య, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, సరస్వతి, ఎంపీడీఓ విజయశ్రీ, ఆర్‌ఐలు రవీందర్, సతీష్, నాయకులు నరేందర్ రెడ్డి మండల అధ్యక్షులు శిరీష్ రెడ్డి, గడ్డమీది సురేష్, నాయకులు పోగుల సారంగపాణి, గన్ను నర్సింహులు, బూర్ల శంకర్, పోలేపల్లి రంజిత్ రెడ్డి, స్వామినాయక్, కిసాన్ సెల్ అధ్యక్షులు సింగపురం వెంకటయ్య, తెల్లాకుల రామక్రిష్ణ, రజాక్ యాదవ్, శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే తరలించాలి

నవతెలంగాణ-పాలకుర్తి

కొనుగోలు కేంద్రాల్లో కాంటాలైన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని జిల్లా రెవెన్యూ విభాగం అదనపు కలెక్టర్ బి.రోహిత్ సింగ్ కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. పాలకుర్తి సొసైటీ, ఐకెపి ఆధ్వర్యంలో మండలంలోని పెద్ద తండ బి, బమ్మెర, అయ్యంగారి పల్లి, మంచుపుల, తీగారం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి ధాన్యం తేమశాతాన్ని, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తేమశాతం ఉన్న ధాన్ యాన్ని వెంటనే కొనుగోలు చేసి తరలించాలని ఆదేశించారు. తేమ శాతం పేరుతో, తాలు పేరుతో రైతులను ఇబ్బందులు పెట్టరాదని సూచించారు. పాలకుర్తిలో ఐలమ్మ సందర్శించి ధాన్యం కొనుగోలను పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతుకు మద్దతు ధర ఉంటుందని, సన్న రకం ధాన్యానికి ప్రభుత్వం అదనంగా 500 బోనస్ క్వింటాలుకు చెల్లిస్తుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన సన్న రకం, దొడ్డు రకం ధాన్యాన్ని వేరువేరుగా పోయించాలని నిర్వాహకులకు సూచించారు. కొనుగోళ్లలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ధాన్యం కొనుగోళ్ల పట్ల కొనుగోలు కేంద్రాలను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో పాలకుర్తి సొసైటీ చైర్మన్ బొబ్బల అశోక్ రెడ్డి, తహసీల్దార్ పి శ్రీనివాస్, ఏపీఎం పిట్టల నరేందర్, ఆర్ ఐ రాకేష్, సిసి కె వెంకటేశ్వర్లు తో పాటు ఎఈవోలు, రైతులు పాల్గొన్నారు.



ఇంటింటి సర్వే ను పటిష్టంగా నిర్వహించాలి

కులగనన సర్వేలో భాగంగా ఇంటింటి సర్వేను సర్వే అధికారులు పటిష్టంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ సూచించారు. సోమవారం మండలంలోని అయ్యంగారి పల్లిలో నిర్వహిస్తున్న సర్వేను పరిశీలించారు. సర్వేలు పొందుపరిచిన కాలాలన్నింటినీ పూర్తి చేయాలని సూచించారు. సర్వే పట్ల నిర్లక్ష్యం వహించరాదని తెలిపారు. సర్వేలో కుటుంబ వివరాలన్నింటిని పొందుపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పి శ్రీనివాస్, ఆర్ ఐ రాకేష్ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరించాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య

నవతెలంగాణ-జఫర్‌గడ్



రాష్ట్రంలో పేరుకుపోయిన ప్రజా సమస్యలు వెంటనే పరిష్కరించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సీపీఐ(ఎం) నూతన మండల కమిటీ సమావేశం కాట సుధాకర్ అధ్యక్షత సమావేశం జరిగింది. ఈ సమావేశంలో దేవాదుల కాలువ ద్వారా పంట పొలాలకు నీరందించాలని, రైతులకు వెంటనే రుణమాఫీ చేయాలని, రైతు భరోసా డబ్బులు రైతులఖాతాలో వెంటనే వేయాలని, ధరణి సమస్యలు పరిష్కరించాలని తీర్మాణం చేశారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని, అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు, ఇండ్లు మంజూరు చేయాలన్నారు. ఈ సమస్యలన్నీ సీపీఐ(ఎం) మండల కమిటీ సమావేశంలో తీర్మానం చేయడం జరిగింది. సోమయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతుల యాసంగి పంటకు దేవాదుల కాలువ ద్వారా రైతుల పంట పొలాలకు నీరు అందించాలి. రైతుల పెట్టుబడి సహాయం రైతు భరోసా డబ్బులు రైతుల ఖాతాల్లో వెంటనే వేయాలన్నారు. రాష్ట్రంలో నిరుపేదలైన ప్రజలకు అర్హులైన అందరికీ ఇళ్లస్థలాలు వెంటనే ఇవ్వాలి. రాష్ట్రంలో పేరుకుపోయిన ప్రజా సమస్యలు కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే తీర్చాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కమిటీల పేరుతో కాలయాపన చేస్తుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గుండె బోయిన రాజు, మండల కమిటీ సభ్యులు నల్లతీగల శ్రీనివాస్, యాతం సమ్మయ్య, ఎస్.కె ఇక్బాల్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

సాధారణ ప్రసవాల సంఖ్య పెంచాలి

- **డీఎంహెచ్‌ఓ డాక్టర్ మల్లిఖార్జునరావు**

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



ప్రభుత్వ ఆస్పత్రుల్లో సాధారణ ప్రసవాల సంఖ్య పెంచాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మల్లిఖార్జునరావు అన్నారు. సోమవారం మండలంలోని తాటికొండలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని మందులు, ఇతర రిజిస్టర్లు, వసతులు, ఫార్మసీని పరిశీలించారు. ఆరోగ్య సేవలని పెంచాలని, సమయపాలన పాటించాలని సూచించారు. ఆస్పత్రికి వచ్చే రోగులతో మర్యాద పూర్వకంగా నడుచుకొని వైద్య సేవలు అందించాలన్నారు. ప్రతీగర్భిణి ఆస్పత్రి రికార్డుల్లో నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఏలాంటి అలసత్వం వహించినా చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) మహాసభకు ముస్తాబైన రంగరాయగూడెం

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



స్టేషన్ ఘనపూర్ సీపీఐ(ఎం) మండల మహాసభ మంగళవారం రంగరాయ గూడెంలో జరగనుంది. దీంతో మహాసభకు గ్రామం ముస్తాబైంది. పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో గ్రామంలో ఇరువైపులా ఎర్రటి తోరణాలు, స్వాగత బ్యానర్లు, పార్టీ జెండాలతో అలంకరించారు. మండల వ్యాప్తంగా 200 మంది ప్రతినిధులతో మహాసభ జరగనుంది. ఈ సందర్భంగా డివిజన్ కేంద్రంలోని సీపీఐ(ఎం)పార్టీ కార్యాలయంలో మండల కార్యదర్శి కామ్రేడ్ మునిగెల రమేష్ మాట్లాడుతూ మహాసభను పురస్కరించుకుని పార్టీ కార్యకర్తలు, నాయకులతో భారీగా సభను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

ఈ మహాసభకు రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి.అబ్బాస్, జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి,కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తిరాజు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి మునిగెల రమేష్, జిల్లా కమిటీ సభ్యులు కొడెపాక యాకయ్య, మండల కమిటీ సభ్యులు కుర్ర ఉప్పలయ్య, సిద్దుల సుదర్శన్, చిలుముల్ల భాస్కర్, అంజయ్య, దైద రాములమ్మ మంద మహేందర్, పొలాసు పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

సజావుగా సాగుతున్న సమగ్ర కుటుంబ సర్వే

జిల్లా పంచాయతీ అధికారి స్వరూప

నవతెలంగాణ-స్టేషన్ ఘన్‌పూర్



తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబసర్వే సజావుగా సాగుతుందని జిల్లా పంచాయితీ అధికారి స్వరూపరాణి అన్నారు. మండలంలోని పాంనూర్, సముద్రాల గ్రామాల్లో సర్వే ప్రక్రియను సోమవారం పరిశీలించారు. ప్రతీదరఖాస్తును ఆన్‌లైన్‌లో నమోదు చేయాలనే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్థానికంగా ఉన్న పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాట్లను పరిశీలించారు. పకడ్బందీగా సర్వేను మండల సూపర్వైజర్లు ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తున్నారని, సాయంత్రం వరకు జరిగిన ఈ సర్వేలో మండల పరిధిలోని కుటుంబాలను గుర్తించి, వివరాలు నమోదు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కుటుంబాల గుర్తింపు ఆధారంగా మండలానికి సర్వేఫాంలు అందించామన్నారు. మండలపరిధిలో ఏ ఒక్క కుటుంబాన్ని వదలకుండా అన్ని కుటుంబాలను సర్వే నిర్వహిస్తామని అన్నారు. ఈ సర్వేకు ప్రజలు సహకరించాలని ఎలాంటి ఆపోహలకు పోవద్దని సర్వే సిబ్బందికి పూర్తిగా సమాచారం అందించాలని కోరారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ పోషయ్య, ఎంపీఓ నర్సింగం, ఎస్‌ఏ రమేష్, ఈఓ లింగయ్య, ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు

తల్లిదండ్రుల కలలను నెరవేర్చడమే నిజమైన విజయం

- **మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున**

నవతెలంగాణ-జనగామ



అవకాశాలను సద్వినియోగ పరుచుకొని తల్లితండ్రుల కలలను నెరవేర్చడమే నిజమైన విజయం అని మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమున అన్నారు. స్థానిక టీజీఎంఆర్ఎఫ్ బాలుర గురుకుల పాఠశాలలో నిర్వహించిన మౌలానా అబుల్‌కలాం ఆజాద్ పుట్టిన వేడుకలు జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మెన్ పోకల జమున హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ విద్యకు ప్రథమ ప్రాధాన్యం ఇవ్వడం వల్లనే ప్రతీఒక్కరూ అభివృద్ధి పథంలో నడుస్తారని చెప్పారు. అందుకు గురుకుల పాఠశాలలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ సమావేశంలో జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి రవీందర్ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ కుమారస్వామి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో పిల్లల దేశా భక్తిపూరిత నాటకం ఆహుతులని అలరించింది. కార్యక్రమంలో కౌన్సిలర్ సమ ద్, అడ్వకేట్ జమాల్ షరీఫ్, హమ్ సఫర్ ఫౌండర్ యాకుబ్, మసి ఉర్ రహ మాన్, జఫర్ షరీఫ్, అజీమ్, అజహర్, అబిడ్ ఫైసల్, ఏజాజ్, సిరాజ్, ఉపాధ్యాయ బందం, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు మహర్దశ
పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి
కర్కాలలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం..

నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్:



తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రతి రైతుకు కాంగ్రెస్ ప్రభుత్వంలో త్వరలో మహర్దశ రాబోతుందని, రైతును రాజు చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. సోమవారం మండలంలో కర్కాల గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్‌తో కలిసి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో క్వింటాకు రూ. 500 మద్దతు ధర అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.1000 కోట్ల నిధులను విడుదల చేసిందన్నారు. ధాన్యం కొనుగోళ్లలో అవకతవకలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు ఉంటే నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్మి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని, దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. రైతులకు ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఇబ్బందులు కలుగకుండా చూడాలని నిర్వాహకులకు తెలిపారు. ఈకార్యక్రమంలో పీఏసీఎస్ సీఈవో మురళీ, సీనియర్ ఇన్స్‌పెక్టర్ ఆనంద్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్, కాంగ్రెస్ నాయకులు మెరుగు మల్లేశంగౌడ్, తూనం శ్రావణ్‌కుమార్, రాజేష్‌యాదవ్, ఎర్ర వెంకటరెడ్డి, మల్లారెడ్డి, కిషన్‌రెడ్డి, హరీష్‌రెడ్డి, మధుసూదన్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

తొర్రూరుకు త్వరలో రైల్వేలైన్ ఏర్పాటు..

చాంబర్ ఆఫ్ కామర్స్ నూతన కార్యవర్గ
ప్రమాణ స్వీకారంలో ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

నవతెలంగాణ-తొర్రూరు



మహబూబాబాద్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరు రెవెన్యూ డివిజన్ కేంద్రంలో రైల్వేలైన్ ఏర్పాటుకు పరిశీలన జరుగుతుందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. సోమవారం డివిజన్ కేంద్రంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికల్లో గెలుపొందిన నూతన కార్యవర్గానికి జరిగిన ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. చాంబర్ ఆఫ్ కామర్స్ స్థానిక వ్యాపారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. వ్యాపారస్తులకు ఏ సమస్య వచ్చినా తనను నేరుగా కలిసి తెలుపవచ్చన్నారు. ఈప్రాంతంలో రైల్వే లైన్ ఏర్పాటైతే హైదరాబాద్ లాంటి పట్టణాలకు త్వరితగతిన చేరుకునే అవకాశం ఉంటుందన్నారు. పట్టణం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. అనంతరం చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మచ్చ సురేష్ మాట్లాడుతూ వ్యాపారస్తుల ఐక్యత, రాజకీయ పార్టీల సహకారంతో పట్టణం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. చాంబర్ ఆఫ్ కామర్స్ రాజకీయ పార్టీలకు అతీతంగా ఉంటుందని, రాజకీయ పార్టీలకు చాంబర్ ఆఫ్ కామర్స్‌కు, ప్రభుత్వంచే, కొన్ని నిధులు కేటాయించాలని, మావ్యాపార అభివృద్ధికి, స్థానిక ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి వారి వంతు సహకారాన్ని అందించాలని కోరారు. ఇప్పటివరకు మా సంస్థ రూ.70 లక్షల నిధులను సమకూర్చుకుందని తెలిపారు. ఈకార్యక్రమంలో చైర్మన్ పీఏసీఎస్ చైర్మన్ కాకిరాలహరి ప్రసాద్, బి.రవీందర్‌రెడ్డి, తొర్రూర్ మున్సిపల్ చైర్మన్, మంగళపల్లి రామచంద్రయ్య, తొర్రూర్ ఆర్డీవో జి.గణేష్ , తొర్రూరు డీఎస్పీ కృష్ణ కిషోర్ మున్సిపల్ కమిషనర్ శాంతకుమార్, మాజీ ఛాంబర్‌ఆఫ్‌కామర్స్, అధ్యక్షులు, బిజ్జాల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

నిధులు కాజేయడానికే బోగస్ హెల్త్ క్యాంపులు..

సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య
అబ్బాయిపాలెంలో హెల్త్ క్యాంప్‌ను అడ్డుకున్న కార్మికులు

నవతెలంగాణ-మరిపెడ



కార్మిక వెల్ఫేర్ బోర్డులో ఉన్న నిధులను కాజేయటానికే ప్రభుత్వం ప్రవేట్ ఏజెన్సీల హెల్త్ క్యాంపులను ప్రోత్సహిస్తుందని ఈ క్యాంపులలో కార్మికులకు వచ్చేది ఏమీ లేదని అంతాబోగస్ అని భవన నిర్మాణ కార్మిక సంఘం (సీఐటీయూ) యూనియన్ జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య అన్నారు. సోమవారం మండలంలోని అబ్బాయిపాలెం గ్రామంలో (సీఎస్‌సీ) హెల్త్ కేర్ వారు లేబర్ కార్డు కలిగి ఉన్న వారికి హెల్త్ పరీక్షల పేరుతో ఐడి నెంబరు రికార్డు చేసుకోవడం దానిని వారు అడ్డుకున్నారు. మందులు ఇవ్వకుండా డాక్టర్లు లేకుండా హెల్త్ క్యాంపులు ఎందుకు ఉపయోగపడతాయని ఉప్పలయ్య ఆవేదన వ్యక్తం చేశారు. హెల్త్ క్యాంపులు నడపొద్దని ఇక్కడి నుండి వెళ్లిపోవాలన్నారు. ఇటీవల కాలంలో కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలలో భాగంగా వెల్ఫేర్ బోర్డులో ఉన్న నిధులను స్వాహా చేయడానికి చేస్తున్న కుట్రలో భాగమని ప్రభుత్వంపై ఉప్పలయ్య మండిపడ్డారు. కార్మికుల పట్ల ప్రభుత్వానికి ఏమైనా చిత్తశుద్ధి ఉంటే వారికి హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, అవసరమైతే ఈఎస్ఐ హెల్త్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం గ్రామ అధ్యక్షులు జినక జామూర్తి, కార్యదర్శి జినక సైదులు, వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ కార్యదర్శి ఎర్ర వెంకన్న, కార్మికులు జె.రాములు, పరశురాములు, బాలకృష్ణ, ఏకస్వామి, అలువాల చంద్రయ్య మంగమ్మ పార్వతి, ఎల్లమ్మ, జిన్న మైసయ్య, జనక ఉపేందర్, బాష్పంగి వెంకన్న జనక వెంకన్న, తదితరులు ఉన్నారు.

కొమ్మకుళ్ళు తెగులుకు జాగ్రత్తలు పాటించాలి

మండల వ్యవసాయ శాఖ అధికారి రాంజీనాయక్

నవతెలంగాణ-బయ్యారం:



మిరప పంటలో ఆశిస్తున్న కొమ్మకుళ్ళు తెగులుకు మిర్చి రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి బాణోతు రాంజీనాయక్ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలో ఈవాన కాలంలో మిరపను సుమారు 2,800 ఎకరాలలో సాగు చేయడం జరుగుతుందని, ప్రస్తుతం మిరప పూత పిందె దశలో ఉందని, ఈ దశలో ఉన్న మిరపలో ప్రస్తుతం మారుతున్న వాతావరణ మార్పుల దృష్ట్యా మిరప పంటలో కొమ్మకుళ్ళు తెగులు ఆశించినట్లు గమనించడం జరిగిందని తెలిపారు. కావున ఈతెగులును తొలి దశలో గుర్తించి, సకాలంలో సస్యరక్షణ చర్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రైతులకు వివరించడం జరిగిందనిన్నారు. ఈకొమ్మ కుళ్ళు తెగులులో ముఖ్య లక్షణాలు మొదట గోధుమ రంగు, నీటి మచ్చలు కొమ్మల భాగాల మీద ఏర్పడి కొమ్మలు, కాండం భాగాలు కుళ్ళి, వడలి ఎండి పోతాయని, కుళ్ళిన కొమ్మల భాగాల మీద శిలీంధ్ర బీజాలు కనిపిస్తాయన్నారు. వీటికి అనుకూల వాతావరణ పరిస్థితులు చిరు జల్లులు, మంచు వాతావరణం అనుకూలంగా ఉంటుందని తెలిపారు. వీటి నివారణకు కాపర్ ఆక్సీక్లోరైడ్ 30గ్రాములు, స్ట్రెప్టోసైక్లిన్ 1 గ్రా 10 లీటర్ల నీటికి లేదా పైరాక్లోస్ట్రోబిన్ కలిపి మెటిరామ్ 3 గ్రా. లేదా క్రిసాక్సిమ్-మిథైల్ 44.3శాతం ఎస్‌సి 1 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు.

అధిక ధరలకు అమ్మితే చర్యలు

వ్యవసాయ శాఖ అధికారి భాస్కర్
విత్తన ఎరువుల దుకాణాల తనిఖీ..

నవతెలంగాణ-తొర్రూరు



తొర్రూరు పట్టణంలోని విత్తన, ఎరువుల దుకాణాలను సోమవారం మండల వ్యవసాయ శాఖ అధికారి భాస్కర్ తనిఖీలు నిర్వహించారు. రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క వ్యాపారి రికార్డులు మేయింటెన్ చేయాలని అలాగే రైతులకి ఖచ్చితంగా బిల్లులు ఇవ్వాలని దుకాణదారులను ఆదేశించారు. విత్తనాలను, ఎరువులను ఎమ్మార్పీ ధరకంటే ఎక్కువగా అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ప్రతి వ్యాపారి స్టాక్ వివరాలను ఎప్పటికప్పుడు బోర్డుపై ఉంచాలన్నారు. నిషేధిత, కాలం చెల్లిన మందులు అమ్మితే షాప్ లైసెన్స్ రద్దు చేస్తామన్నారు. ప్రభుత్వ నిబంధనలను విధిగా పాటించాలని ఆదేశించారు.

అంతర్జాతీయ కరాటే పోటీల్లో సత్తా చాటిన రామన్నగూడెం వాసి

గోల్డ్ మెడల్ సాధించిన కార్తికేయ

నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్



అంతర్జాతీయ కరాటే పోటీల్లో మండలంలోని రామన్నగూడెం వాసి సత్తా చాటాడు. మండలంలోని రామన్న గూడెం గ్రామానికి చెందిన ఆకుతోట సంతోష్‌బాబు-శైలజ దంపతుల కుమారుడు ఆకుతోట కార్తికేయ తాజాగా గోవా లో జరిగిన అంతర్జాతీయ స్థాయి జూనియర్ లెవెల్ కరాటే పోటీల్లో ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించాడు. ఇంతకుముందు వరంగల్, మహబూబాబాద్ జిల్లా తొర్రూర్‌లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో స్వర్ణ పతకం కైవసం చేసుకున్నాడు. హనుకొండ లోని తేజస్వి పబ్లిక్ స్కూల్‌లో ఐదో తరగతి చదువుతున్న కార్తికేయ, పీఎస్‌పీ కళానిలయంలో మాస్టర్ యాకూబ్ పాషా ఆధ్వర్యంలో శిక్షణ పొంది కరాటేలో ఉత్తమ ప్రతిభ పొందారు. ఈనెల 7 నుండి 10 వరకు గోవాలోని పెండెం స్టేడియం మహూస నందు అంతర్జాతీయ స్థాయి పోటీలలో కజకిస్తాన్ పై జరిగిన హోరాహోరీ పోరులో కార్తికేయ విజయం సాధించి గోల్డ్ మెడల్ కైవసం చేసుకున్నాడు.

రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగపరుచుకోవాలి







కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్ముకోవాలి
ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రామచంద్రనాయక్
అబ్బాయిపాలెం, రాంపురంలో కేంద్రాలు ప్రారంభం

నవతెలంగాణ -మరిపెడ

రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగపరుచుకోవాలని కొనుగోలు కేంద్రంలో ధాన్యం అమ్మిన రైతులకు రూ.500 బోనస్ అందుతుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రామచంద్రనాయక్ అన్నారు. సోమవారం మండలంలోని అబ్బాయిపాలెం, చిల్లంచర్ల గ్రామాలలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. రైతు రుణమాఫీ రూ.18 వేల కోట్లను 20 లక్షల మంది రైతులకు చేరిందని తెలిపారు. అట్లాగే రూ.13 కోట్లు మరికొంతమంది రైతుల ఖాతాల్లో వేయవలసి ఉందని త్వరలో వేస్తామని వెల్లడించారు. అంతేగాక ఇందిరమ్మ ఇండ్లు ఈనెల చివరి నాటికి ప్రక్రియ ప్రారంభమవుతుందని ప్రకటించారు. అర్హులైన పేదలకు ముందుగా ఇండ్లు ఇవ్వాలని, కార్యకర్తలకు రెండో దశలో ఇల్లు ఇస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వాన్ని సక్రమంగా నడపటానికి కార్యకర్తలు క్రమశిక్షణతో మెలగాలని సూచించారు. ఈకార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ చాపల యాదగిరిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు యుగంధర్‌రెడ్డి. మహబూబాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్‌నాయక్, తహసిల్దార్ డి.సైదులు, ఏడీఏ ఎస్.విజయచంద్ర, ఎంపీడీవో పి.విజయ, వ్యవసాయ శాఖ అధికారి వీరాసింగ్, జిల్లా సహకార అధికారి ఎన్.వెంకటేశ్వర్లు, మానిటింగ్ ఆఫీసర్ యాకూబ్, ఏపీఎం రాములు నాయక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తాజోద్దీన్, కాంగ్రెస్ నాయకులు గంధసిరి అంబరీష, మాజీ సర్పంచ్ రామ్‌లాల్, మైనార్టీ సంఘం జిల్లా నాయకులు అఫ్జల్, బండి శ్రీనివాస్, అప్పారెడ్డి, దేవేందర్‌రెడ్డి, నరసింహారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రాంపురంలో కొనుగోళ్లు ప్రారంభం...

మండలంలోని రాంపురం గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో జీవనజ్యోతి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే రామచంద్రనాయక్ సోమవారం ప్రారంభించారు. రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని సకాలంలో వచ్చిన కాంటాలు పెట్టి పంపించాలని, కొనుగోలు కేంద్రం దారులకు ఎమ్మెల్యే సూచించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ధాన్యం కొనుగోలు దోపిడి జరిగిందని అలా కాకుండా రైతు ప్రభుత్వం రైతులకు సేవ చేస్తుందన్నారు. రైతులు పట్ల జాగ్రత్తగా ఉండాలని అధికారులకు సూచించారు. ఈకార్యక్రమంలో తహసిల్దార్ డి.సైదులు, ఏడీఏ ఎస్.విజయచంద్ర, ఏవో వీరాసింగ్, ఏపీఎం రాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెండ్లి శ్రీనివాస్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, నరసింహారెడ్డి, జీవనజ్యోతి అధ్యక్షురాలు పసుపులేటి శోభయాదగిరి, కార్యదర్శి అలువాల ముత్తమ్మ, సహాయ కార్యదర్శి కాసాని జ్యోతి, సభ్యురాలు సుదగాని నీలమ్మ, పొట్ల బాలమణి, జ్యోతి జీవన్‌రెడ్డి, లలితవెంకన్న, సుధగాని శ్రీను, గుండగాని రాజు, తదితరులు ఉన్నారు.

చిల్లంచర్ల గ్రామ అభివృద్ధికి రూ:70 లక్షలు కేటాయింపు

చిలంచర్ల గ్రామ అభివృద్ధికి సుమారు రూ.70 లక్షలు నిధులను కేటాయించినట్లు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రామచంద్రనాయక్ వెల్లడించారు. సోమవారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం లోని జడ్పీహెచ్ఎస్ చిల్లంచర్ల పాఠశాలలో స్ఫూర్తి ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రధాన కార్యదర్శి మేకల కృష్ణయ్య చొరవతో రూ.2 లక్షల 25,వేల విలువైన 18 బెంచ్‌లు, వాటర్ ప్లాంట్ ఫ్రిడ్జ్ పోడియంను ఎమ్మెల్యే చేతుల మీదుగా బహుకరణచేశారు. సభాధ్యక్షులుగా ప్రధానోపాధ్యాయులు మంద జయ అధ్యక్షత వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రామచంద్రునాయక్ మాట్లాడుతూ స్ఫూర్తి ఎడ్యుకేషనల్ సొసైటీ చేస్తున్న మంచి కార్యక్రమాలు ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు మౌళిక సదుపాయాలు కల్పించడంలో వారి యొక్క కృషిని అభినందించారు. ఈసందర్భంగా మేకల కృష్ణయ్యను ఘనంగా సన్మానించారు. రూ.5.50 లక్షలతో పాఠశాలలో ప్రహరీ గోడ నిర్మాణానికి కేటాయింపు, ఈజీఎస్ ద్వారా రూ.10 లక్షలతో సీసీ రోడ్లు, ఎస్‌డీఎఫ్ ద్వారా రూ.25 లక్షల తో రూపాయలు సీసీ రోడ్లు పూర్తి చేయడం జరిగింది. 1350 పాఠశాలలో ల్యాబ్ టెక్నీషియన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 2 లక్షలతో బోర్ వెల్స్ నిర్మించడం జరిగిందన్నారు. రూ:15 లక్షలతో ఎస్సీకాలనీలో విద్యుత్ ఆధునీకరించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ డి.సైదులు, పూర్తి ఎడ్యుకేషన్ సొసైటీ వ్యవస్థాపకులు శ్రీ రామ సహాయం శ్రీధర్ రెడ్డి, ఉపాధ్యాయులు యాకయ్య సుధాకర్ దాతలు మేకల మల్లయ్య, కటికిరెడ్డి శ్రీనువాస్, ఆకుల శ్రీకాంత్, మారిపల్లి మాధవి, మేకల అరవింద్, గ్రామస్తులు గాదె అశోక్‌రెడ్డి, శ్రీరామ వెంకన్న, తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్య క్రీడలకు సముచిత ప్రాధాన్యత..

బాల్య దశలోనే విద్యార్థుల నైపుణ్యతను వెలికి తీయాలి
ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రాంచంద్రునాయక్

నవతెలంగాణ-మరిపెడ



విద్యార్థి బాల్య దశలోనే విద్యార్థుల నైపుణ్యతను వెలికి తీయాలని పిల్లలకు చదువుతో పాటుగా శరీరక మానసిక ఉల్లాసానికి క్రీడలు అత్యంత ఆవశ్యకమని, క్రీడలతో పిల్లలకు శారీరక ధృడత్వంతో పాటుగా సృజనాత్మకత వెలుగులోకి వస్తుందని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచంద్రునాయక్ అన్నారు. సోమవారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపల్ దయాకర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సోషల్ వెల్ఫేర్ సొసైటీ 10వ జోనల్ క్రీడలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. తొలుత పాఠశాలలోని సరస్వతీ విగ్రహానికి పూలమాల వేసి అనంతరం విద్యార్థుల గౌరవ వందనం స్వీకరించారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వ విద్యను బలోపేతం చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం విద్యను పూర్తిగా నిర్లక్ష్యం చేయడం వల్లే నేడు విద్యార్థులు ప్రైవేట్ బాట పట్టారన్నారు. పేదలకు కూడా కార్పొరేట్ ప్రమాణాలతో విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. అందులో భాగంగానే గచ్చిబౌలిలో స్పోర్ట్స్ స్కూల్, రాష్ట్రంలోని ప్రతి జిల్లా కేంద్రంలో స్పోర్ట్స్ పాఠశాలలను నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. విద్యార్థి జీవితంలో చదువుతో పాటుగా క్రీడలు అత్యంత ప్రధాన మేనన్నారు. ఇలాంటి స్పోర్ట్స్ మీట్‌లతో బాల్య దశ లోనే విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యం వెలికి తీయవ చ్చన్నారు. తద్వారా నైపుణ్యం కలిగి మట్టిలో మాణి క్యాలను జాతీయ, అంతర్జాతీయ స్థాయికి తీర్చి దిద్ది రాష్ట్రం, దేశ కీర్తి పతాకాలను ప్రపంచ వ్యాప్తంగా ఎగురువేసేందకు దోహదపడుతుందన్నారు. స్పోర్ట్స్ మీట్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, ప్రాథమిక దశ నుంచే ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని ఆదిశగా ప్రయత్నం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ చాపల యాదగిరిరెడ్డి, మహబూబాబాద్ మార్కెట్ కమిటీ చైర్మెన్ ఇస్లావత్ సుధాకర్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు షేక్ తాజోద్దీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు రవి, మాజీ సర్పంచ్ కృష్ణ, మండల నాయకులు బోర గంగయ్య గంధసిరి అంబరీష, పెండ్లి శ్రీనివాస్‌రెడ్డి, ఒంటి కొమ్ము అప్పారెడ్డి, సైదా, షేక్ అఫ్జల్, సయ్యద్‌అఫ్సర్, గుండాగాని వెంకన్న, మాజీ సర్పంచ్ పానుగోతు రాంలాల్, యువనాయకులు కుడితి నర్సింహారెడ్డి, ముదిరెడ్డి నరేష్, మద్దోజు మురళి, చెన్నబోయిన సాయి, తహసీల్దార్ డి.సైదులు, ఎంపీడీవో విజయ, నర్సింహులపేట ప్రిన్సిపాల్ ఆమెడ అరుణశ్రీ, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, బోధన సిబ్బంది శ్రీనివాసరావు, రవి, వెంకటే శ్వరరావు, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలపై కేంద్రం వివక్షత

రాష్ట్రంలో రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత
పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభంలో ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

నవతెలంగాణ-పెద్దవంగర:

కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలపై కేంద్ర ప్రభుత్వం వివక్షత చూపుతుందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి విమర్శించారు. చిన్నవంగర శివారు లోని వాసవీ కాటన్ ఇండస్ట్రీలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే సోమవారం ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలోని రైతుల సంక్షేమానికి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేకనే బీఆర్ఎస్, బీజేపీ నాయకులు ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటలను రైతులు దళారులకు విక్రయించి మోసపోవద్దన్నారు. తేమ శాతం ద్వారానే పత్తి గిట్టుబాటు ధర నిర్ణయించబడుతుందని ఎమ్మెల్యే చెప్పారు. పత్తిలో తేమశాతం తక్కువగా ఉండేలా చూసుకుంటే ప్రభుత్వ మద్దతు ధర లభిస్తుందన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపట్టిందన్నారు. అకాల వర్షాలతో పత్తి పంట దిగుబడి తగ్గిందని, రైతులు పండించిన ప్రతి పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని, కాంగ్రెస్ ప్రభుత్వం అన్నివిధాల రైతన్నలకు అండగా నిలుస్తుందని భరోసా కల్పించారు. రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఇప్పటి వరకు 18 వేల కోట్ల రుణ మాఫీ చేసి, రైతుల పక్షపాతిగా చరిత్రలో నిలిచిందన్నారు. రైతులకు మరింత సౌకర్యవంతంగా రాష్ట్ర ప్రభుత్వం వాట్సప్ మొబైల్ యాప్ రూపొందించి తద్వారా అన్ని వివరాలు ఇంట్లో ఉండి తెలుసుకునేలా వెసులుబాటు కల్పించిందన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, తొర్రూరు మండల అధ్యక్షుడు సంతోష్, సీనియర్ నాయకులు ముత్తినేని సోమేశ్వర రావు, విజయ్‌పాల్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ బానోతు గోపాల్‌నాయక్, మండల ఉపాధ్యక్షుడు రంగు మురళీగౌడ్, ప్రధాన కార్యదర్శి పొడిశెట్టి సైదులు, ఓరిగంటి సతీష్, యూత్ అధ్యక్షుడు బీసు హరికృష్ణగౌడ్, బానోతు రవీందర్‌నాయక్, వైస్ చైర్మన్ భట్టునాయక్, సోమశేఖర్, సీసీఐ ఇన్‌ఛార్జ్ విజేందర్ రెడ్డి, వాసవీ ఇండస్ట్రీస్ నిర్వాహకులు విశ్వ ప్రసాద్, శ్రవణ్, ప్రశాంత్, సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ ఎరుకల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

మైనారిటీ గురుకులాల్లోనే కార్పొరేట్ స్థాయి విద్య

ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి

నవతెలంగాణ-తొర్రూరు



మైనార్టీ గురుకులాల్లోనే కార్పొరేట్ స్థాయి విద్య అందుతుందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని జాతీయ మైనారిటీ దినోత్సవం సందర్భంగా సోమవారం డివిజన్ కేంద్రంలోని మైనార్టీ బాలికల, గురుకుల పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ పసునూరి వనజ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి హాజరై ప్రసంగించారు. విద్యా వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టిన మహనీయుడు అబుల్‌కలాం అని కొనియాడారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ ప్రథమ విద్యాశాఖామంత్రిగా చేపట్టిన సంస్కరణలతో విద్యారంగం పటిష్టమైందని, ఆయన స్ఫూర్తితోనే కాంగ్రెస్ ప్రభుత్వం మైనారిటీ గురుకులాల్లో కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తుందని తెలిపారు. బాలికల చదువు సమాజానికి వెలుగు అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గురుకుల విద్యకు అధిక ప్రాధాన్యతను ఇస్తుందన్నారు. గురుకుల విద్యాలయాలను అధునాతనంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి ఒక ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌ను నెలకొల్పాబోతుందన్నారు. రాష్ట్రంలో వెయ్యికిపైగా గురుకులాలు ఉన్నాయని ఇందులో చదువుతున్న ఒక్కో విద్యార్థిపై రాష్ట్ర ప్రభుత్వం ఏడాదికి రూ 1,25,000 ఖర్చు చేస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకొవాలని భవిష్యత్తులో సమాజ అభివృద్ధిలో భాగం కావాలని విద్యార్థినులకు సూచించారు. ఈకార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి ముత్తినేని సోమేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జినుగ సురేందర్‌రెడ్డి, రూరల్ డెవలప్‌మెంట్ కమిషన్ డైరెక్టర్ వెంకటనారాయణగౌడ్, ఏఎంసీ వైస్‌చైర్మన్ గుగులోతు భట్టు నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, 2వ వార్డు కౌన్సిలర్ తూనం రోజా, ప్రభుదాస్, కాంగ్రెస్ నాయకులు నరేందర్ రెడ్డి, మల్లేశంగౌడ్, శ్రావణ్‌కుమార్, జేఎల్ కో-ఆర్డినేటర్ రేణుక, పీజీటీ కో-ఆర్డినేటర్ రూప, టీజీటీ కో-ఆర్డినేటర్ సునీత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ రాజ్యస్థాపనే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం





పార్టీ శ్రేణులు సమిష్టిగా పని చేయాలి
ఎమ్మెల్యే కోరం కనకయ్య

నవతెలంగాణ-గార్ల:

బడుగు, బలహీన వర్గాలతో పాటు అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూ, గ్రామాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఇందిరమ్మ రాజ్యాన్ని స్థాపించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. మండలంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య సోమవారం విస్తృతంగా పర్యటించి వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. సత్యనారాయణపురంలో విద్యుత్ సబ స్టేషన్‌ను, పీఏసీఎస్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. రైతులకు, వినియోగదారులకు ఉచిత విద్యుత్ అందించడానికి నిరంతరం కృషి చేస్తుందని చెప్పారు. దళారిలను నమ్మి వరి ధాన్యాన్ని అమ్మవద్దని, కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ మద్దతు ధర పొందాలని కోరారు. అనంతరం ముల్కనూరు, శేరిపురం, కొత్త పోచారం గ్రామాలలో రూ.25 లక్షలతో వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్లకు, మండల కేంద్రంలోని కంఠమహేశ్వరస్వామి ఆలయంలో రూ.10 లక్షల తో నిర్మించి తలపెట్టిన ప్రహరీ గోడ నిర్మాణానికి సంబంధిత అధికారులతో కలిసి శంకుస్థాపనలు చేశారు. అన్ని కులాలకు సామాజిక న్యాయం జరగాలని, కుల గణన కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని, ఎన్నికలకు ముందు ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులను అర్హులైన వారికి అందజేసేందుకు శ్రీకారం చుట్టిందన్నారు. ఈకార్యక్రమంలో ఎస్ఈ నరేష్, డీఈ విజయ్, ఎంపీడీవో మంగమ్మ, డిప్యూటీ తహసీల్దార్ సుధాకర్, సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, మాజీ జెడ్పిటీసీ జాటోతు ఝాన్సీ లక్ష్మి, మాజీ ఎంపీపీ మాళోతు వెంకట్‌లాల్, మాజీ సర్పంచ్ అజ్మీర బన్సీలాల్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై ఎమ్మెల్యేకు వినతులు

ప్రేమ పేరుతో మోసం చేసిన యువకుడిపై చర్యలు తీసుకొని న్యాయం చేయాలని మండలంలోని పెద్ద కిష్టాపురం గ్రామానికి చెందిన సంగీత అనే యువతీ ఎమ్మెల్యే కోరం కనకయ్య ను వేడుకుంది. గోపాలపురం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మాణానికి స్మశాన వాటికకు దారి సౌకర్యం, పినిరెడ్డిగూడెం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మాణం కు, మండల కేంద్రం సమీపంలోని ముస్లింల స్మశాన వాటికకు ప్రహరీ గోడ నిర్మాణానికి, ముల్కనూరులోని అంజనేయ స్వామి ఆలయానికి సీసీ రోడ్లు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని గ్రామస్థులు, యువత ఎమ్మెల్యే కోరం కనకయ్యకు వినతి పత్రం అందించారు. పట్టణ సమీపంలో షబ్బీర్ వెల్డింగ్ షాపు ను ఎమ్మెల్యే కోరం కనకయ్య రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.

సమిష్టిగా పని చేసి స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తా చాటాలి

స్థానిక వర్తక సంఘం భవనంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు అధ్యక్షతన సోమవారం జరిగిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ పార్టీ శ్రేణులు సమిష్టిగా పని చేసి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపుకు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. అనంతరం వివిధ గ్రామాలకు చెందిన అనారోగ్యంతో బాధపడుతున్న బాధితులకు సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, పార్టీ జిల్లా, మండల నాయకులు గుండా వెంకటరెడ్డి, బి.నాగేశ్వరరావు, బానోతు రవి, మాజీ జడ్పీటీసీ, ఎంపీపీ జాటోతు ఝాన్సీలక్ష్మీ మాళోత్ వెంకట్‌లాల్, జి.శ్రీను, యం.రాముగౌడ్, రూపాబాయి, టి.కృష్ణ గౌడ్, బి.హతీరాం, బి.సురేష్, యాకూబ్ పాషా, బి.రాం సింగ్, ఎం.సైదయ్య, బి.సుందర్ తదితరులు ఉన్నారు.

వంద ఫీట్ల రోడ్డు 60 ఫీట్లకు తగ్గించాలి

దుకాణాలు, ఇండ్లు నష్టపోతున్నాం
తహసీల్దార్‌కు వినతి

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:



కేసముద్రం అంబేద్కర్ సెంటర్ నుంచి కేసముద్రం విలేజ్ దర్గా వరకు రోడ్డు విస్తరణను 100 ఫీట్ల నుంచి 60 ఫీట్లకు తగ్గించాలని కోరుతూ కేసముద్రం తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం దుకాణాలు, ఇళ్ళ యజమానులు వినతి పత్రం ఇచ్చారు. ఈ వినతిపత్రం వెంట వంద మందికి పైగా దుకాణ, ఇళ్ళ యజమానులు సంతకాలు చేసిన పత్రాలను జతచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ నుండి కేసముద్రం విలేజ్ దర్గా వరకు 100 ఫీట్ల వెడల్పుతో రోడ్డు, డివైడర్ తో సెంట్రల్ లైటింగ్, సైడు కాల్వల నిర్మాణం చేసేందుకు ప్రభుత్వం టెండర్లను ఖరారు చేసిందని తెలిపారు. అయితే వంద ఫీట్ల వెడల్పుతో రోడ్డు నిర్మాణం చేపడితే తమ ఇండ్లు, దుకాణాలు పూర్తిగా కోల్పోయే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. 100 ఫీట్ల రోడ్డు నిర్మాణం జరిగితే మార్కెట్ రోడ్డులో మార్కెట్ ప్రహరీకి ఆనుకొని ఉన్న దుకాణాలు, అంబేద్కర్ సెంటర్‌లోని దుకాణాలు, కేసముద్రం గ్రామంలో ఇరువైపులా ఇండ్లు పూర్తిగా కోల్పోతామని చెప్పారు. రోడ్డు వెడల్పు వల్ల పేద, మధ్య తరగతి వర్గాలకు చెందిన చిరువ్యాపారాలు చేసుకొని జీవించే కుటుంబాలు వీధిన పడుతాయన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి 100 ఫీట్ల రోడ్డు కాకుండా 60 ఫీట్ల రోడ్డుగా మారిస్తే చాలా వరకు దుకాణాలకు, ఇళ్ళకు నష్టం వాటిల్లకుండా అందరికీ అనుకూలంగా ఉంటుందని కోరారు. ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని 60 ఫీట్ల రోడ్డుగా మార్చాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో ఎంసీపీఐ(యూ) జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న, వీర్ల గోపాల్, ఎండీ.సర్వర్, బ్రాహ్మణపల్లి రవి, చెవుల సాయి, తాళ్ళపల్లి రవి, బానోత్ శంకర్, శామకూరి నర్సయ్య, అంగోత్ మంగీలాల్‌లు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
మంగళవారం నవంబర్ 12, 2024

మహాదేవపూర్ ప్రాంతానికి రావాలి



నవతెలంగాణ-మహాదేవపూర్

పెద్దపల్లి జిల్లాలో యాదవుల అతిపెద్ద పం డుగ సదర్ ఉత్సవాలు ఆదివారం రాత్రి ఘనం గా జరిగాయి. రాజ్యసభ సభ్యుడు మాదండి అనిల్‌కుమార్‌యాదవ్ హాజరు కాగా, ఆయనను యాదవ సంఘం మండల నాయకులు కలిసి మహాదేవపూర్ ప్రాంతానికి రావాలని కోరారు. సదర్ పండుగను రాష్ట్ర అధికార పండుగగా ప్రకటించడంలో ముఖ్య పాత్ర వ హించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల యాదవ సంఘం నాయకులు కాటమేనా రాజయ్య యాదవ్, కాట్రేవుల నవీన్ యాదవ్, గంగుల దుర్గయ్య యాదవ్ ముల్కల స్వామి యాదవ్, కాట్రేవుల మల్లయ్య యాదవ్, కాట్రేవుల లక్ష్మీనారాయణయాదవ్, జాగరి నరేష్‌యాదవ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి



నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు అస్రార్ ఖురేషి ఆధ్వర్యంలో సోమవారం భారత రత్న, భారత దేశ తొలి విద్యా శాఖ మంత్రి మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ దేశానికి ఎంతో సేవ చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోట రాజబాబు, మాజీ జెడ్పీటీసీ గుడాల అరుణ-శ్రీనివాస్, మైనారిటీ సెల్ జయశంకర్ భూపాలపల్లిజిల్లా ఉపాధ్యక్షులు ఇర్షాద్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి ఎజాస్, ఇంతియాజ్ హబీబ్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దగం సంతోష్, చక్రధం, మిరాజ్ సాంబయ్య హరీష్, సోహెల్, తదితరులు పాల్గొన్నారు.

మిత్రుడి కుటుంబానికి ఆర్థికసాయం



నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రానికి చెందిన మచ్చ వెంకటస్వామి ఇటీవల మృతిచెందాడు. సోమవారం బాధిత కుటుంబాన్ని 1990-10వ తరగతి బ్యాచ్ మిత్రులు కలిసి పరామర్శించారు. అనంతరం రూ.31వేల 700 ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో 30మంది మిత్రులు పాల్గొని మాట్లాడుతూ బాధిత మిత్రులందరికి అండగా ఉంటామన్నారు.

ఎమ్మెల్యే సతీమణి ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని శ్రీకాళేశ్వరం ముక్తేశ్వర దేవాలయంలో కార్తీకమాసం రెండవ సోమవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు సతీమణి పద్మ, చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి కామెడీ శ్రీనివా సరెడ్డి, కాంగ్రెస్ నాయకులు, దేవస్థానం పర్యవేక్షకులు బుర్రి శ్రీనివాస్ గౌడ్ సిబ్బంది, అర్చకులు పాల్గొన్నారు.

బాధితుడికి ఫోన్ అప్పగింత : ఎస్సై



నవతెలంగాణ-చిట్యాల

అవసరాల నిమిత్తం బయటికి వెళ్లిన క్రమంలో సెల్‌ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తికి తిరిగి ఫోన్ గుర్తించి అందజేసినట్టు ఎస్సై శ్రవణ్‌కుమార్ సోమవారం తెలిపారు. రేగొండ మండలం రేపాక గ్రామానికి చెందిన కుర్ర సతీష్ తన పని నిమిత్తం గ్రామం నుండి చల్లగరిగ గ్రామానికి తన ద్విచక్ర వాహనంపై 20 రోజుల క్రితం వెళ్లాడు. ఈక్రమంలో ఆయన మొబైల్ ఎక్కడో పోయింది. చిట్యాల పీఎస్‌లో దరఖాస్తు చేయగా సీఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి సతీష్ కి తిరిగి అందజేసినట్లు ఎస్సై పేర్కొన్నారు. మొబైల్ ని గుర్తించడంలో సహాయపడిన ఉమెన్ కానిస్టేబుల్ కోమలని, కానిస్టేబుల్ లాల్ సింగను అభినందించారు. అనిల్ కుమార్ యాదవ్

ఘనపేశ్వరాలయం చిత్రపటం బహుకరణ



నవతెలంగాణ-గణపురం

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కి సోమవారం గణపురం గణపేశ్వరాలయ చిత్రపటాన్ని బహుమతిగా అందించారు. భూ పాలపల్లి పర్యటనలో భాగంగా కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ రాగా మండల కేంద్రానికి చెందిన బీజేవైఎం కళాశాల విభాగం రాష్ట్ర కన్వీనర్ మంద మహేష్, మండల నాయకులు మాదాసు మొగిలిగౌడ్, గణపేశ్వ రాలయం చిత్రపటాన్ని బహుకరించారు. గణపేశ్వరాలయ అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరారు.

కాళేశ్వరం వద్ద 'గోదావరి నదీ హారతి'



నవతెలంగాణ-మహదేవపూర్

దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉన్నతాధికారుల ఆదేశం మేరకు కార్తీక మాసం ప్రతి సోమవారం గోదావరి హారతి కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా సోమవారం దేవస్థానం ప్రధాన రాజ గోపురం నుండి మంగళ వాయిద్యాలతో గోదావరి నది వద్దకు బయలుదేరి ప్రధాన అర్చకులు త్రిపురారి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో వేద పండితులు, అర్చకులు గోదావరి నది హారతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి ఏ మారుతి, సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్, కాళే శ్వరం గ్రామస్తులు, సందర్శకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం దేవాలయంలో అభిషేక మండపం వద్ద సామూహిక సహస్ర దీపోత్సవ కార్య క్రమం నిర్వహించారు. మహిళలకు మట్టి ప్రమిదలు, వత్తులు, నూనె దేవ స్థానం నుండి ఉచితంగా అందజేశారు. అలాగే దేవస్థానం నుండి పసు పు, కుంకుమ, అక్షింతలు, గాజులు దేవస్థానం కార్య నిర్వాహణాధికారి ఏ మారు తి, అర్చక స్వాములు అందజేశారు. ఈ ఒక్క రోజే వివిధ రకాల టికెట్లు, ప్రసాదాలపై రూ.5,06,117 ఆదాయం సమకూరి నట్టు వారు తెలిపారు.

క్షుద్ర పూజల కలకలం.. ఐదుగురు బైండోవర్

నవతెలంగాణ-మహదేవపూర్

హదేవపూర్ మండలంలోని కుదురుపల్లి వాగు వద్ద సోమవారం క్షుద్ర పూజల కలకలం సృష్టించింది. క్షుద్ర పూజలు చేయించుకున్న ఐదుగురు వ్యక్తులను మహదేవపూర్ తాసిల్దార్ ప్రలాద్ రాథోడ్ ముందు బైండ్ ఓవర్ చేసినట్టు మహదేవపూర్ ఎస్సై కే పవన్‌కుమార్ తెలపారు. పూజ చేసిన వ్యక్తి పరారీలో ఉన్నాడని తెలిపారు. ఎవరూ ఇలాంటి పూజలను నమ్మ కూడదని సూచించారు.

దురుసుగా మాట్లాడిన వ్యక్తి అరెస్ట్

నవతెలంగాణ-టేకుమట్ల

పోలీసుల పట్ల దురుసుగా మాట్లాడిన వ్యక్తిని అరెస్ట్ చేసినట్టు ఎస్సై ప్రసాద్ సోమవారం తెలిపారు. టేకుమట్ల మండల కేంద్రంలో వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో రామకిష్టాపూర్ టి గ్రామానికిచెందిన బొమ్మరాజు అనే వ్యక్తి మద్యం తాగి బండి నడుపుతూ పట్టుపడ్డాడు. కాగా మద్యం మత్తులో పోలీసులతో దురుసుగా మాట్లాడుతూ హల్‌చల్ చేయడంతో కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు. తదనంతరం కోర్టుకు హాజరు పర్చగా భూపాలపల్లి మెజిస్ట్రేట్ రెండు రోజుల జైలు శిక్ష, రూ.1000 జరిమానా విధించగా జైలుకు తరలించినట్టు ఎస్సై తెలిపారు.

సన్నాలకు పెరిగిన డిమాండ్... జై శ్రీరాంకు రూ.3వేలు

- ప్రైవేటు వ్యాపారులతో ముందస్తు ఒప్పందం చేసుకుంటున్న రైతులు



నవతెలంగాణ-మల్హర్‌రావు

సన్న రకాల్లో అత్యంత సన్న రకమైన జైశ్రీరాంకు మార్కెట్‌లో డిమాండ్ బాగా ఉంది. బీపీటీ, హెచ్‌ఎంటీ లాంటి సన్న రకాలకు క్వింటాలుకు రూ.2,300 ఉండగా జైశ్రీరాం రకానికి రూ.3 వేలు పలుకుతోంది. ఈ రకం ధాన్యం కోతలు ఇంకా మొదలు కాలేవు. ముందస్తుగానే రైతులు, వ్యాపారుల మధ్య ధర ఒప్పందం జరుగుతోంది. జైశ్రీరాం రకం బియ్యాన్ని ఎక్కువ మంది భోజనం చేసేందుకు ఇష్టపడుతుండటంతో ఈ రకం ధాన్యానికి మొదటి నుంచి మంచి డిమాండ్ ఉంది. మండలంలో దాదాపు 2వేల ఎకరాల్లో జైశ్రీరాం రకం ధాన్యం సాగై ఉంటుందని అంచనా. జైశ్రీరాం రకాన్ని ప్రైవేటు విత్తన కంపెనీలు ఉత్పత్తి చేయగా ఈ రకం పంట దిగుబడి చేతికి అందడానికి సాధారణ రకాల కంటే కొంత ఎక్కువ సమయం పడుతుంది. బెంగళూర్,హైదరాబాద్ కు ఎక్కువగా ఎగుమతి అయ్యే అవకాశం ఉందని వ్యాపారులు చెబుతున్నారు.

కొనుగోలు కేంద్రాల్లో జైశ్రీరాం రకం విక్ర యిస్తే ధర ఆశించిన విధంగా లభించదు. ఒక వేళ బోనస్ వర్తించినా తమకు లాభం ఉండదనే ఉద్దేశంతో రైతులు వ్యాపారులకే విక్రయించాలని నిర్ణయించుకుంటున్నారు. గతంలోనూ వ్యాపారులకే జైశ్రీరాం రకం ధాన్యాన్ని విక్రయించిన రైతులు ఈ సారి కూడా అదే విధానాన్ని అవలంభిస్తున్నారు. కొంత మంది రైతులు ఎలాంటి రసాయనాలు వినియోగించకుండా తమ ఇంటి కోసం, కొంత ధాన్యాన్ని ఎక్కువ ధరకు విక్రయించడానికి సాగు చేయడం విశేషం. ఏది ఏమైనా జైశ్రీరాం రకానికి డిమాండ్ ప్రతి ఏటా పెరుగుతుందని చెప్పొచ్చు.

పేదల సంక్షేమమే కేంద్ర ప్రభుత్వ ధ్యేయం

- మంత్రి బండి సంజయ్



నవతెలంగాణ-మల్హర్‌రావు/మహాముత్తారం

పేద ప్రజల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తెలిపారు. సోమవారం మహాముత్తారం ఎంపీడీఓ కార్యాలయంలో ఆస్పిరేషన్ పారా మీటర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యా, వైద్య, వ్యవసాయ, ఉద్యాన శాఖలు ఏర్పాటు చేసిన ఛాయా చిత్ర ప్రదర్శన పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం మారుమూల మండలాల అభివృద్ధికి 500 మండలాలను ఆస్పిరేషన్ బ్లాకులుగా గుర్తించినట్లు తెలిపారు. విద్యా వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఇవాళ మహాముత్తారం మండలం యాస్పిరేషన్ అంశాలలో దేశవ్యాప్తంగా ఆదర్శంగా ఉందన్నారు. ఇవాళ ఇటువంటి పథకాలను గ్రామస్థాయిలో అమలయ్యేలా చూడాల్సిన బాధ్యత అధికారుల మీద ఉందని తెలిపారు. గ్రామపంచాయతీలకు, మున్సిపాలిటీలకు, కార్పొరేషన్ల అభివృద్ధికి నిధులు మంజూరు చే స్తు న్నామని తెలిపారు. అధికారులకు ప్రజలు సహక రించాలని కోరారు. కలెక్టర్ రాహుల్ శర్మ, మంత్రి పిఎస్ వంశీ, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

వీధి కుక్కల స్వైర విహారం...

- 5గొర్రె పిల్లలపై దాడి, మృతి
- కొరవడిన అధికారుల, రాజకీయ నాయకుల దృష్టి



నవతెలంగాణ -కోల్‌బెల్ట్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం, మున్సిపాలిటీ పరిధిలో వీధి కుక్కల స్వైర విహారం నానాటికి పెరిగిపోతుంది.. సోమవారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఖాసింపల్లి గ్రామంలో వీధి కుక్కలు మేకల రాజయ్యకు చెందిన ఐదు గొర్రెలను దాడి చేయగా మృత్యువాతపడ్డాయి. మూగజీవాలపై కాకుండా మనుషులపై కూడా జిల్లా కేంద్రంలో కుక్కల దాడి జరిగిన సంఘటనలు కోకొల్లలు. ఎన్ని ఘటనలు జరిగినా రాజకీయ నాయకులు కానీ, అధికారులు కానీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం, ఘటనలు జరిగిన సమయంలో స్పందన కూడా కొరబడుతున్నదని స్థానికులు ఆవేదన, ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కుక్కలు, కోతులు విపరీతంగా సంచరిస్తూ , దాడులు చేస్తూ ఎన్ని మూగ జీవాల, మనుషుల ప్రాణాలు కోల్పోతే అధికారులు, రాజకీయ నాయకులు స్పందిస్తారని ప్రజలు మండిపడుతున్నారు. అధికారులు చొరవ తీసుకొని కోతులు, కుక్కల బెడద నుండి ప్రజలను కాపాడాలని వేడుకుంటున్నారు.

చిన్నపిల్లలను పనికి తీసుకెళ్లడం నేరం



- చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్

నవతెలంగాణ - ములుగు

చిన్న పిల్లలను పనికి తీసుకెళ్లడం నేరమని చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ అన్నారు.జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అదేశానుసారంగా సోమవారం ములుగు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో పాన్ ఇండియా రెస్క్యూ అండ్ రెహబిలిటేషన్ కాంపెయిన్ ప్రోగ్రాంలో భాగంగా దేవగిరిపట్నం గ్రామ సమీపంలో ఉన్న పత్తి, మిరప చేనులో పనిచేస్తున్న వ్యవసాయ కూలీలతో చిన్న పిల్లలను పనికి తీసుకెళ్లడం నేరమని, పిల్లలకు బడికి పంపించాలని, ఉచిత న్యాయం ఎలాపొందాలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రాచర్ల రాజ్ కుమార్, వ్యవసాయకూలీలు పాల్గొన్నారు.



కలెక్టర్‌ను కలిసిన టీఎస్జేయూ జిల్లా కమిటీ

నవతెలంగాణ -ములుగు

తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ (ఎన్యుజేఐ) ములుగు జిల్లా కమిటీ సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ దివాకర టిఎస్. ను మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్క అందించి శాలువాతో సత్కరించి, టీ ఎస్ జే యు రాష్ట్ర కమిటీ నియమించిన ములుగు జిల్లా కమిటీ నియామక పత్రాన్ని అందించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన ములుగు జిల్లా కమిటీకి కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులు సమాజ శ్రేయస్సుకు తోడ్పడాలని, వాస్తవిక వార్తలను వెలికితీయాలని, జర్నలిస్టులకు ప్రభుత్వం నుండి రావాల్సిన సంక్షేమ పథకాలను అందిస్తానని అన్నారు. అనంతరం ములుగు జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) సిహెచ్ మహేందర్ జీ, డిపిఆర్ఓ రఫిక్‌ను మర్యాదపూర్వకంగా కలిసారు. డీపీఆరఓకు ములుగు జిల్లా కమిటీ నియామక పత్రాన్ని అందజేశారు. ఎన్నికైన జిల్లా కమిటినీ శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. డీపీఆర్ఓ కార్యాలయం నుంచి విలేకరులకు పూర్తి సమాచారం, సంబంధిత సేవలను ఎల్లవేళలా అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్జేయు ములుగు జిల్లా గౌరవాధ్యక్షుడు పడమటింటి నగేష్, అధ్యక్షుడు చల్లగురుగుల రాజు, ప్రధాన కార్యదర్శి సంగ రంజిత్ కుమార్,ఉపాధ్యక్షుడు కూనూరు మహేందర్, జాయింట్ సెక్రెటరీ తడక హరీష్, కోశాధికారి పొన్నాల స్వామి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ కంచర్ల రాజు, ఈసి మెంబర్ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ శ్రేణుల ఆశీర్వచనాలు

నవతెలంగాణ -తాడ్వాయి

మండలంలోని మేడారంలో కొక్కెర రమేష్ కూతురి శారీ ఫంక్షన్‌కు సోమవారం బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారికి ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు దుండుగులు మల్లయ్య, మాజీ జెడ్పీటీసీ రామసహాయం శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు చిడం బాబురావు, గొంది శ్రీధర్, జాగతి మహిళా అధ్యక్షురాలు పుర్రి స్వరూప, బీఆర్ఎస్ సీనియర్ జిల్లా నాయకులు జగదీష్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి బండి సంజయ్ కుమార్‌ను కలిసిన సిద్దబోయిన సురేందర్



నవతెలంగాణ -తాడ్వాయి

మారుమూల వెనుకబడిన ప్రాంతాల నిరుపేదల అభివృద్ధికి ములుగు జిల్లా పర్యటనలో భాగంగా సోమవారం కేంద్ర హోం వ్యవహారాల శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వచ్చారు. ములుగు ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్ లో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కాగా తాడ్వాయి మండలం కు చెందిన గిరిజన మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సిద్దబోయిన సురేందర్, తాడ్వాయి మండల సభ్యత్వ ప్రముఖ్ దేగల సలేందర్ మంత్రి బండి సంజయ్ కుమార్‌ను కలిశారు. మొదట ఆయనకు ఘనంగా స్వాగతం పలికి, తాడ్వాయి ఏజెన్సీ మండలంలోని సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. మేడారం మహా జాతరను ప్రపంచస్థాయి గుర్తింపు వచ్చేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్ర మంలో తాడ్వాయి బీజేపీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

మండల కేంద్రానికి బస్ సర్వీస్‌లను పెంచాలి

ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

టేకుమట్ల మండల కేంద్రానికి బస్సు సర్వీసులు పెంచాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఎల్కటి రాజయ్య అన్నారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి డిపో మేనేజర్‌ని భూపా లపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఎలుకటి రాజయ్య మాదిగ మాట్లాడుతూ.... టేకుమట్ల మండల కేంద్రం నుండి భూపాలపల్లి జిల్లా కేంద్రానికి రావాలంటే సరియైన టైములో బస్సు సర్వీసులు లేక ప్రయాణికులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రైవేటు వాహనాలను ఆశ్రయించి ఆర్థికంగా నష్టపోతున్నారని అన్నారు. అనేక సమస్యలను దృష్టిలో ఉంచుకొని టేకుమట్ల మండల కేంద్రానికి రోజుకి నాలుగు ట్రిప్పులు బస్సు సర్వీసులను నడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పెండెల దేవరాజ్, జిల్లా కార్యదర్శి బచ్చల చిరంజీవి, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి శీలపాక హరీష్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ భూపాలపల్లి మండల ప్రధాన కార్యదర్శిగా ఓనపాకల కుమార్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

భూపాలపల్లి ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శిగా గూడాడుపల్లి గ్రామానికి చెందిన ఓనపాకల కుమార్ మాదిగను ఎన్నుకున్నట్లు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇన్‌చార్జి అంబాల చంద్రమౌళి మాదిగ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో అంబాల చంద్రమౌళి మాట్లాడారు. గ్రామశాఖ అధ్యక్షుడు నుంచి నేటి వరకు ఎమ్మార్పీఎస్‌లో చురుకైన పాత్ర పోషించినందుకు మండల ప్రధాన కార్యదర్శిగా కుమార్‌ను ఎన్నుకున్నట్లు తెలిపారు. అనంతరం జిల్లా ఇన్చార్జి అంబాల చంద్రమౌళికి, సహకరించిన జిల్లా సీనియర్ నాయకులు బొల్లి బాబు, ఎంఎస పి జిల్లా సీనియర్ నాయకులు నోముల శ్రీనివాస్, ఎంఎస్‌పి భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి గాజుల బిక్షపతి, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దోర్నాల రాజేందర్, ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జి అంతడుపుల సురేష్‌కు కుమార్ ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు నేరుపటి అశోక్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మంద తిరుపతి మాదిగ, ఎం వై ఎస్ జిల్లా నాయకులు అంబాల అనిల్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మంద కిరణ్ మాదిగ, ఎం ఎస్ పి టౌన్ అధ్యక్షులు రేణికుంట్ల రవి మాదిగ, ఎం ఎస్ పి మండల అధ్యక్షులు ఎర్ర భద్రయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సిరిపంగా చంటి మాదిగ, ఎమ్మార్పీఎస్ టౌన్ అధ్యక్షులు దోర్నాల భరత్ మాదిగ, ఎం వై ఎస్ టౌన్ అధ్యక్షులు అల్లూరి చందు మాదిగ తదితరులు పాల్గొన్నారు.



కాంట్రాక్ట్ కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

- తెలంగాణ స్టేట్ పవర్ కాంట్రాక్ట్ వర్కర్స్ అధ్యక్షుడు నాంపల్లి వేణుగోపాల్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

కాంట్రాక్ట్ కార్మికుల కార్మికులను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని తెలంగాణ స్టేట్ పవర్ కాంట్రాక్ట్ వర్కర్స్ అధ్యక్షుడు నాంపల్లి వేణుగోపాల్ అన్నారు. సోమ వారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని లోని కాకతీయ ప్రెస్ క్లబ్ లో తెలంగాణ స్టేట్ పవర్ కాంట్రాక్ట్ వర్కర్స్ అధ్యక్షులు నాంపల్లి వేణుగోపాల్ ఆధ్వ ర్యంలో, ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ... 2012 నుండి కాంట్రాక్టు కార్మికులుగా కష్టపడి పని చేస్తున్నామని, గత ప్రభుత్వం ప్రకటించిన 04.12. 2016 కటాఫ్ డేట్‌లో పనిలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సుమారుగా 500 వందల మంది కాంట్రాక్టు కార్మికులను ఆర్టిజన్‌గా విలీనం చేయాలని కోరారు. అన్నీ అర్హతలు ఉన్న ఆర్టిజన్ కాకుండా మిగిలి పోయామని పేర్కొన్నారు. గత ఎనిమిది ఏళ్లుగా ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నామన్నారు. విఐపిస్ కమిటీ ప్రతిపా దించి 300 మంది మ్యాన్ పవర్ కావాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా మిగిలిపో యిన కాంట్రాక్టు కార్మికులకు యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌లో పని కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

బండి సంజయ్‌ను కలిసిన బుర్ర వెంకటేష్‌గౌడ్



నవతెలంగాణ-చిట్యాల

జయశంకర్ భూపాలపల్లి జిల్లా పర్యటనలో భాగంగా కేంద్ర హోంశాఖ మంత్రి బండి సంజయ్ కుమార్‌ను బీజేపీ చిట్యాల మండలాధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ సోమవారం కలిసి ఘనంగా సన్మానించారు. అనంతరం వినతిపత్రం అందజేసి మాట్లాడారు. మండలంలోని ఒడితల గ్రామంలో పాసిగడ్డ తండా గొర్ల వీడు గ్రామాల వీధిలో గత కొన్ని సంవత్సరాల క్రితం ఇంద్రసాగర్ ప్రాజెక్టు రైతుల శ్రేయస్ కోసం ప్రారంభించారన్నారు. అనివార్య కారణాలవల్ల మధ్యలో ఆగిపోయిందని, దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతు న్నారని తెలిపారు. ఇంద్రసాగర్ ప్రాజెక్టు పూర్తయ్యేలా నిధులు విడుదల చే యాలని కోరారు. మండలంలోని వరికొల్‌పల్లి, నైన్ పాక గ్రామాలకు సంబం ధించిన పట్టా భూములు సర్వేనెంబర్ 440,441,442,443లో గతంలో వారు సాగులో ఉన్నారని, పట్టా బుక్కులు రైతుబంధు వచ్చిదని అన్నారు. కానీ రాజకీయ లబ్ధికోసం రైతుల పట్టాలను తొలగించారని, తిరిగి రైతులకు పట్టాలను ఇప్పించి పథకాలకు అందేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్ర మంలో జిల్లా ఓబీసీ అధ్యక్షులు తీగల జగ్గయ్య, బీజేపీ కిసాన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చెక్క నరసయ్య, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల రఘు రావుల రాకేష్, నైన్‌పాక శక్తి కేంద్ర ఇన్‌చార్జి చిన్నవేని సంపత్ బూత్ అధ్యక్షులు వీరస్వామి, మహేష్, రాజుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

కాళేశ్వరం దేవస్థానం ఫణీంద్ర శర్మకు ప్రమోషన్

నవతెలంగాణ-మహదేవపూర్



ముఖ్య అర్చకుల నుండి ఉప ప్రధాన అర్చ కులుగా పి. ఫణీంద్ర శర్మకు పదోన్నతి కల్పిస్తూ దేవాదాయ ధర్మాదాయశాఖ కమిషనర్ సోమవా రం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో మారుతి, పర్యవేక్షకులు బురి శ్రీనివాస్ గౌడ్ పలువురు అర్చకులు దేవస్థానం సిబ్బంది రాజకీయ నాయకులు మిత్రులు హర్షం వ్యక్తం చేశారు.



బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని ఏనుగల్ గ్రామానికి చెందిన ఎస్కే యాకూబ్ మియా ఆదివారం రాత్రి అనా రోగ్యం కారణంగా మరణించగా సోమవారం కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గం సీనియర్ నాయకురాలు తొర్రి పద్మ యాదవ్ బాధిత కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆమె వెంట కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు తొర్రి కుమారస్వామి,నాయకులు కుమార్‌యాదవ్, దోని సంపత్ స్థానిక నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నాటుసారా రవాణా చేస్తున్న ఇద్దరిపై కేసు నమోదు

నవతెలంగాణ-చెన్నారావుపేట

అక్రమంగా నాటుసారాను రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ నరేష్‌రెడ్డి తెలిపారు. ఆదివారం రాత్రి నాటుసారా రవాణా చేస్తున్నారని వచ్చిన సమాచారం మేరకు వాహన తనిఖీలు నిర్వహించగా ఈర్య తండా నుండి చెన్నారావుపేటకు నాటుసారా రవాణా చేస్తున్న వాహనాన్ని, ముగ్ధంపురం గ్రామం నుండి పాత ముగ్ధంపురంకు నాటుసారా రవాణా చేస్తున్న మరొక



వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. తనిఖీలలో రెండు ద్విచక్ర వాహనాలను, 12 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకొని ఈర్య తండాకు చెందిన ధరంసోతు వెంకన్న, మగ్ధంపురంకు చెందిన ఇస్లావత్ భరత్‌లపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ దాడులలో ఎస్ఐలు శార్వాణి, రాజన్న, సిబ్బంది లింగేశ్వర్, వాజిద్, లింగస్వామి, స్వర్ణలత, నాగరాజు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు ఎంప్లాయ్ ఐడిని కేటాయించాలి

- ఏటీఓకు యూటీఎఫ్ నాయకుల వినతి

నవతెలంగాణ-కాశిబుగ్గ

వరంగల్ జిల్లాలో నూతనంగా డీఎస్సీ 2024 ద్వారా నియమితులైన ఉపాధ్యాయులకు ఎంప్లాయ్ ఐడిని కేటాయించి సకాలంలో వేతనాలు ఇవ్వాలని టిఎస్ యుటిఎఫ్ నాయకులు కోరారు. ఈమేరకు



సోమవారం వరంగల్ కలెక్టరేట్ కార్యాలయంలో ట్రెజరరీ శాఖలోని ఏటిఓ పరంజ్యోతిని యుటిఎఫ్ నాయకులు కలిసి వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో యుటీఎఫ్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుజన్‌ప్రసాదరావు, కార్యదర్శి శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

'పెద్ది'ని కలిసిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-చెన్నారావుపేట

నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిని సోమవారం మండలానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి ఇటీవల కంటి ఆపరేషన్ జరిగింది. దీంతో పెద్ది స్వగ్రామమైన నల్లబెల్లిలో తన స్వగృహానికి చెన్నారావుపేట మండల బీఆర్ఎస్ నాయకులు వెళ్లి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ రఫీ, చెన్నారావుపేట గ్రామ పార్టీ అధ్యక్షులు కందకట్ల సాంబయ్య,కిషోర్, మండల ఉపాధ్యక్షుడు కుసుమ నరేందర్, కొండవీటి ప్రదీప్, మండల యూత్ అధ్యక్షులు మూడు రమేష్, గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షుడు సర్మెట సాంబయ్య, మండల నాయకులు సాదు నర్సింగరావు కడగండ్ల యాకయ్య, బోడ రవి, గుగులోత్ రమేష్, పుట్టి భాస్కర్, నరిశెట్టి రాజు, మద్దినేని జాన్ కిష్టఫర్, కస్పరాజు, మంద చిన్ను, చింతల రాములు, వడ్లకొండ సందీప్ పాల్గొన్నారు.

ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-వర్ధన్నపేట

వర్ధన్నపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమ వారం సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మైస సురేష్



కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం సీఎం రేవంత్‌రెడ్డి చేసిన సేవలు ఎంతో హర్షనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సమ్మెట సుదీర్‌గౌడ్, తుమ్మల రవీందర్, మార్కెట్ డైరెక్టర్ లు కర్ర శ్రీలత -శ్రీనివాస్ రెడ్డి, బచ్చు గంగాదర్‌రావు, జిల్లా నాయకులు మహమ్మద్ అఫ్సర్, పట్టణ నాయకులు చిదిరాల కుమారస్వామి,సిలివేరు శ్రీధర్ యాదవ్, ఎండి అన్వర్ వికే ఎల్లగౌడ్, చీటూరి రాజు, బంగారి సదానందం, సమ్మెట రాంబాబు, బండి కుమార్, మక్సూద్, శివరాత్రి వెంకటనర్సు, మంజూరు అహ్మద్, షబ్బీర్ అహ్మద్, భూమా శ్రీకాంత్, ప్రశాంత్, సుధాకర్, హన్మకొండ సుధాకర్, నందిపాక భాస్కర్ పాల్గొన్నారు

కుక్కలను వదిలిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-పర్వతగిరి

హైదరాబాదులోని బంజారాహిల్స్ అరోరా అపార్ట్మెంట్లో సమగ్ర కుటుంబ సర్వే కొరకు వెళ్లిన ఎన్యుమరేటర్లపై కుక్కలను వదలడం అమానుషమని, ఆటవిక చర్యగా భావిస్తు న్నామ నినేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటి పర్వతగిరి ఇన్చార్జి గారే జయరాజ్ అన్నారు. వెంటనే స్పందించి ప్రభుత్వం కుక్కలను వదిలిన వ్యక్తి పై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని జయరాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

వికారాబాద్ కలెక్టర్‌పై దాడి అప్రజాస్వామికం

నవతెలంగాణ-వరంగల్

విధి నిర్వహణలో ఉన్న వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్ ఐఏఎస్‌ని కొంతమంది రైతుల పేరు మీద జరిపిన దాడికి, కొడంగల్ డెవలప్మెంట్ అథారిటీ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి మీద జరిగిన దాడిని తెలంగాణ ఎన్జీవోల సంఘం తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ ఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షులు గజ్జల రామ్ కిషన్, గాజ వేణుగోపాల్, కోశాధికారి పాలకుర్తి సదానందం, అసోసియేట్ అధ్యక్షులు హేమానాయక్ దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

పర్వతగిరి : విధి నిర్వహణలో ఉన్న వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్‌పై జరిగిన దాడి అప్రజాస్వామికం అని పంచాయతీ కార్యదర్శుల ఫోరం వరంగల్ జిల్లా అధ్యక్షులు గుగులోతు యాకూబ్ నాయక్ తీవ్రంగా ఖండించారు. మండల కేంద్రంలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. కొంతమంది రైతుల పేరు మీద జరిపిన దాడికి మరియు కొడంగల్ డెవలప్మెంట్ అథారిటీ ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డి మీద జరిగిన దాడిని పంచాయతీ కార్యదర్శుల ఫోరమ్ తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.

యాదగిరి ఆచార్యుల సంతాప సభ

నవతెలంగాణ-కాశిబుగ్గ

రైతాంగ శ్రేయస్సు కోసం నిత్యం పరితపించే మేధావి, రిటైర్డ్ ప్రొఫెసర్ మరింగంటి యాదగిరి ఆచార్యుల మరణం రైతాంగ ఉద్యమాలకు తీరనిలోటని రైతు సంఘం నాయకులు అన్నారు. సోమవారం నగరంలోని అండర్ బ్రిడ్జి వద్ద గల ఓంకార్ భవన్ లో ఏఐకేఎఫ్, ఏఐకేఎంఎస్ సంఘాల ఆధ్వర్యంలో యాదగిరి సంతాప సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ ఏఐకేఎంఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు రాచర్ల బాలరాజు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు నర్ర ప్రతాప్, వెంకన్న, జగదీశ్వర్, నగేష్, కష్ణ, గణేష్, రాజు పాల్గొన్నారు.

ఆటోల్లో మద్యం అమ్మకాలు

పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు

ఎమ్మార్పీ కంటే ఎక్కువ వసూళ్లు

నవతెలంగాణ-పర్వతగిరి



వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని వైన్ షాపుల యజమానులు ఆర్డర్లపై గ్రామాలలోని బెల్ట్ షాపులకు ఎమ్మార్పీ కంటే ఎక్కువ వసూలు చేసుకుంటూ మద్యం సరఫరా చేస్తున్నారు. మండలంలో మొత్తం ఆరు మద్యం షాపులు ఉండగా... చుట్టుపక్కల గ్రామాలు, తండాలకు ఆర్డర్లపై ఆటోలలో ప్రైవేటు వ్యక్తులను ఏర్పాటు చేసుకొని మద్యం సరఫరా చేస్తున్నారు. మండలం లోని చింత నెక్కొండ కు చెందిన వైన్ షాప్ యజమానులు చౌటపల్లిలో వివిధ షాపులకు ఆర్డర్లపై ఆటోలో మద్యాన్ని సరఫరా చేస్తున్నారు. స్థానిక ఎక్సైజ్ అధికారులు ఇంత జరుగుతున్న మామూళ్ల మత్తులో పడి షాపు యజమానులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఎక్సైజ్ డిటిఫ్, ఎస్‌టిఎఫ్ ప్రత్యేక తనిఖీ బృందాలు షాపులపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ముంపు బాధిత రైతులకు న్యాయం చేయాలి

వరంగల్ కలెక్టర్‌కు వినతిపత్రం

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలోని పెద్ద చెరువు రిజర్వాయర్ మరియు పోలకమ్మ చెరువు మధ్యలో ఉన్న 100 ఎకరాల పట్టా భూములు కలిగి ఉండి వరదనీరుతో నష్టపోతున్న రైతులు సోమవారం వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదాదేవికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడేండ్లుగా తమ భూముల్లో పంటలు సాగు చేయలేకపోతున్నామని తెలిపారు. పర్వతగిరి పెద్ద చెరువు రిజర్వాయర్ తూములు సరిగ్గా నిర్మించకపోవడం వల్ల వృథాగా పెద్ద చెరువు నీళ్ల వల్ల మా పంట పొలాలు ముంపుకు గురవుతున్నా యన్నాయని ఆరోపించారు. వెంటనే సమస్యను పరిష్కరించాలని కోరారు.

ముంపు బాధిత రైతుల సమస్యలు-పరిష్కారాలు

పెద్ద చెరువు రిజర్వాయర్ తూములు (షటర్లు) సరిగ్గా నిర్మించాలని, పోలకమ్మ చెరువుకు ఉన్న రెండు తూములను నీరు విడుదల అయ్యేలా మరమ్మతులు చేయించాలని కోరారు. పోలకమ్మ చెరువు చిన్న మత్తడికి పూర్వం ఎస్సీ కాలనీ పక్కనే ఉన్న బుంగను పునర్నిర్మించాలని చెప్పారు. ఇష్టానుసారంగా పెద్ద చెరువు నీటిని చేపల వేటకు



విడుదల చేస్తున్న మత్స్యకారులపై చర్యలు తీసుకొని మరలా పునరావృతం కాకుండా చూడాలని కలెక్టర్ దృష్టికి తీసుకు వెళారు. పూర్వం ఉన్న పెద్ద చెరువు రిజర్వాయర్ నుండి పోలకమ్మ చెరువు వరకు ఉన్న పంటలకు నీటి వసతి కల్పించి కాలువను సీసీతో పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు సింగారపు రమేష్, చిన్నపెల్లి దేవేందర్, బొట్ల కనకరాజు, ఆర్షం యుగంధర్, సంకినేని పూలమ్మ, బోట్ల వెంకన్న, కాసర్ల ప్రభాకర్, బొట్ల రమేష్, ఆర్షం యాకయ్య, బొట్ల పుష్పమ్మ, బొట్ల పూల, లింగారపు ఉప్పలమ్మ, నరసింహులు, యాకయ్య, సుమన్ పాల్గొన్నారు.

వరంగల్ : కస్తూర్బాగాంధీ విద్యాలయంలో నూతన టీచర్లను, నాన్ టీచింగ్ సిబ్బందిని నియమించాలని ఏబీఎస్ఎఫ్, బీఎస్ఎఫ్, టీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టర్‌కి వినతిపత్రం



అందజేశారు.అనంతరం ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్, బీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కాడపాక రాజేందర్ మాట్లాడుతూ వరంగల్ జిల్లాలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయులను, నాన్ టీచింగ్ సిబ్బంది లేకపోవడం వలన కస్తూరిబా గాంధీ విద్యాలయంలో చదువుతున్న విద్యార్థులకు సకాలంలో సిలబస్ పూర్తి కావట్లేదు అన్నారు. అందువలన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తరగతి గదులు పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడంతో విద్యార్థులు అనారోగ్యనికి గురవుతున్న పరిస్థితి నెలకొందన్నారు. కలెక్టర్ తక్షణమే స్పందించి జిల్లా పరిధిలోని ఉన్న నూతన ఉపాధ్యా యులతో పాటు నాన్ టీచింగ్ సిబ్బందిని ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్ఎఫ్ నాయకులు ప్రశాంత్, రఘు, శ్రవణ్, ప్రమోద్, వినయ్ పాల్గొన్నారు.

శానిటేషన్ సమస్యలను త్వరగా పరిష్కరించాలి

బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే

నవతెలంగాణ-వరంగల్

శానిటేషన్ సమస్యల పరిష్కారంపై శ్రద్ధ వహించాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని వివిధ సంబంధ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన దరఖాస్తులను స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అంద జేశారు.అనంతరం టౌన్ ప్లానింగ్ శానిటేషన్ విభాగాల పనితీరుపై నిర్వహించిన రివ్యూ సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిశీలన నత్తనడకన సాగుతుందని అసంతృప్తి వ్యక్తం చేసిన కమిషనర్ ఇప్పటి వరకు పరిశీలించిన దరఖాస్తుల వివరాలను టిపిఎస్‌ల వారిగా సమీక్షించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, సీ ఎంహెచ్ఓ




డాక్టర్ రాజారెడ్డి, హెచ్ఓ రమేష్, బయలజిస్ట్ మాధవ రెడ్డి,డీఎఫ్ఓ శంకర్ లింగం, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర కుటుంబ సర్వేలో 21రకాల వైకాల్యలకు చోటు ఎక్కడ?

సర్వే పత్రాన్ని మార్చాలని దివ్యాంగుల ఫోరం డిమాండ్


నవతెలంగాణ-వరంగల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేలో 21రకాల వికలాంగుల వివరాలు నమోదు చేయాలని నవతెలంగాణ దివ్యాంగుల ఫోరం రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తుంది. సోమవారం మెయిల్, వాట్సాప్ ద్వారా వికలాంగుల సంక్షేమ శాఖ డైరెక్టర్ బి శైలజకు వినతిపత్రం పంపారు. కుటుంబ యజమాని, కుటుంబ సభ్యుల వ్యక్తిగత వివరాలు సేకరించ డానికి పార్ట్-1 ఫారంలో 13వ నెంబర్ కాలమ్‌లో దివ్యంగులా అని అడిగారు. 2016వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం 21రకాల వైకాల్యలను గుర్తించింది. సర్వే పత్రంలోని



కలామ్ 13లో కోడ్ నింపడానికి షెడ్యూల్ నింపడానికి సూచనలు పేరుతో ప్రత్యేకంగా హ్యాండ్ బుక్ ఇచ్చారు. హ్యాండ్ బుక్‌లో మిగతా వివరాలు సమగ్రంగా ఉన్నప్పటికీ వికలాంగుల వివరాలు మాత్రం సమగ్రంగా లేవు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టత్మకంగా చేపట్టిన సర్వేలో 21రకాల వికలాంగులను విస్మ రించడం దురదష్టకారం.రాష్ట్ర ప్రభుత్వమే వికలాంగుల పట్ల వివక్షత చూపడాన్ని

సర్వే పత్రాన్ని మార్చాలి : నవతెలంగాణ దివ్యాంగుల సంఘం నాయకులు ఎండీ అజీమ్



సమగ్ర కుటుంబ సర్వే దరఖాస్తు ఫారంలో దివ్యాంగులకు సంబం ధించిన వైకల్యాలకు చోటును కేటాయించ లేదు. వికలాంగుల పట్ల వివక్షత తప్ప మరొకటి కాదు. 21రకాల వైకల్యాలకు వెంటనే కోడ్‌లను కేటాయించి సర్వే కొనసాగించాలి.

తీవ్రంగా ఖండిస్తున్నాం. సర్వేలో 21రకాల వికలాంగుల వివరాలు సేకరించడానికి ప్రతి వైకల్యానికి ఒక్క కోడ్ ఉండాల్సిన అవసరం ఉంది. 21రకాల వైకాల్యలకు వెంటనే కోడ్ లు కేటాయించి సర్వే కొనసాగించాలని కోరారుతున్నారు.

పద్మశాలి పరపతి సంఘం కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-కాశిబుగ్గ

కాశిబుగ్గ పద్మానగర్ మార్కండేయ భవన్‌లో సోమవారం డాక్టర్ గోనె జగదీశ్వర్ అధ్యక్షతన పద్మశాలీ పరపతి సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షునిగా డాక్టర్ మామిడి ఈశ్వరయ్య, కార్యనిర్వాహక అధ్యక్షునిగా కుసుమ సారంగపాణి, ప్రధాన కార్యదర్శిగా దూడం అనిల్ కోశాధికారిగా వడ్డేపల్లి శ్రీనివాస్, గడ్డం రమేష్ గౌరవ అధ్యక్షునిగా గుండేటి నరేంద్ర కుమార్



సహాయ కార్యదర్శిగా పిట్టల శివకృష్ణ ఆర్గనైజర్లుగా సాంబయ్య సారంగం, శ్రావణ్, శ్రీకాంత్ కార్యవర్గ సభ్యులుగా సదానందం, ఉపేందర్, హరికష్ణ, భాస్కర్, సతీష్, భాస్కర్, ఆదిత్య, నగేష్ లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ములక సురేష్, గంజి సాంబయ్య, పిట్టల ఉపేందర్, రఘుపతి, అశోక్ కుమార్, కూరపాటి మోహన్, తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు చెట్లు తొలగింపు

నవతెలంగాణ-వర్ధన్నపేట

రోడ్డు కిరువైపులా పలు గ్రామాల్లో చెట్లు ఉండడంతో మూల మలుపుల వద్ద రోడ్డు ప్రమాదాలు విపరీతంగా జరుగుతున్నాయని ప్రమాదాల నివారణ కోసం పోలీసు అధికారులు స్పందించారు. ఏపుగా పెరిగిన చెట్లను తొలగించి ప్రమాదాల నివారణకు రహదారుల చెట్లను జెసిపి ద్వారా కొట్టించి వేశారు.



వర్ధన్నపేట పట్టణ కేంద్రం నుంచి కొత్తపెల్లి లాబర్తి వెళ్ళు రహదారి కి ఇరువైపులా చెట్లు మూలమలుపుల వద్ద ఉండడంతో పలు ప్రమాదాలు చోట్ చేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో వర్ధన్నపేట సీఐ శ్రీనివాస్ రావు ఎస్సైలు చందర్, రాజు పోలీసు సిబ్బంది జెసిపి ద్వారా చెట్లను తొలగించారు ఈ సందర్భంగా సిఐ కే. శ్రీనివాసరావు మాట్లాడుతూ వాహనదారులు నిదానంగా వాహనాలు నడపాలని తప్పనిసరిగా హెల్మెట్ ధరించి రూల్స్ పాటించాలన్నారు.

ఉపాధ్యాయులకు ఇంటిఇంటి సర్వేపై శిక్షణ

నవతెలంగాణ-వర్ధన్నపేట

వర్ధన్నపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ఉపాధ్యాయులకు పంచాయతీ కార్యదర్శులకు ఇంటింటి సర్వే పై శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమంలో వర్ధన్నపేట ఎంపీడీవో వెంకట రమణ మాట్లాడుతూ 6 నుంచి ప్రతి కుటుంబంలో నిర్వహించే సర్వేపట్ల పూర్తి అవగాహనతో ఎలాంటి లోపాలు లేకుండా పూర్తి చేయాలన్నారు. ప్రైమరీ పాఠశాలకు చెందిన



ఉపాధ్యాయులచే నిర్వహించే సర్వేలో మొత్తం 56 అంశాలు ఉంటాయని, ఎస్సీ, ఎస్టీ, బిసి, ఓసి సామాజిక వర్గాలతో పాటు సాంప్రదాయ కులవృత్తుల వివరాలు అనేక అంశాలు ఉంటాయని తెలిపారు. సర్వే వివరాలను ఎప్పటికప్పుడు తనిఖీ చేసేందుకు మండల నోడల్ అధికారి, పలువురు పనితీరు పరిశీలిస్తారన్నారు. సర్వే నిర్దిష్టంగా ఉండే విధంగా చూడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు, వర్ధన్నపేట మండల ఎంపిఓ ధనలక్ష్మి, పలు గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఉపాధ్యాయులు, ఎన్యుమరేటర్‌లు పలువురు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించాలి

నవతెలంగాణ-నెక్కొండ

ప్రభుత్వం రైతులకు మద్దతు ధర కల్పించేందుకు ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యం విక్రయించి మద్దతు ధరను పొందాలని టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి అన్నారు. నెక్కొండ మండలం సూరిపెల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గంట దామోదర్‌రెడ్డి, నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డితో కలిసి వరి



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ నరేష్‌రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ బరుగు విజయ, కాంగ్రెస్ మండల అధ్యక్షులు బక్కి అశోక్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్‌రెడ్డి, సొసైటీ డైరెక్టర్‌లు తదితరులు పాల్గొన్నారు.

బాధితురాలికి పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని గుగులోతు తండాకు చెందిన కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బానోత్ చందూ తల్లి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ వరంగల్ ఎంజీఎం హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న క్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్‌నాయక్ హాస్పిటల్‌కి వెళ్లి ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని వారికి మనో ధైర్యం కల్పించారు.ార్యక్రమంలో ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు భాస్కర్‌నాయక్ పాల్గొన్నారు.



కస్తూర్బా పాఠశాలలో వైద్య శిబిరం

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో ఉచిత వైద్య శిబిరాన్ని సోమవారం జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య శాఖ అధికారుల ఆదేశాల మేరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. చలికాలంలో విద్యార్థులు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిహెచ్ఓ భద్రయ్య, కస్తూర్బా స్పెషల్ ఆఫీసర్ మెట్టుపల్లి జ్యోతి, సూపర్ వైజర్ రామేల్, హెల్త్ అసిస్టెంట్ సురేందర్, ఏఎన్ఎంలు రాణి, సుమలత, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



సకాలంలో సర్వే పూర్తి చేయాలి

నవతెలంగాణ-పర్వతగిరి

కుటుంబ సమగ్ర సర్వే ను సంబంధిత ఎన్యుమరేటర్లు సకాలంలో పూర్తి చేయాలని ఎంపీడీఓ మాలోత్ శంకర్ నాయక్ ఆదేశాలు జారీ చేశారు.మండలంలోని దౌలత్ నగర్ మరియు సి కె తండా గ్రామంలో సోమవారం జరుగుతున్న సమగ్ర సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ, కులగణన సర్వేను ఆయన పరిశీలించారు.సర్వే జరుగుతున్న తీరును పరిశీలించి ఎన్యుమరేటర్లకు తగు సూచనలు చేశారు.కార్యక్రమంలో ఎంపీఓ పాక శ్రీనివాస్, ఆయా గ్రామాల ఎన్యూమరేటర్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

గోడౌన్‌లో చోరీ చేసిన నిందితుల అరెస్ట్

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఏనుమాముల పోలీస్ స్టేషన్ పరిధిలో సానిటరీ షాపులో దొంగతనానికి పాల్పడిన ఇద్దరు నిందితులను సోమవారం పోలీసులు అరెస్టు చేశారు. ఏనుమాముల సీఐ రాఘవేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. వంద ఫీట్ల రోడ్డులోని పుష్ప రాజ్ కన్వెన్షన్ హాల్ సమీపంలోని శ్రీవైష్ణవి ట్రేడర్స్ సానిటరీ షాపులో గత నెల16న అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని దొంగలు తాళాలు పగలగొట్టి షాప్‌లోని రూ.లక్షా50వేల విలువగల ప్లంబింగ్ సామాన్లు దొంగలించారు. షాప్ యజమాని యెలుగం సతీష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. సోమవారం దొంగతనం చేసిన నేరస్తులు కాశిబుగ్గ ప్రాంతానికి చెందిన పల్లకొండ ఉపేందర్, కటకం ప్రణయ్‌లను బాలాజీనగర్ జంక్షన్ వద్ద పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. నిందితుల వద్ద నుండి చోరీ చేసిన సొత్తును రికవరీ చేసినట్లు సిఐ తెలిపారు. కాగా కేసును చేదించడంలో అత్యంత ప్రతిభ కనబరిచిన ఏనుమాముల ఎస్సై పోగుల శ్రీకాంత్, క్రైమ్ కానిస్టేబుల్ విజయ్, సిబ్బందిని సీఐ రాఘవేందర్ అభినందించారు.

మహిళను ఢీ కొట్టిన ఆటో

నవతెలంగాణ-వర్ధన్నపేట

మండలంలోని ఇల్లంద రామోజీ కుమార్ గూడెం తండ క్రాస్ వద్ద సోమవారం ఖమ్మం-వరంగల్ ప్రధాన రహదారిపై వెళుతున్న మహిళను వరంగల్ నుంచి వర్ధన్నపేట వైపు వెళ్తున్న ఆటోఢీ కొట్టింది. రామోజీ కుమ్మరిగూడెం గూడెంకు చెందిన నాంపల్లి యాదమ్మ (45) వ్యవసాయ పనులకు వెళ్లి,ఇల్లంద నుంచి కుమ్మరిగూడెం వెళుతుండగా క్రాస్ రోడ్డు వద్ద ఆటో ఢీ కొట్టినట్లు స్థానికులు తెలిపారు. తీవ్ర గాయాలతో ఉన్న యాదమ్మను చికిత్స నిమిత్తం 108 సమాచారం అందించడంతో వరంగల్ ఆసుపత్రికి తరలించారు సంఘటన వివరాలు తెలుసుకుని పరారైన ఆటో ఆచూకీ కోసం పోలీసులు విచారణ చేపట్టినట్లు ఎస్సై చందర్ తెలిపారు.



సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-చెన్నారావుపేట

సీఎంఆర్ఫ్ చెక్కులను చెన్నారావుపేట గ్రామ కాంగ్రెస్ నాయకులు సోమవారం పంపిణీ చేశారు. మండల కేంద్రానికి చెందిన మంద వీరలక్ష్మీ, గట్ల కుమారస్వామిలు అనారోగ్యానికి గురై ప్రైవేటు హాస్పిటల్‌లో చికిత్స తీసుకున్నారు. ఈ సందర్భంగా వారి కుటుంబాలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా చెక్కులు రూ.44వేల500లు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో మండల అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్ ఆదేశాల మేరకు గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు తాళ్లపెల్లి నర్సయ్యగౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు బాధిత కుటుంబాలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు నన్నెబోయిన రమేష్ యాదవ్, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు కందిక ప్రవీణ్‌కుమార్, ధోని కమలమ్మ, చెవ్వ వెంకటేశ్వర్లు, కోల విజయ్, మంద రమేష్, తదితరులు పాల్గొన్నారు.

హమాలీ సంఘం మండల అధ్యక్షుడిగా భీమయ్య



నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల నాగులమ్మ హమాలీ సంఘం నూతన అధ్యక్షునిగా ఎడ్లపల్లి గ్రామానికి చెందిన రౌతు భీమయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం మండలంలోని నాగులమ్మ దేవాలయం ఆవరణలో మండలంలోని అన్ని గ్రామాల హమాలీలు కలిసి ఈ ఎన్నిక నిర్వహించారు. ఉపాధ్యక్షునిగా గుగులోతు బలరాంనాయక్, ప్రధాన కార్యదర్శిగా వేల్పుల మల్లయ్య, సహాయ కార్యదర్శిగా గుంటి రమేష్, కోశాధికారిగా గుంటుకు సమ్మయ్య, కార్యవర్గ సభ్యులుగా గొట్టం శ్రీనివాస్, బుర్ర సతీష్ ఎన్నికయ్యారు. ఈనెల 17 కొయ్యూరులో హమాలీ సమస్యలపై జరిగే జ సమావేశానికి మండల హమాలీలు అందరూ హాజరై విజయవంతం చేయాలని ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు భీమయ్య కోరారు.

జాతీయ స్థాయి గుర్తింపు పొందాలి : ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

సవిద్యార్థులు జాతీయ స్థాయి గుర్తింపు పొందాలని ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణరావు అన్నారు. సోమవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అల్పసం ఖ్యాకుల పాఠశాలుఖ అత్యంత వైభవంగా భారత తొలి విద్యా శాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జ యంతి వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిధిగా ఎమ్మె ల్యే పాల్గొని మాట్లాడారు.



ప్రభుత్వం విద్యా ర్థుల కోసం నిధులను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. విద్యార్థులకు ప్రస్తుత పాఠశాల భవనం సరిపోనందున చొరవ తీసుకొని పాత కలెక్టరేట్ బిల్డింగ్ మైనార్టీ పాఠశాలకు కళాశాలకు మంజూరు చేయించామన్నారు. అదనపు తరగతి గదుల కోసం రూ.80 లక్షలు వెచ్చించి నూతన తరగతుల నిర్మా ణాన్ని కొనసాగిస్తున్నామని అన్నారు. భవిష్యత్తులో విద్యార్థులకు ఎటువంటి వసతులు లేకున్నా తమ ద ష్టికి తీసుకొస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆంధ్ర రవి మాట్లాడారు. రాబోయే పదవ తరగతి ఫలితాల్లో మైనారిటీ పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి ప్రథమ ర్యాంకులను పొందేలా కష్టపడి చద వాలని సూచించారు. పాఠశాల కోఆర్డినేటర్ రషీద్ ఖాన్ చక్కటి ప్రణాళికతో విద్యార్థులను సంసిద్ధం చేయాలని తెలిపారు. భూపాలపల్లి జిల్లా మైనారిటీ పెద్దలు తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొని విద్యార్థులను అభినందించారు.

గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం



నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

మండలంలోని కొరికిషాల, మొగుళ్ళ పల్లి గ్రామాలలో పశు గణాభివ ద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత గరకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించారు. ఈ శిబి రంలో 150 పశువులకు గరకోశ వ్యాధులకు ఉచితంగా చికిత్స చేశారు. అనంతరం డాక్టర్ కుమారస్వామి అధ్యక్షతన నిర్వహించిన శిబిరంలో డిస్టిక్ వెటర్నరీ యాన్యువల్ హస్బెంటరీ ఆఫీసర్(డి వి ఏ హెహ ఓ) గర్భకోశ వ్యాధుల చికిత్స అవశ్యకతను రైతులకు వివ రించారు. కృత్రిమ గర్భాధారణ వల్ల మేలు జాతి దూడలు వృద్ధి చెం దుతాయన్నారు. గోపాలమిత్ర సేవలను రైతులు వినియోగించుకో వాలన్నారు. కిసాన్ క్రెడిట్ కార్ఢ్స్ ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకన్న (ఎడి) డాక్టర్ జి.రాకేష్ శర్మ(విఏఎస్), జెవిఓ వెంకటేష్, గోపాల్ మిత్ర సూపర్వైజర్ ప్రకాష్ రెడ్డి, గోపాల మిత్రులు శ్రీనివాస్, తిరుపతి, కుమార్, రాజేందర్ రైతు సోదరులు పాల్గొన్నారు.

ఎన్సీసీ విద్యార్థుల స్వచ్ఛభారత్



నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

మండలకేంద్రంలోని జడ్పిహెచ్ ఎస్ పాఠశాల ఎన్సిసి విద్యా ర్థులచే మన పాఠశాల మన స్వచ్ఛత అనే నినాదంతో పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయులు విజయపాల్ రెడ్డి, ఎన్సిసి అధి కారి గుండెల్లి రాజయ్య ఆధ్వర్యంలో సోమవారం స్వచ్ఛభారత్ కార్య క్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధానోపాధ్యాయులు మాట్లాడారు. మనతో పాటు మన పరి సరాలు కూడా పరిశుభ్రంగా ఉండాన్నారు. పర్యావరణాన్ని కాపా డాల్సిన బాధ్యత మనందరిదన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు వెంకన్న, అనిల్‌కుమార్, సురేందర్, ప్రవీణ్, కుమార స్వామి, రాజు, కళ్యాణి, లలిత, పద్మ, విజయ భాస్కర్, చందర్, స్పందన ఎన్సిసి విద్యార్థులు పాల్గొన్నారు.

అనుమతులు లేకుండా ఇటుక బట్టీల ఏర్పాటుపై చర్యలు తీసుకోవాలి

తాహసీల్దార్‌కు ధర్మ సమాజ్ పార్టీ వినతి



నవతెలంగాణ-గణపురం

గణపురం మండలంలోని గాంధీనగర్, ఘనపురం,చెల్పూర్ గ్రామాలలో నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న ఇటుక బట్టీలపై చర్యలు తీసుకోవాలని ధర్మసమాజ్ పార్టీ నాయకులు కోరారు. స్థానిక తహసీల్దార్ సత్యనారాయణ స్వామి కి సోమవారం వినతిపత్రం అందచేశారు. ఇటుక బట్టి నిర్వహణకు భూగర్భగ నులు, రెవెన్యూ, నీటిపారుదల, పంచాయితీరాజ్, అటవీ కాలుష్య నియంత్రణ మండలి, విద్యుత్‌శాఖ నుంచి అనుమతులు తప్ప కుండా తీసుకోవాలన్నారు. ఇటుక బట్టీలు నిర్వహించాలంటే ముందుగా మైనింగ్ నుండి ట్రిక్లిన్ సర్టిఫికెట్, తీసుకొని వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా తాసిల్దార్ నుంచి అనుమతి తీసుకోవాలన్నారు. అలాగే నాలా వచ్చిన తర్వాత బట్టీలు కొన సాగాలన్నారు. కానీ, ఇటుక బట్టీల నిర్వాహకులు ఇవేమీ పట్టించు కోకుండా ధనార్జనే ధ్యేయంగా ఇటుక బట్టీలు నిర్వహిస్తున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఎలాంటి అనుమతులు తీసుకో కపోవడం వల్ల ప్రభుత్వానికి సగటున ఏటా రూపాయలు 2 కోట్ల ఆదాయం నష్టం జరుగుతుందని అన్నారు. ప్రజలు నివసించే ప్రాంతాలకు 5 కిలోమీటర్ల దూరంలో ఇటుకలను తయారు చేయా లని నిబంధన ఉన్న, వ్యాపారులు తుంగలో తొక్కుతున్నారనని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణకు చెందిన వ్యాపారులు వ్య వసాయ భూమిని లీజుకు తీసుకొని ఈ వ్యాపారం కొనసాగిస్తు న్నారన్నారు. అధికారుల పర్యవేక్షణ లోపం ఉందన్నారు. వాల్టా చట్టాన్ని ఉల్లంఘించి చెరువులు, కుంటల నుంచి మట్టిని తరలిస్తూ ఇటుకల తయారీకి వినియోగిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న ఇటుక బట్టీలపై చర్యలు తీసుకోవాలని కోరారు. పార్టీ నాయకులు, మండల కన్వీనర్ కుర్రీ స్వామి నాధన్,జిల్లా ప్రధాన కార్య దర్శి కండె రవి, జిల్లా ఉపాదక్షులు కోగీల జితేందర్ , ఇంజపెల్లి విక్రమ్ , తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదల అభ్యున్నతికి కృషి చేయాలి : కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్

నవతెలంగాణ - ములుగు



మారుమూల వెనకబడిన ప్రాంతాల నిరు పేదల అభ్యున్నతికి అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలని, 2028 సంవత్సరం నాటికి ఆర్థిక ప్రగ తిలో భారత్ మూడో స్థానంలో ఉండే లక్ష్యంతో కేం ద్ర ప్రభుత్వం పనిచే స్తుందని కేంద్ర హెూం వ్యవ హారాలశాఖ సహాయ మంత్రి, బండి సంజయ్ కు మార్ అన్నారు. సోమవారం ములుగు జిల్లా పర్యట నలో భాగంగా ఆర్అండ్‌బీ గెస్ట్ హౌస్‌లో జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్, ఎస్పీ శబరిష్, ఐటీడీఏ పీఓ చిత్రమిశ్రా, డీఎఫ్ఓ రాహూల్ కిషన్ జాదవ్, అద నపు కలెక్టర్లు సీహెచ్ మహేందర్ జి, సంపత్‌రావు, ఆర్డీఓ ఎస్ వెంకటేష్ కలసి బండి సంజయ్‌కు పూల మొక్కలు అందజేసి సాదర స్వాగతం పలికారు. అ నంతరం పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. అక్కడ నుండి బయలు దేరి కలెక్టరేట్ సమా వేశ మందిరంలో సంపూర్ణత అభియాన్ కార్యక్రమంపై జిల్లా అధికారు లతో సమీక్ష సమావేశం నిర్వహిం చారు. జిల్లా కలెక్టర్ దివాకర ములుగు జిల్లా సమగ్ర అభివద్ధిపై పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ఇచ్చారు. జిల్లాలో కేంద్ర ప్రభుత్వం ద్వారా జరుగుతున్న అభి వృద్ధిని వివరించి సమ్మక్క సారక్క ట్రైబల్ యూని వర్సిటీ, రామప్ప గురించి వివరించారు.అనంతరం జిల్లాలో వెనుకబడిన మండలం కన్నాయిగూడెంలో నీతి సూచికలను జూలై నుంచి సెప్టెంబర్ వరకు జరిగిన సంపూర్ణత అభియన్ గురించి అధికా రులను మం త్రి అడిగి తెలుసుకున్నారు. 2018లో భారతదేశం ఆర్థిక ప్రగతిలో 11వ స్థా నంలో ఉండేదని ప్రస్తుతం ఐదవ స్థానానికి చేరిందని, 2028 సంవత్సరానికి మూడవ స్థానానికి తీసుకు రావాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం పనిచే స్తుంద న్నారు. ఇందుకు నీతి ఆయోగ్ ద్వారా సంపూర్ణత అభి యాన్ కార్యక్ర మానికి చేపట్టినట్టు చెప్పారు. రాష్ట్రంలో 10 బ్లాక్‌లు ఎంచుకుంటే ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం అందులో ఉందన్నారు. నిర్దేశించిన లక్ష్యా న్ని చేరుకునే విధంగా అధికారులు కృషి చేయాలన్నారు. ములుగు ప్రాంతం మొదటి స్థా నంలో నిలిచేలా అధికారులు కృషి చేయాలని సూ చించారు. అనంతరం వెంకటాపూర్ మండలం లోనీ లింగాపూర్ గ్రామం నంది పహాడ్ గుత్తికో యగూడెంలో సీఎస్ఆర్ నిధులతో అభివృద్ధి చేసిన శుద్ధి తాగునీటి కోసం బోర్‌వెల్, వాటర్ ట్యాంక్, క మ్యూనిటీ టాయిలెట్లు, కమ్యూనిటీ షెడ్‌ను కేంద్ర హెూం వ్యవహారాలశాఖ పీఎస్ ఆంధ్ర వంశీ, జిల్లా కలెక్టర్ దివాకర, ఐటీడీఏ పీఓ చిత్ర మిశ్రాతో కలిసి పరిశీలించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రంను సందర్శించారు. విద్య, వైద్యం, వ్యవసాయం మహి ళా సంఘాల గురించి ఆరా తీశారు. అనంతరం జి ల్లా కలెక్టర్ దివాకర మాట్లాడుతూ జిల్లాలో మా తృ మరణాల రేట్, శిశు మరణాల రేటు తగ్గాయని అన్నారు. సమ్మక్క, సారలమ్మ యూనివర్సిటీ తర గతులు ప్రారంభం అయ్యా యని తెలిపారు. రా ష్ట్రంలో జిల్లాను అన్ని రంగాల్లో ముందు ఉంచేం దుకు అధికారులు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అనం తరం మంత్రి, పీఎస్‌లను కలెక్టర్ సత్కరించి ఆది వాసీ చిత్రపటాల జ్ఞాపికలు బహూకరించారు. జి ల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, సం బంధిత అధికారులు, తది తరులు పాల్గొన్నారు.



కలుపు మొక్కలకు కళ్లెం!

మెట్టపంటల్లో 'మల్చింగ్' తో మంచి ఫలితాలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

కాలానుగుణంగా వ్యవసాయం మారుతోంది. సంప్రదాయ పంటలను వీడకున్నా.. సాగులో మాత్రం ఆధునిక విధానాలపై రైతులు ఆసక్తి కనబరు స్తున్నారు. ఇందులో భాగంగా మెట్ట పంటల్లో కలుపు నివారణ కోసం మల్చింగ్ షీట్ల వినియోగం నానాటికీ పెరుగుతోంది. ఈ విధానంలో పెట్టుబడి తగ్గడంతో పాటు తెగుళ్ళ, పురుగుల బెడద పెద్దగా ఉండడం లేదని చెబుతున్నారు. అంతేకాక తేమ నిలిచి ఉండడంతో తక్కువ నీటితో పంట చేతికొస్తోంది. మల్చింగ్ విధానంపై అవగాహన పెరుగుతుండడంతో అవలంబిస్తున్న రైతుల సంఖ్య ఏటా పెరుగుతోంది. మెట్ట పంటల్లో మల్చింగ్ షీట్లు వేయడం వల్ల అనేక ఫలితాలు ఉంటాయని అధికారులు చెబుతు న్నారు. నీటి ఆదా నుంచి మొదలు చీడపీడల నిర్మూలన వరకు రైతులకు మేలు జరుగుతుంది. ప్లాస్టింగ్ మల్చింగ్తో కలుపును 80 శాతం వరకు తగ్గు తుండగా.. షీట్ కింద గడ్డి మొలిచినా సూర్యకిరణాలు నేరుగా పడకపోవ డంతో కిరణజన్య సంయోగక్రియ నిలిచిపోయి మొక్క షీట్ కిందే మగ్గిపోతుం ది. ఇక భూమిలో తేమ ఎక్కువ కాలంలో ఉంటున్న కారణంగా సాధారణ వినియోగంతో పోలిస్తే 50 శాతం వరకు ఆదా చేసుకోవచ్చు. భారీ వర్షాలు పడినా మొక్కలు నీరు పట్టిపోయి చనిపోవు. అలాగే, భూమి కోతకు గురికాకపోగా.. పంట దిగుబడి భారీగా పెరుగుతుందని చెబుతున్నారు. మిర్చి,ఆయిల్ పామ్ తోటల్లో మల్చింగ్ విధానంపై రైతులు ఆసక్తి చూపిస్తుండడంతో మల్చింగ్ షీట్ పరిచేందుకు కూలీలకు డిమాండ్ ఏర్పడింది. ఒక్కోసారి మల్చింగ్ షీట్ లభించడం లేదని తెలుస్తోంది. రైతుకు మొదటి దశలోనే ఖర్చు ఉండగా.. ఆతర్వాత అనేక లాభాలు ఉండడంతో చాలా మంది ముందుకొస్తున్నారు. ఎకరాకు మల్చింగ్ లేకుండా మిరపలో కలుపుతీత, అరక, మందు వేయడం వంటి పనులకు సుమారుగా రూ.60 వేలకు పైగా ఖర్చు అవుతుంది.ఈ ఖర్చులన్నీ గణనీయంగా తగ్గడమే కాక అరక దున్నే పని ఉండదు. మండలంలో సుమారు 2500 వేల ఎకరాల్లో మిర్చి,200 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేసినట్లు ఉద్యానశాఖ గణాంకాలు చెబుతున్నారు. ఇందులో సుమారు 20 ఎకరాల ఆయిల్ పామ్ తోటల్లో మల్చింగ్ విధానం అవలంబించారని అంచనా. మండలంలో తాడిచెర్ల, పెద్ద తూండ్ల,గాదంపల్లి, కిషన్ రావుపల్లి,దుబ్బపేట, అడ్వాలపల్లి,మల్లారం గ్రామాల్లో 1,500 ఎకరాల మిర్చి తోటల్లో రైతులు సొంత ఖర్చులతో మల్చింగ్ వేశారు.. అయితే, ప్రభుత్వం కేవలం 20 ఎకరాల పామాయిల్ మాత్రమే 50 శాతం సబ్సిడీపై మల్చింగ్ అందించింది. అలాకాకుండా ముందుకొచ్చే రైతులందరికీ సబ్సిడీ అమలుచేయాలని కోరుతున్నారు.

సబ్సిడీపై ఇస్తే ప్రయోజనం : మల్లయ్య రైతు

మిరప, కూరగాయల తోటల్లో మల్చింగ్ వేస్తున్నా. ఈ విధానంలో కూలీల సమస్య, పెట్టుబడి తగ్గి పంట ఎదుగుదల ఆశా జనకంగా ఉంటోంది. ఈ ఏడాది మిరప తోటలో మల్చింగ్ వేశా. ప్రభుత్వం సబ్సిడీ అమలుచేస్తే రైతులకు ప్రయోజనంగా ఉంటుంది.

ఆసక్తి చూపుతున్నారు

మహాదేవపూర్ డివిజన్ ఉద్యానవన అధికారి

గతంతో పోలిస్తే మల్చింగ్ విధానంపై రైతులకు ఆసక్తి పెరిగింది.తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోజనాలు ఉండడమే కాక కలుపు నివారణ,కూలీల సమస్య ఎదురు కాదు.నీరు ఆదా కావడంతోపాటు దిగుబడి పెరుగుతుంది. ఇలా అనేక కారణాలతో రైతులు ఆసక్తి చూపుతున్నారు. జిల్లాలో 100 హెక్టార్ల పామాయిల్ తోటలకు మాత్రమే సబ్సిడీలో మల్చింగ్ అందజేశాం.

ఉద్యోగాల కోసం నోటిఫికేషన్ జారీ

నవతెలంగాణ -ములుగు

ములుగు జిల్లా న్యాయసేవాధికా సంస్థలో స్టేనో, టైపిస్ట్(01), రికార్డు అసిస్టెంట్ (01) ఉద్యోగాల కోసం నోటిఫికేషన్ జారీ చేసినట్టు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్‌పర్సన్ సోమవారం ప్రకటనలో తెలిపారు. చివరి తేదీ ఈనెల 25న సాయంత్రం 5గంటల లోపు రిజిస్టర్ పోస్ట్, స్పీడ్ పోస్ట్ ద్వారా చైర్ పర్సన్ డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీ, ములుగు. డిస్ట్రిక్ట్ కోర్ట్ కాంప్లెక్స్ అడ్రస్‌కు దరఖాస్తు చేసు కోవాలని అన్నారు. పూర్తి వివరాల కోసం https:// mulugu.dcourts.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని తెలిపారు. విద్యార్హతలు డిగ్రీతో పాటు షార్ట్ హ్యాండ్ (హయ్యర్) నిమిషానికి 120 పదాల స్పీడ్ ఉండాలి, ఇంగ్లీష్ (హయ్యర్)నిమిషానికి 45 పదాలు టైప్ వచ్చి ఉండాలన్నారు. అలాగే మరో పోస్టుకు విద్యార్హతలు 10 వతరగతి పాస్ అయి ఉండాలని అన్నారు. ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.



మాజీ జెడ్పీటీసీ తిరుపతిరెడ్డి పరామర్శ

నవతెలంగాణ-టేకుమట్ల

టేకుమట్ల మండలం గర్మిళ్లపల్లి గ్రామ వాస్తవ్యులు మాజీ ఉపసర్పంచ్ పుప్పాల చంద్రయ్య అనారోగ్యంతో ఆదిత్య హాస్పటల్లో చికిత్స పొందుతున్నాడు. సోమవారం ఆయనను టేకుమట్ల మాజీ జెడ్పి టిసి పులి తిరుపతి రెడ్డి పరామర్శించి చంద్రయ్యకు మెరుగైన వైద్యం అందించాలని హాస్పిటల్ యాజమాన్యానికి చెప్పారు. వారి కుమారుడు పుప్పాల శ్రీను కుటుంబానికి అండగా ఉంటామని చెప్పారు. టేకుమట్ల మండలం రామకృష్ణాపూర్ (వి) గ్రామ మాజీ సర్పంచ్ అడగాని రా మారావు సోదరుడు అడగాని మాతథాజీ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు హన్మకొండలోని వారి నివాసంలో బాధిత కుటుంబ సభ్యుల ను పరామర్శించారు. రామారావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీనుబాబు ఆశీర్వచనాలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని నాచారం గ్రామపంచాయతీ పరిధిలోని మల్లయ్య పల్లిలో దండు నరేష్-స్నేహలత వివాహం సోమవారం ఘనంగా జరిగింది. ఐటి,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సోదరుడు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు హాజరై వధూవరులను ఆశీర్వ దించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షుడు దండు రమేష్, మండల అధ్యక్షుడు బడితేల రాజయ్య, చొప్పరి సదానందం, రాహుల్, తూటి దేవేందర్, ముత్తయ్య,బండి మల్లయ్య పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన సదస్సు

నవతెలంగాణం-మొగుళ్ళ పల్లి

మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్టిఐ ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఆర్టిఐ రాష్ట్ర ఆర్గనైజింగ్ కన్వీనర్ ఎస్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పౌరులు ప్రశ్నించే తత్వం పెంచుకోవాలని ప్రభుత్వ కార్యాలయాల్లో ఏసీపు ట్రాప్ లో పంచాయతీ కార్యదర్శిల నుండి తాసిల్దార్ లు, ఐఏఎస్ నుండి,ఐపీఎస్ అధికారులు ఏసీబీకి పట్టుబడిన అవినీతి అధికారులను వెంటనే బర్త్ రఫ్ చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్, ప్రభుత్వంలో సమాచార హక్కు చట్టం దరఖాస్తులు, వేలాది దరఖాస్తులు మిస్సింగ్ అయినట్లు ఆరోపించారు. సమాచార హక్కు చట్టాన్ని గత ప్రభుత్వం పదవ తరగ తిలో సహ చట్టం పాఠ్యాంశాన్ని తొలగించిందని అన్నారు. ఇప్పుడున్న ప్రభుత్వం పాఠ్యాంశాన్ని పొందుపరచాలని డిమాండ్ చేశారు. విద్యార్థు లకు చట్టాలపై అవగాహన ఉన్నప్పుడే ప్రశ్నించే తత్వం వస్తుందన్నారు జిల్లాలో హైపవర్ కమిటీలు, రాష్ట్ర సమాచార హక్కుచట్టం,రాష్ట్ర కమి షనర్లను, నియమించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఐ మహిళా విభా గం కో కన్వీనర్ సోమలక్ష్మి,జిల్లా కన్వీనర్ వెంకటేశ్వర్లు,స్వామిరెడ్డి, మహా త్మ జ్యోతిరావు పూలే ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, సహచట్టం జిల్లా కమిటీ సభ్యుడు మార్క శరత్‌బాబు, ఆర్టిఐ మండల కన్వీనర్ కమలా పురం విజేందర్, తిరుపతి రాజేష్, విక్రం,కిరణ్ కళాకారుల బృందం బుర్రసాగర్ తదితరులు పాల్గొన్నారు.



ప్రతిపాదనలు అందించాలి

కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్

నవతెలంగాణ-భూపాలపల్లి

అంగన్‌వాడీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు, నూతన భవ నాలు నిర్మాణానికి ప్రతిపాదనలు అందించాలని కేంద్ర హెూంశాఖ సహాయ మం త్రి బండి సంజయ్ తెలిపారు. సోమవారం జయశంకర్-భూపాలపల్లి జిల్లా ఐడీ ఓసీ కార్యాలయంలో ఆస్పిరేషన్ లక్ష్యాల సాధనపై విద్యా వైద్య, సంక్షేమ, వ్యవ సాయ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... భూపాలపల్లి జిల్లా అభివ ద్ధిలో అగ్రగామిగా నిలిచి దేశానికి రోల్ మోడల్‌గా ఉండాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ప్రజల అవస రాలపై నివేదికలు తనకు అందజేయాలని, కేంద్ర ప్రభుత్వం ద్వారా నిధుల మం జూరుకు కృషి చేస్తానని తెలిపారు. గర్భిణులు, చిన్నారులు, బాలింతల వివరాలను నమోదు చేస్తూ ఆరోగ్య పరిరక్షణ చర్యలు చేపట్టాలని చెప్పారు. జిల్లాలో ఆస్పిరేషన్ పారామీటర్లు 95శాతం పైగా నమోదులు చేస్తున్నారని అభినందిం చారు. చిన్నారులకు చిరుధా న్యాలతో కూడిన ఆహారాన్ని అందించేందుకు గణ పురం మండలం చెల్పూ ర్‌లో మిల్లెట్ కేంద్రం ఏర్పాటు చేయడం అభినంద నీయమని తెలిపారు. భూ సార పరీక్షలు నిర్వహిస్తూ భూమిని బట్టి పంటలు సాగు చేపట్టేందుకు అవ గాహన కార్యక్రమాలు చేపెట్టాలని తెలిపారు. మార్కె ట్‌లో డిమాండ్ ఉన్న పంటల సాగుకు రైతులకు అవగాహన కల్పించాలని తెలి పారు. గిరి వికాసం క్రింద 186 సర్వీసులు మంజూరు చేశామని అలాగే మరొక 136 సర్వీసులు మంజూరుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అన్ని పాఠ శాలలో మరుగుదొడ్లు, మంచినీరు, విద్యుత్ వంటి సదుపాయాలు ఉండేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మా ట్లా డుతూ... ఇండికేటర్లు నూరు శాతం సాధించేందుకు చర్యలు తీసుకుం టామని తెలిపారు. 30 ఏళ్ళ పైబడిన వాళ్లందరికీ మధుమేహ, బీపీ పరీక్షలు నిర్వహిస్తూ ఆరోగ్య పరిరక్షణ చర్యలు చేపడతున్నట్లు తెలిపారు. బీపీ, మధుమేహ పరీక్షలు నిర్వహిస్తూ వారిని ఫాలోఅప్ చేస్తూ వైద్య సేవ లు అందిస్తున్నామని తెలిపారు. అబా కార్డులు జనరేట్ చేస్తూ నిరంతర ప ర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, స్థానిక సం స్థల అదనపు కలెక్టర్ విజయ లక్ష్మి జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

టాస్ సప్లమెంటరీ పబ్లిక్ పరీక్షల

ఫలితాలు విడుదల

జిల్లా విద్యాశాఖ అధికారి ఎం రాజేందర్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

నవంబర్ 3 నుండి ఆదివారం వరకు వారం రోజులు తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వార నిర్వహించిన ఎస్ఎస్సి, ఇంటర్మీడియట్ (టాస్) సప్లిమెంటరీ పబ్లిక్ పరీక్షల ఫలితాలను విడుదల చేసి www.telanganaopenschool.orgవెబ్సైట్లో ఉంచినట్లు సోమ వారం జిల్లా విద్యాశాఖ అధికారి ఎం రాజేందర్ ఒక ప్రకటనలో తెలియ జేశారు. అభ్యర్థులు తమ ఫలితాలను www.telanganaopenschool.org నుంచి డౌన్లోడ్ చేసుకోవచ్చునని అన్నారు. ఉత్తీర్ణత/ ఫెయిల్ అయిన అభ్యర్థులకు ప్రింటెడ్ మెమోరాండం ఆఫ్ మార్కులను 25 రోజుల్లోగా సంబంధిత సంస్థలకు పంపిస్తారని అన్నారు. అభ్యర్థులు 14-11-2024 నుంచి తమ వెబ్ మెమోరాండం ఆఫ్ మార్కుల (పాస్/ఫెయిల్) కాపీని వెబ్సైట్ నుంచి పొందవచ్చు అన్నారు. మెమోల్లో ఏవైనా తేడాలుంటే సంబంధిత జిల్లా విద్యాశాఖాధికారి, ప్రధానోపాధ్యా యుడు, ప్రిన్సిపాల్, ఏఐ కోఆర్డినేటర్ ద్వారా 30-11-2024 లోగా తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ హైదరాబాద్ రాష్ట్ర కార్యాలయం దృ ష్టికి తీసుకురావాలన్నారు. దిద్దుబాట్ల కొరకు నిర్దేశిత తేదీ తరువాత ఎలాంటి ఉత్తర ప్రత్యుత్తరాలను అనుమతించరాదు. విలువైన జవాబు పత్రాల రీకౌంటింగ్, రీ వెరిఫికేషన్, ఫొటోకాపీల సరఫరాకు నిర్ణీత రుసుం www.telanganaopenschool.org లేదా 'మీ-సేవ' ద్వారా నిర్ణీత తేదీల్లో చెల్లించాలి. తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ హైదరాబాద్ రాష్ట్ర కార్యాలయంకు ప్రత్యేక దరఖాస్తు ఫారం పంపాల్సిన అవసరం లేదని జిల్లా విద్యాశాఖ అధికారి తెలియజేశారు.

నేడు మండల సదస్సు

ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలో నేడు మంగళవారం జరగబోయే ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి మండల సదస్సును విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ సోమవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఎస్సీ వర్గీకరణ జాప్యం చేస్తున్న రేవంత్ రెడ్డి పై మరో పోవటానికి సిద్ధం కావల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. వర్గీకరణ లేకుండా నియామకాలు చేపడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఎంఎస్పి మండల కన్వీనర్ టి దుర్గయ్య మాట్లాడుతూ వర్గీకరణ తక్షణమే చేపట్టకపోతే తాడోపేడో కాంగ్రెస్ తోని తేల్చుకుం టామని అన్నారు. నేడు మండల సదస్సుకు విచ్చేస్తున్న జిల్లా నాయకుల సదస్సులో మండల నాయకులందరూ గ్రామస్థాయి అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు అత్యధికంగా తరలి రావాలని పిలుపునిచ్చారు.

ఆహార నాణ్యత లోపంతోనే...

మంత్రి శ్రీధర్ బాబు పై అసత్య ఆరోపణలు సరికాదు

మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు భూపెల్లి రాజు

నవతెలంగాణ-మల్హర్‌రావు/కాటారం

కాటారం మండలం ధన్వాడ గ్రామంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్మికులు విద్యార్థులకి అందిస్తున్న ఆహా రంలో నాణ్యత లేకపోవడంతోనే ఈ సంవత్సరం విద్యార్థులు, తల్లి దండ్రుల నిర్ణయ మేరకు వారిని తొలగించి ఇతర మహిళా సంఘం గ్రూ ప్ సభ్యులను నియమించామని, మాలమహనాడు భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు భూపల్లి రాజు తెలిపారు. సోమవారం విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడారు. ఈ విషయాన్ని మంథని నియోజక వర్గంలో కొందరు నాయకులు రాజకీయం చేయడానికి ప్రయత్నిస్తున్నారు అన్నారు. మధ్యాహ్న భోజన కార్యక్రమం మొదలైనప్పటినుండి ధన్వాడ పాఠశాలలో ఇప్పటివరకు 15 మహిళా సంఘాల గ్రూపులకు చెందిన వారు సంవత్సరానికి కొందరు చొప్పున మధ్యాహ్న భోజన కార్మికులుగా పనిచేశారని అన్నారు. గత సంవత్సరం చేసినవాళ్ళు వారు ఏ మహిళ సంఘల గ్రూపులకు చెందినవారు కారు ఇతర గ్రూప్ సభ్యుల తరపున వీరు వంట చేసేవారన్నారు. రాష్ట్ర ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు,శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబుపై అసత్య ఆరోపణలు చేస్తూ కొందరు పబ్బం గడుపుకుంటున్నారని మండిపడ్డారు. సదరు మహిళతో పాటు వచ్చి సత్య, అసత్యాలు తెలుసుకోవాలని హితవు పలికారు.

102లో పైలట్ ఉద్యోగాలు..

108 ప్రోగ్రాం మేనేజర్ పాటి శివకుమార్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్/చిట్యాల

102 వాహనాల్లో పైలట్ (డ్రైవర్)ఉద్యోగ నియమకాలకు అసక్తిగల అభ్యర్థులు నేరుగా 13 న బుధవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటలవరకు భూపాలపల్లి వంద పడకల హాస్పిటల్ లోని ఫస్ట్ ఫ్లోర్ లో 108 కార్యాలయం నందు నేరుగా దరఖాస్తులు స్వీకరించ పడుతయని సోమవారం ఉమ్మడి వరంగల్ జిల్లాల 108 ప్రోగ్రాం మేనేజర్ పాటి శివకుమార్ భూపాలపల్లి జిల్లా మేనేజర్ మెరుగు నరేష్ ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుదారులు ఈఅర్హత్తు రెండు నుండి ముప్పై సంవత్సరాలలోపు వయస్సు మాత్రమే ఉండా లని అన్నారు. విద్యార్హతలు 10 వ తరగతి పాసై హెవీ ట్రాన్స్‌పోర్ట్ బ్యాడ్జి నెంబర్ కలిగి, మూడు సంవత్సరాల అనుభవం ఉన్నవారు అర్హులు అని,ఉద్యోగనియామకం అయిన తర్వాత తెలంగాణ రాష్ట్రంలోని ఏ జిల్లాలలోనైనా ఉద్యోగాలు చేయుటకు సంసిద్ధంగా ఉండాలి అని తెలిపారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-సుబేదారి



దివంగత అసిస్టెంట్ డైరెక్టర్ మాదాజి కుటుంబానికి తెలంగాణ వెటర్నరీ అసోసియేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యవర్గ సభ్యులు రూ.50వేల చెక్కును అందజేశారు. దివంగత అసిస్టెంట్ డైరెక్టర్ మాదాజి నవంబర్1న మరణించారు.ఈ సందర్భముగా తెలంగాణ వెటర్నరీ అసోసియేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎం. రాము, కోశాదికారి డాక్టర్ టి. బాలాజీ,వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ మురళీధరరావు, డాక్టర్ గోపాల్ రావు, రిటైర్డ్ వెటర్నరీ డాక్టర్స్ అసోసియేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ చంద్రమౌళి,రిటైర్డ్ జాయింట్ డైరెక్టర్లు డా సుభాష్ రెడ్డి, డా శంకర్ రెడ్డి, రిటైర్డ్ అసిస్టెంట్ డైరెక్టరు కష్ణమాచార్య, పి.వి. ఎస్.హెచ్. ఒ డాక్టర్ ప్రవీణ్ కూమార్, డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ సంపత్ రావు, వెటర్నరీ డాక్ట ర్లు డా. వెంకట్రాజు, డా తిరుపతి తదితరులు పాల్గొన్నారు. దివంగత అసిస్టెంట్ డైరెక్టర్ మోదాజి కుటులబ సభ్యులను పరామర్శించారు.

టీపీసీసీ అధ్యక్షుడిని కలిసిన విక్రం గౌడ్

నవతెలంగాణ-కొడకండ్ల



రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ లో భాగంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే బీసీ కులగనున చేపడతామని చెప్పి మాట తప్పకుండా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే బీసీ కులగణన ప్రారంభించినందుకు సోమవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బీసీ నాయకుడు బొమ్మ గాని విక్రమ్ గౌడ్ మర్యాదపూర్వకంగా ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సన్మానించారు.

ధర్మయుద్ధ మహాసభను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-శాయంపేట

డిసెంబరు 21న నిర్వహించనున్న మాదిగల ధర్మయుద్ధ మహాసభకు వేలాదిగా మాదిగలు తరలివచ్చి జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ తుడుం వెంకటేష్ పిలుపునిచ్చారు. మండలంలోని పత్తిపాక గ్రామంలో సోమవారం ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీని ఆయన ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పోతుగంటి సాంబరాజు, అధికార ప్రతినిధిగా రమేష్, ఉపాధ్యక్షులుగా తుడుం ప్రభాకర్, ప్రధాన కార్యదర్శిగా పెండెం కిరణ్, ప్రచార కార్యదర్శిగా సురేంద్ర, సహాయ కార్యదర్శిగా రవీందర్, సంయుక్త కార్యదర్శిగా హర్ష, మహేందర్, కార్యవర్గ సభ్యులుగా రాజు, శీను, సుభాష్, మహేందర్ లను ఎన్నుకున్నట్లు తెలిపారు.

బీఆర్.అంబేడ్కర్ విగ్రహం గద్దె నిర్మాణానికి విరాళం



నవతెలంగాణ-లింగాలగణపురం

మండల కేంద్రంలో ఉన్న అంబేద్కర్ విగ్రహం గద్దెను పునర్నిర్మాణం కోసం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై ఉన్న అభిమానం గౌరవంతో కాంగ్రెస్ పార్టీ సంస్కతిక సేన రాష్ట్ర కార్య దర్శి నేలపోగుల మాజీ ఎంపీటీసీ దళిత రత్న డాక్టర్ గుగ్గిల్ల నర్సయ్య రూ.5016లు పునర్నిర్మాణ కమిటీ సభ్యులకు సోమవారం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



మండలంలోని రామన్న గూడెం మాజీ సర్పంచ్ గున్నాల రామచంద్రయ్య అనారోగ్యంతో మరణించగా, పార్థివ దేహానికి పూలమాలలు వేసి సోమవారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీలు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మారు జోడు రాం బాబు, లింగాల జగదీష్ చందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్, మాజీ ఎంపీటీసీ గంగసాని అరవింద్ రెడ్డి, లోనే శ్రావణ్ కుమార్, మల్లేష్, గంగాపురం శ్రీధర్, వడ్లకొండ శివ ప్రసాద్, వాకిటి చంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ యాకూబ్ పాల్గొన్నారు.

నేడు నృసింహ ఆలయంలో కోటి దీపోత్సవం

నవతెలంగాణ-సుబేదారి



కార్తీకమాసాన్ని పురస్కరించుకుని నేడు మంగళవారం సాయంత్రం 4.30 గంటలకు శ్రీత్రివేదాద్రి సంతోషలక్ష్మీ నృసింహస్వామి దేవాలయంలో కోటి దీపోత్సవం కార్యక్రమం, స్వామివారి కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు 31వ డివిజన్ కార్పొరేటర్ మామిండ్ల రాజు తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ కోటి దీపోత్సవ కార్యక్రమం, స్వామివారి కళ్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిలు హాజరుకాను న్నారని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కార్పొరేటర్ కోరారు.

వికారాబాద్ ఘటనపై వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేయాలి

నవతెలంగాణ-సుబేదారి



వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్, ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి ,ఇతర అధికారులపై భౌతికంగా దాడి చేసి వాహనాలను ధ్వంసం చేసిన వారి పై తక్షణమే ఎఫ్ఐఆర్ నమోదు చేసి అరెస్ట్ చేసి తక్షణ చర్యలు తీసుకోవాలని తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ నాన్ గెజిటెడ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కొండమళ్ళ రవి,టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్, తెలంగాణ గెజిటెడ్ అధికా రుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉమ్మడి వరంగల్ జిల్లా కో-ఆర్డినేటర్ ఎన్నమనేని జగన్ మోహన్‌రావు , హన్మకొండ కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్ కుమార్, వరంగల్ జిల్లా అధ్యక్షులు దాసరి మురళీధర్ రెడ్డి, కార్యదర్శి ఫణి కుమార్‌లు అన్నారు. ఫార్మా కంపెనీ ఏర్పాటుపై రైతులతో చర్చించేందుకు స్వయంగా జిల్లా కలెక్టర్ వస్తె వారిపైనే దౌర్జన్యం జరిగితే మరి ఉద్యోగులకు ఎవరు దిక్కని వ్యాఖ్యానించారు. వచ్చిన అధికారులతో చర్చలు జరులకుండా భౌతిక దాడికి దిగడం విచారకరమన్నారు. ఇలాంటి సంఘటనలు ఎక్కడా మళ్ళీ పునరావతం కాకుండా ఖరిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు భూక్యా నరసింహ నాయక్, వరంగల్ జిల్లా అధ్యక్షులు భూక్యా కస్న నాయక్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు మరుపట్ల మల్లయ్య, జనగామ జిల్లా అధ్యక్షులు మట్టపెల్లి వెంకటేశ్వర్లు, మరియు తదితర కార్యవర్గ సభ్యులు ఉద్యోగులు పాల్గొన్నారు.

టీఎన్జీవోస్ ...

టీఎన్జీఓస్ నాయకులు కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేషన్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, కోశాధికారి పనికెల రాజేష్, కేంద్ర సంఘ నాయకులు శ్యాంసుందర్, కత్తి రమేష్, రాము నాయక్,సారంగపాణి, మోయిస్, లక్ష్మీప్రసాద్, సలీం, శ్రీనివాస్, రాజమౌళి, రాంప్రసాద్, సురేష్, రాజేష్ ఖన్నా, గోపికృష్ణ, రామాంజనేయులు, భరత్ తదితర టీఎన్జీవో నేతలు పత్రిక ముఖంగా నిరసనను పత్రికాముఖంగా తెలియజేశారు.

సోమేశ్వర ఆలయంలో అదనపు కలెక్టర్ పూజలు

నవతెలంగాణ-పాలకుర్తి



కార్తిక మాసాన్ని పురస్కరించుకొని సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ బి రోహిత్ సింగ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధికారులతో పాటు అర్చకులు సిబ్బంది రోహిత్ సింగ్ ను పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పి శ్రీనివాస్, ఆర్ ఐ రా కేష్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

కేజీకేఎస్ మండల ఉపాధ్యక్షుడిగా వేణుగౌడ్

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



కల్లుగీతా కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షుడిగా శివునిపల్లి గ్రామానికి చెందిన వంగ వేణుగౌడ్ ను నియమించినట్లు కెజికెఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నే వెంకటమల్లయ్య గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా వేణు విలేకరులతో మాట్లాడుతూ కల్లుగీత కార్మికుల సమస్యల సాధనకు కృషి చేస్తానని అన్నారు. రాష్ట్ర, జిల్లా కమిటీల పిలుపు మేరకు స్పందించి సంఘం బలోపే తంకు పాటుపాడతానని తలిపారు.

నాపై నమ్మకంతో అందించిన బాధ్యతతో గీతాకార్మికుల సమస్యల సాధనలో ముందు వరుసలో ఉంటానని అన్నారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు కెవి రమణ, జిల్లా అధ్యక్షుడు, కుర్ర ఉప్పలయ్య జిల్లా, మండల నాయకులకు కతజ్ఞతలు తెలిపారు.

రజక సంఘం జిల్లా కమిటీలోకి పాపయ్య

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండలం లోని గుమ్మడివెల్లి గ్రామానికి చెందిన పాశం పాపయ్య ను జనగామ జిల్లా కార్యవర్గ సభ్యులుగా నియమిస్తూ తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా అధ్యక్షులు ఏదునూరి నరేష్ వారికి నియామక పత్రం సోమవారం అందజేశారు.ఈసందర్భంగా నూతన సభ్యుడు మాట్లాడుతూ నాపై నమ్మకంతో అప్పజెప్పిన భాధ్యతలను జాతి అభివద్ధి కోసం ఎస్సీ రిజర్వేషన్ కోసం హక్కుల కోసం జిల్లా కమిటీ పిలుపు మేరకు పనిచేస్తానని అదేవిధంగా జిల్లా కమిటీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. జిల్లా కమిటీ తరపున కొత్తగా నియమితులైన వారికి అభినందనలు తెలిపారు.

ఏకముకి రుద్రాక్షతో సత్ప్రయోజనాలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



గత పది సంవత్సరాల నుండి వరంగల్ నగరంలో రుద్రాక్షలను విక్రయిస్తున్నామని ఓం శ్రీ నేపాల్ రుద్రాక్ష ఆర్గనైజేషన్ నిర్వాహకుడు దుర్గాప్రసాద్ తెలిపారు. సోమవారం హనుమకొండలోని హరిత కాకతీయ హొటల్లో ఏర్పాటు చేసిన రుద్రాక్ష ఎగ్జిబిషన్, ఫర్ సేల్ ను వేయి స్తంభాల ఆలయ ప్రధాన అర్చకుడు గంగు ఉపేంద్ర శర్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్తీక మాసం సోమవారం రుద్రాక్షను ధరించడం వల్ల ఎంతో పవిత్రత లభిస్తుందని దానివల్ల సత్ప్రయోజనాలు పొందవచ్చని ఆయన తెలిపారు. పంచముఖి రుద్రాక్ష అనేది శివుడికి ప్రీతికరమైనదని పంచముఖాలు కలిగిన శివుడికి ప్రతిబింబాన్ని కలిగి ఉండడం వలన ప్రజలు దీనిని ధరిస్తే ఆరోగ్యకరమైన జీవితాన్ని సుఖ సంతో షా లతో జీవించవచ్చని అన్నారు. దీనిలో భాగంగానే ఏకముఖి రుద్రాక్ష ప్రపం చంలోనే ముగ్గురు వ్యక్తులు దగ్గరే ఉందని అది నేపాల్ రాజు, తిక్కవరపు సుబ్బరామిరెడ్డి, దివంగత ప్రధాని ఇందిరా గాంధీ దగ్గర మాత్రమే ఉందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. సాధారణంగా దానివల్ల సత్ప్రయో జనాలు ఎన్నో కలిగింపజేస్తుందని రాజకీయ, విద్య, ఆర్థిక, ఇతర రంగాలలో అభివద్ధి చెందడానికి ఏకముఖి రుద్రాక్ష ఎంతో ఉపయోగపడుతుందన్నారు.

ఈ సందర్భంగా కార్తీక సోమవారం రోజు వరంగల్ నగరంలో రుద్రాక్ష ఎగ్జిబిషన్ ను ప్రారంభించడం నగర ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా గంగు ఉపేంద్ర శర్మ కోరారు. ఈ కార్యక్రమంలో రుద్రాక్ష నిర్వాహకురాలు పద్మలత పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ జరిగే వరకు నియామకాలు వద్దు

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉపేందర్ మాదిగ

నవతెలంగాణ-లింగాలఘనపురం

అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఎస్సీ వర్గీకరణ అమలులోకి తీసుకువచ్చిన తరువాతనే ఉద్యోగాలు భర్తీ చేయలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ డిమాండ్ చేశారు. సోమవారం చిల్పూర్ మండల కేంద్రంలోనీ స్థానిక శేషాద్రి ఫంక్షన్ హాల్ నందు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ అనుబంధ సంఘాల మండల నూతన కమిటిల ఎన్నిక సమీక్ష సమావేశం జరిగింది.ఈ సమావేశానికి నాయకులు నలిమెల నాగరాజు మాదిగ అధ్యక్షత వహించగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ "సుప్రీం కోర్టు తీర్పును అనుసరించి హర్యానా పంజాబ్ తమిళనాడు రాష్ట్రాలు ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తుంటే, దేశంలో నేనే వర్గీకరణను మొదట అమలు చేస్తానని అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన రేవంత్ రెడ్డి మాత్రం కమిటీలు, కమిషన్ల పేరుతో కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు, ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండా 11 వేల టీచర్ పోస్టులు భర్తీ చేసి మాదిగలకు ద్రోహం చేశాడని అన్నారు, ఎస్సి వర్గీకరణ ప్రకారమే ఉద్యోగాల భర్తీ ప్రక్రియ చేపట్టాలని అన్నారు.

టీపీటీఎఫ్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ మహబూబాబాద్ జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు.టీపీటీఎఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశం సంఘం జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు చుంచు శ్రీశైలం అధ్యక్షతన నిర్వహించారు. ఈసమావేశంలో ఎన్నికల అధికారిగా టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కడారి భోగేశ్వర్, ఎన్నికల పరిశీలికలుగా, సిద్ధోజు కవితలు హాజరై నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులుగా బలాష్టి రమేష్, ప్రధాన కార్యదర్శిగా పులిచింత విష్ణువర్ధన్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులుగా బొల్లం శ్రీనివాస్, మల్లెల సాంబయ్య, తండా ప్రభాకర్, జి.అనిత, చీకటి వెంకట్రాంనర్సయ్య, చీకటి ఉపేందర్, కార్యదర్శులుగా వై.సాయిబాబు, రాచకొండ ఉపేందర్, సంగ శ్రీనివాస్, టి.రవీందర్, జి కిషన్, పి.రవీందర్ రెడ్డి, కె.జనార్దన్, జిల్లా కార్యవర్గ సభ్యులుగా దైద వెంకటేశ్వర్లు, సబీయాభాను, సీహెచ్.శ్రీలత, జి.బాలు, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా కొత్త వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిలర్లుగా చుంచు శ్రీశైలం, ఎ.సువర్ణ, సోమారపు ఐలయ్యలు ఎన్నికయ్యారు.

విద్యార్థులకు బెల్టులు పంపిణీ..

నవతెలంగాణ-ఇనుగుర్తి



మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు టై బెల్టులను పాఠశాల1981-82వ సంవత్సర పదవ తరగతి పూర్వ విద్యార్థులు పంపిణీ చేశారు. మండల పరిషత్ పాఠశాల విద్యార్థులకు స్నాక్స్ పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు అందరూ క్రమశిక్షణతో చదివి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు (ఎంఈఓ) రూపారాణి, అంతర్జాతీయ బ్యాడ్మింటన్ అంపైర్ పీడీ కొమ్ము రాజేందర్, అన్నం యాకయ్య, వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రణయ్, పూర్వ విద్యార్థులు వద్దిరాజు మోహన్, మాజీ సర్పంచ్ దార్ల రామ్మూర్తి, గంజి తిరుపతి రెడ్డి, రామగిరి వెంకటేశ్వర్లు, సంగ శ్రీరంగం, బత్తిని రాములు, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

తుడుందెబ్బ ఉమ్మడి జిల్లాల సదస్సులను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-కొత్తగూడ:

తెలంగాణ రాష్ట్రంలోని ఆదివాసీ హక్కుల పోరాట సమితి, తుడుందెబ్బ, ఉద్యమ బలోపేతం, ఆదివాసీల భారత రాజ్యాంగ హక్కుల చట్టాల అమలు కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఆదివాసీలను ఉద్యమంలో మమేకం చేసేందుకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సదస్సు ఉట్నూర్‌లో ఈనెల 20న, ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని భద్రాద్రి కొత్తగూడెంలో ఈనెల 30న, ఉమ్మడి వరంగల్‌లో డిసెంబర్ మొదటివారం హన్మకొండ అంబేద్కర్‌భవన్‌లో, ఉమ్మడి కరీంనగర్, జిల్లా కేంద్రంలో డిసెంబర్ 7న, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా కేంద్రంలో డిసెంబర్ 13న నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం రాష్ట్ర మహాసభలను రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో నిర్వహించడం జరుగుతుందని, మండలంలోని గ్రామ పంచాయితీ ఆవరణంలో జిల్లాల మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర జిల్లా మండల నాయకులు సిద్దబోయిన సంజీవ్, అలెం జంపయ్య, ఈక విజయ్‌కుమార్, ఆదివాసీ విద్యార్థి సంఘం నాయకులు బూర్క పవన్, పులసం శివకృష్ణ, వట్టం కౌశిక్, బొల్లి సుశాంత్, బంగారి చరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-బయ్యారం:



మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జన్మదిన వేడుకలు సోమవారం నిర్వహించారు. అదేవిధంగా జాతీయ విద్యా దినోత్సవం జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రాజు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ మొదటి విద్యా శాఖ మంత్రి అని అనేక విషయాలు విద్యార్థినివిద్యార్థులకు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీవో కె.సంతోష్, అధ్యాపకులు, విద్యార్థినివిద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

న్యూట్రిషన్ పోషణ ఆహార వితరణ

నవతెలంగాణ-తొర్రూర్



తొర్రూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం స్థానిక డెంటల్ డాక్టర్ మిరాజ్ పుట్టిన రోజును పురస్కరించుకొని లయన్స్ క్లబ్ పెద్ద వంగర ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తొర్రూరు ఆవరణలో గర్భిణీ స్త్రీలకు అందరికీ ఉచితంగా న్యూట్రిషన్‌తో కలిగిన పోషణ ఆహార వితరణ చేశారు. ఈసందర్భంగా తొర్రూరు ఏరియా హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ సుగుణాకర్ రాజు మాట్లాడుతూ పుట్టినరోజు పేద ప్రజల మధ్య జరుపుకోవడం సంతోషకరమన్నారు. అన్నం పరబ్రహ్మ స్వరూపం కావున అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఎంతో గొప్ప కార్యక్రమమన్నారు. .భూమి మీద ఏ దానం చేసినా సంతృప్తి కలగదని, ఒక్క అన్నదానానికి చాలు అనే సంతృప్తి కలుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో డాక్టర్ జ్వలిత మెడికల్ ఆఫీసర్, డాక్టర్ శంకర్ చిల్డ్రన్ స్పెషలిస్ట్ ఏరియా హాస్పిటల్, డాక్టర్ ప్రియాంక, వనాకర్‌రెడ్డి పారామెడికల్ ఆఫీసర్లు, నర్సింగ్ సిబ్బంది, పారామెడికల్ సిబ్బంది, హెల్త్ సూపర్వైజర్‌లు, హెల్త్ అసిస్టెంట్స్, ఆశావర్కర్లు, గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి

నవతెలంగాణ-కొత్తగూడ

మండలంలోని రౌతుగూడెం గ్రామ సమీపంలోని జగ్గారావుకుంటలో చేపల వేటకు వెళ్లి బోడ శ్రీను (43)అనే వ్యక్తి మృతి చెందాడు. కుటుంబసభ్యుల రోధనలతో పలువురు కంట తడిపెట్టారు గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

టైటస్ మృతి పార్టీకి తీరని లోటు

నవతెలంగాణ-పెద్దవంగర:

బీఆర్ఎస్ క్రియాశీలక నాయకుడు చిలుక టైటస్ (41) అకాల మరణం పార్టీకి తీరని లోటని ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, పాలకుర్తి దేవస్థానం మాజీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్యశర్మలు అన్నారు. టైటస్ అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మండల నాయకులు ఆయన భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు నమ్మిన బంటు అని, ఆయన పార్టీకి సుదీర్ఘ కాలంగా అందించిన సేవలను మరువలేనివని చెప్పారు. బాధిత కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈకార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి శ్రీరామ్, సంజయ్‌కుమార్, సీనియర్ నాయకులు శ్రీరామ్ సుధీర్, దుంపల సమ్మయ్య, విశ్వనాథుల జ్ఞానేశ్వరచారి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు చిలుక భిక్షపతి, కొరిపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, నిమ్మల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



కొనసాగుతున్న సమగ్ర కుటుంబ సర్వే..

తనిఖీ చేసిన ఎంఈవో శ్రీనివాస్

నవతెలంగాణ-పెద్దవంగర:



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ, రాజకీయ, విద్య, కుల, సామాజిక, ఆర్థిక సర్వే మండల వ్యాప్తంగా కొనసాగుతుంది. సోమవారం మండల కేంద్రంలో నిర్వహిస్తున్న సర్వేను మండల విద్యాధికారి బుధవారపు శ్రీనివాస్ పరిశీలించారు. సర్వేపై ప్రజల్లో నెలకొన్న సందేహాలను నివృత్తి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమగ్ర కుటుంబ సర్వేలో ప్రతి ఇంటింటికి తిరుగుతూ కుటుంబంలోని ప్రతి ఒక్కరి ఆధార్ నంబర్, ఫోన్ నెంబర్, కుటుంబంలోని వారి పూర్తి వివరాలను పక్కాగా సేకరించాలన్నారు. ఈకార్యక్రమంలో ఏపీఎం రమణాచారి, ఎన్యుమరేటర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లలో ఇబ్బందులు లేకుండా చూడాలి



కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కొనుగోలు కేంద్రాల పరిశీలన

నవతెలంగాణ-నెల్లికుదురు

ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్వరితగతిన ధాన్యం కొనుగోలు చేయాలని సోమవారం జిల్లా కలెక్టర్ అండ్ అద్వైత్‌కుమార్‌సింగ్ మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం నైనాల గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ గోడౌన్లను పరిశీలించారు. జిల్లా వ్యాప్తంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు కొనసాగించాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని రవాణా చేయు విషయంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని, రైతులకు ఆన్‌లైన్ విధానం ద్వారా డబ్బులు పడేందుకు తగున ఏర్పాట్లు చేయాలని సూచించారు. సన్నధాన్యం, దొడ్డు ధాన్యం కొనుగోలు కేంద్రాలను వేర్వేరుగా ఏర్పాటు చేయడం జరిగిందని అందుకు తగిన విధంగా వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ సూచనల మేరకు మాయిశ్చర్ చూసి ధాన్యాన్ని సేకరించాలని, తగినన్ని గన్నీ సంచులు సిద్ధంగా ఉంచుకోవాలని, ప్యాడీ క్లీనర్స్, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు తాగునీరు, విద్యుత్తు, మరుగుదొడ్ల, సదుపాయం కల్పించాలని సంబంధిత సెంటర్ నిర్వాహకులకు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్ఓ ప్రేమ్‌కుమార్, డీఎం సివిల్ సప్లై కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ రంగ సంస్థల్ని తమ గుప్పిట్లో పెట్టుకుంటున్న బీజేపీ

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్

నవతెలంగాణ- నెల్లికుదురు

ప్రభుత్వ రంగ సంస్థల్ని తమ గుప్పిట్లో పెట్టుకుని పరిపాలన కొనసాగిస్తున్న బీజేపీ ప్రభుత్వం మతవిద్వేషాలను రెచ్చగొడుతూ పరిపాలన కొనసాగిస్తుందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండలంలోని సీపీఐ(ఎం) మండల ఏడవ మహాసభ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో నియంతృత్వ మతోన్మాద బిజెపి మత విద్వేషాలను రెచ్చగొడుతూ దేశాన్ని పరిపాలిస్తుందని, రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కి న్యాయ వ్యవస్థను, ప్రభుత్వ రంగ సంస్థలను తమ గుప్పిట్లో పెట్టుకుని తమకు అనుకూలంగా మార్చుకొని మానవ హక్కులను కాలరాస్తున్నదని, దీని ద్వారా మధ్యతరగతి వర్గాలపై కక్షపూరిత రాజకీయాలు చేస్తూ రాజ్యమేలుతుందని, అదేవిధంగా దేశ సంపద అయిన ప్రభుత్వ సెక్టార్‌లో ఉన్న పరిశ్రమల విమానాశ్రయంలో రైల్వే ఎల్ఐసి ఇతర ప్రభుత్వ రంగాలను అప్పనంగా ప్రైవేటు పెట్టుబడిదారులకు అమ్ముకొని ఈదేశాన్ని, సంస్థలను తమ గుప్పిట్లో పెట్టుకుని తమకు అనుకూలంగా మార్చుకొని మానవ జీవితాన్ని అస్తవ్యస్తం చేస్తుందని ఆరోపించారు. అదేవిధంగా రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు చేసిన వాగ్దానాలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తుందని వెంటనే రైతు భరోసా స్కీమ్ అమలు చేయాలని, ఇందిరమ్మ ఇండ్లలో పారదర్శకత వహిస్తూ గ్రామ సభల్లో అర్హులైన పేదలకు ఇల్లు, ఇంటి స్థలం ఇవ్వాలని డిమాండ్ చేశారు.



టిఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ సర్పంచ్‌లకు పెండింగ్‌లో ఉన్న బిల్లులను చెల్లించకుండా ఇప్పుడు వారికి వత్తాసు పలకడం విడ్డూరంగా ఉందని, తక్షణమే మాజీ సర్పంచ్‌లకు బిల్లులు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈకార్యక్రమంలో ఈసంపల్లి సైదులు, పెరుమాండ్ల బాబుగౌడ్, గునిగంటి రాజన్న, సాగర శ్రీనివాస్, ఈమహాసభలో పెరమండ్ల తిలక్‌బాబు, బోడ మంగ్యానాయక్, సత్యనారాయణ, తోట యాకయ్య, బాణాల యాకయ్య, నలమాస ఏకాంతం, రామరాజు, సమ్మయ్య, కె.ఉప్పలయ్య, పుల్లయ్య, యాకోబు, జిల్లా ప్రజానాట్యమండలి కార్యదర్శి నక్క సైదులు, మచ్చ ఎంకన్న, శ్రీనివాస్, హరిత తదితరులు పాల్గొన్నారు.

నేడు మానుకోటలో సీపీఐ(ఎం) పట్టణ మహాసభ



సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి

నవతెలంగాణ-మహబూబాబాద్

సీపీఐ(ఎం) పార్టీ పట్టణ మహాసభను ఈనెల 12వ తేదీన మంగళ వారం(నేడు) మహబూబాబాద్‌లోని వర్తక సంఘం భవన్‌లో నిర్వహిస్తున్నట్లు సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి తెలిపారు. సోమవారం మహబూబాబాద్‌లో సీపీఐ(ఎం) పట్టణ కమిటీ సమావేశం జరిగింది. సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి మాట్లా డారు. సీపీఐ(ఎం) పార్టీ రాజకీయ విధాన ప్రకారం మూడు సంవత్సరాలకు ఒకసారి మహాసభలు జరుగుతాయని, ఈమహా సభలలో గత మహాసభలు తీసుకున్న నిర్ణయాలను సమీక్షించుకొని భవిష్యత్తు పోరాటాలను ఎంచుకోవడమే ఈ మహాసభల ముఖ్య ఉద్దేశ్యమన్నారు. మహబూబాబాద్ పట్టణంలో 57వ శాఖ మహాసభలు, రెండు ఏరియా కమిటీ మాహాసభలు జరుపుకొని మంగళవారం(నేడు) పట్టణ మహాసభ స్థానిక వర్తక సంఘం భవన్‌లో జరుగుతుందన్నారు. ఈమహాసభలో పట్టణంలో ఉన్న స్థానిక సమస్యలు, రోడ్లు, ఇంటి నెంబర్లు, ఇంటి పట్టాలు, కరెంట్ మీటర్లు, వీధిలైట్ల సమస్య, అదేవిధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను ఈమహాసభ చర్చించనున్నట్లు తెలిపారు. ఈమహాసభకు కేంద్ర కమిటీ పట్టణ కార్యదర్శి సీతారాంనాయక్ హాజరవుతారన్నారు. ఈకార్యక్రమంలో పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు అల్లి శ్రీనివాస్ రెడ్డి, రావుల రాజు, చీపిరి యాకయ్య, హేమానాయక్, తోట శ్రీనివాస్, తాజ్జు, కుమ్మరికుంట్ల నాగన్న, గౌను వెంకన్న, బానోతు వెంకన్న, ఎర్ర శ్రీను, యమగాని వెంకన్న రజాక్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు జీవన భృతి ఇవ్వాలి



అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ముంజపల్లి వీరన్న

నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 60 లక్షల మంది వ్యవసాయ కూలీలకురూ.12 వేల వేతన భృతిని రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఎఐపీకేఎంఎస్)రాష్ట్ర ఉపాధ్యక్షులు ముంజంపల్లి వీరన్న అన్నారు. సంఘం రాష్ట్ర కమిటీ ముద్రించిన కరపత్రాలను సోమవారం జిల్లా కేంద్రం మహబూబాబాద్‌లో విడుదల చేశారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ సంఘం పిలుపులో భాగంగా నవంబర్ 10 నుండి 24 వరకు గ్రామాలలో విస్తృత ప్రచారం, 25నుండి 30 వరకు మండల, డివిజన్ కేంద్రాలలో ఆందోళన కార్యక్రమం, డిసెంబర్ 2న జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నాలు జయప్రదం చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం మీద ఆధారపడ్డ కూలీలు సరైన పని దొరకక పట్టణాలకు వలస పోలేక అర్థాకలితో జీవిస్తున్నారన్నారు. పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలు, భరించలేని విద్యా, వైద్యం ఖర్చులు వ్యవసాయ కూలీల జీవన విధానంపై తీవ్ర దుష్ప్రభావం చూస్తున్నాయన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన ఎన్నికల మేనిఫెస్టోలో వ్యవసాయ కూలీలను గుర్తించి వారికి జీవన భృతి కింద సంవత్సరానికి రూ.12,600 చెల్లిస్తానని ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలన్నారు. వ్యవసాయ కూలీలకు సమగ్ర వేతన చట్టం చేసి వారిని కార్మికులుగా గుర్తించి భవన నిర్మాణ కార్మికుల మాదిరిగా సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా 14 కోట్ల మంది వ్యవసాయ కూలీలు ఉన్నారని వారికి సమగ్ర వేతన కూలీల చట్టాన్ని మోడీ సర్కార్ తీసుకు రావాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. సంఘం జిల్లా అధ్యక్షులు బడపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు ఉమ్మగాని సత్యంలు మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ కూలీల వద్దకు వెళ్లి విస్తృత ప్రచారం చేయాలని, మండల డివిజన్ జిల్లా కేంద్రాలలో జరుగు ఆందోళనలో వ్యవసాయ కూలీలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. సంఘం జిల్లా నాయకులు ఆలకుంట్ల కొమురయ్యతోపాటు వెంకన్న, గాని బాలు, సాయిలు శ్రీను, సతీష్ రాజులు పాల్గొన్నారు.

అధికారులు సిబ్బందిని ఇబ్బందులు పెడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి

తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ రఫీ

నవతెలంగాణ-మహబూబాబాద్

అతి త్వరలో జిల్లా నుండి లాంగ్ లీవ్ పెట్టి పోనున్న ఉన్న సమాచార పౌర సంబంధాల శాఖ జిల్లా అధికారి అనే తప్పుడు వార్తా శీర్షిక రాసిన జిల్లా సమాచార, పౌర సంబంధాల శాఖ అధికారిపై ఇలాంటి వార్తలు రాయడం ద్వారా నిజమైన జర్నలిస్టులకు, ప్రజలకు తప్పుడు సమాచారం ఇస్తూ వార్త కథనాలు రాసిన వారిపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ రఫీ అన్నారు. జర్నలిస్టులమని చెప్పుకుంటున్న కొంత మంది వైఖరికి నిరసనగా సోమవారం మహబూబాబాద్ లోని జిల్లా కలెక్టరేట్ ఎదుట ఉద్యోగ సంఘాలు, కలెక్టరేట్ ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేస్తూ ధర్నా చేశారు. ఈ సందర్భంగా రఫీ మాట్లాడారు. ఏదైనా శాఖా పరమైన వార్త రాసేముందు సంబంధిత శాఖ



అధికారి హెచ్‌వోడీ ద్వారా వివరణ తీసుకుని వార్తలు రాయాల్సి ఉంటుందన్నారు. గత కొంతకాలంగా కొంతమంది జర్నలిస్టులమని చెప్పుకుంటూ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం చుట్టూ, జిల్లా వ్యాప్తంగా అన్ని మండల స్థాయి అధికారులను, మహబూబాబాద్ తహసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతూ మహిళా ఉద్యోగులను, అధికారులను, సిబ్బంది, వ్యక్తిగత విషయాలపై ఇబ్బంది పెడుతున్నట్లు విమర్శించారు. అర్హతలు లేకున్నా తప్పుడు వార్త కథనాలు రాస్తున్న వారిపై చట్టపరమైన తీసుకోవాలని, మహమ్మద్ రఫీ, శ్రీనివాస్‌లు కోరారు. అంతకుముందు జిల్లా ఎస్పీని కలిసి సంబంధిత వ్యక్తులపై చర్య తీసుకోవాల్సిందిగా ఫిర్యాదు చేశారు. అనంతరం తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం నాన్ గెజిటెడ్, రెవెన్యూ ఉద్యోగుల సంఘం, అన్ని విభాగాల ఉద్యోగులు భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి వివిధ సంఘాల నాయకులు డీపీఆర్‌వోకు మద్దతు పలుకుతూ ఉద్యోగులకు సంఘీభావం ప్రకటించారు. ఈకార్యక్రమంలో ట్రెస్సా జిల్లా అధ్యక్షుడు భగవాన్ రెడ్డి, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు వడ్డేబోయిన శ్రీనివాస్, టీజీవో ప్రధాన కార్యదర్శి కొప్పు ప్రసాద్, తహసిల్దార్లు సునీల్‌రెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్‌కుమార్, నారాయణమూర్తి, డీపీఆర్‌వో రాజేంద్రప్రసాద్, డిజిఓ జాయింట్ సెక్రెటరీ డాక్టర్ నరేష్, ట్రెజరీ ఎన్జీవోస్ నాయకుడు వెంకన్న, ఫిరోజ్, సునీల్, జిల్లా అధికారులు, అన్ని విభాగాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సర్వే ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలి

సహకార అధికారి వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-పెద్దవంగర:



ప్రభుత్వం చేపట్టిన సామాజిక ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేను ఎన్యుమరేటర్లు సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా సహకార అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మండలంలోని చిట్యాల గ్రామంలో కొనసాగుతున్న సర్వేను ఆయన పరిశీలించారు. ఎన్యుమరేటర్లతో మాట్లాడి పలు సూచనలు చేశారు. ప్రజల్లో నెలకొన్న పలు సందేహాలను నివృత్తి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమగ్ర సర్వే ద్వారా ప్రజల యొక్క సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల అంశాలపై సమాచారం సేకరించడం మాత్రమేనన్నారు. ప్రజలకు సర్వే పట్ల ఎలాంటి అనుమానం అవసరం లేదని, సర్వే ఉద్దేశాన్ని వారికి వివరించారు. ప్రభుత్వం నిర్ణయించిన గడువు తేదీలోగా సర్వే ప్రక్రియను పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఎన్యుమరేటర్ల, సూపర్‌వైజర్ల విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట మండల సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

కులగణన సర్వేలో విశ్వబ్రాహ్మణ కులనామాన్ని చేర్చాలి

ఆర్డీవోకు వినతి పత్రం అందజేత



నవతెలంగాణ-తొర్రూరు

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన కులగణన సర్వేలో విశ్వ బ్రాహ్మణ కులనామాన్ని చేర్చా లని సోమవారం స్థానిక రెవెన్యూ డివిజన్ అధికారికి, తహసీల్దార్లకు వినతిపత్రాలను అంద జేశారు. ఈసందర్భంగా విశ్వబ్రాహ్మణ సంఘీయులు సంయుక్తంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వేలో విశ్వబ్రాహ్మణ సామాజిక వర్గాన్ని అవమానపరిచే విధంగా కులం పేరు ప్రస్తావన లేకుండా సర్వే ఫామ్‌లో కేవలం వృత్తులకు సంబంధించిన కోడ్‌లు కేటాయించి వర్గీకరణ చేపట్టడం శోచనీయమన్నారు. కుల ప్రాతిపదికన బీసీ-బిసీరియల్ నెం.21లో విశ్వబ్రాహ్మణులుగా చేర్చి నటువంటి ప్రభుత్వం కులగణన సర్వేలో మాత్రం విశ్వబ్రాహ్మణ పదం తొలగించడం ఎంతవరకు సమంజసమని పేర్కొంటూ ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సర్వే ఫారంలో వృత్తి నామాలను తొలగించి విశ్వబ్రాహ్మణ అనే పదాన్ని చేర్చి ఒకే కోడ్‌ను కేటాయించాల్సిందిగా ప్రభుత్వాన్ని విశ్వబ్రాహ్మణ సంఘీయులు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో చెన్నోజు విజయకుమారాచారి, కల్లూరి నాగేంద్రాచారి, దేవరకొండ శ్రీనివాసాచారి, తంగెళ్లపల్లి పూర్ణాచారి, సల్వోజు దేవేంద్రాచారి, కల్లూరి కుషాల్, రాగి శ్రీనివాసచారి, దేవరకొండ కృష్ణప్రసాద్, తంగెళ్లపెల్లి విష్ణు, పోలోజు రామేశ్వరాచారి, పూసాల భాస్కరాచారి, రామగిరి, విక్రమ్, శర్మ, ముత్తోజు వినయకుమార్‌శర్మ , అలుగోజు శ్రీధం, సంఘనాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతుల ప్రధానం

నవతెలంగాణ- కొత్తగూడ



మండలంలోని ఎంపీపీఎస్ దొరవారి వేంపల్లి పాఠశాలలో జాతీయ విద్యా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులకు వివిధ సామర్థ్యాల పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజే శారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సువర్ణపాక క్రిష్ణ మాట్లాడుతూ మన దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో సమరయోధులు బ్రిటీష్ పాలకులపై విరోచితంగా పోరాడారని, అలాంటి సమరయోధులలో మౌలనా అబుల్ కలాం అజాద్ కూడా ఒకరన్నారు. అయన కేవలం పోరాటమే కాక, స్వాతంత్ర్యానంతరం మొట్టమొదటి కేంద్ర విద్యా శాఖ మంత్రిగా దేశానికి సేవలందించారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అండెం క్రిష్ణ రెడ్డి, అంగన్‌వాడీ టీచర్ భారతి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సర్వే చేసే ఉపాధ్యాయులపై ఒత్తిడి తగ్గించాలి..

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:



తెలంగాణ ప్రోగ్రెసి టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల శాఖ ఆధ్వర్యంలో సమగ్ర కుటుంబ సర్వే చేసే సమయంలో ఎదర్కొంటున్న సమస్యల పరిష్కారానికై ఎంపీడీవోకి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు చీకటి వెంకట్రాం నర్సయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేలో ఒక్కొక్క ఎన్యూమరేటర్ 150 కుటుంబాలు సర్వే చేయాలని ప్రకటించినప్పటికీ వాస్తవ రూపంలో ఆసంఖ్య 200కి పైగా చేరిందని, ఒక ఉపాధ్యాయుడు ఇన్ని కుటుంబాల వివరాలను సేకరించడం అంటే కష్టసాధ్యమైన విషయమని, పైగా ఈనెల 18 వరకే గడువు అని అధికారులు ఒత్తిడి తేవడం కూడా ఉపాధ్యాయులను మానసిక ఆందోళనకు గురిచేస్తుందన్నారు. ప్రభుత్వ లక్ష్యం నెరవేరాలంటే, సర్వే సమగ్రంగా పూర్తి కావాలంటే తక్షణమే అధికారులు అదనపు ఎన్యుమరేటర్‌లను నియమించాలని, సర్వే గడువు తేదీని కూడా పెంచాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల శాఖ ప్రధాన కార్యదర్శి నరసింహరాజు, కార్యదర్శులు ఉట్కూరి ప్రణయ్, వీసం నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:

కేసముద్రం మండల కేంద్రంలోని గణపతి మినీ ఫంక్షన్ హాల్ కేసముద్రంలో 1998-99 పదవ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమం సోమవారం జరిగింది. ఈకార్యక్రమంలో తమకు విద్యను బోధించిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. చిన్ననాటి మధురస్మతులను జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని సంతోషించారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జగన్మోహన్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, మోహన్‌రావు, విద్యార్థులు రామడుగు శ్రీనివాస్, కాంపాటి మహేందర్, వల్లందాస్ రవి, నాగేల్లి రవీందర్, తుమ్మ తిరుపతి, కె.సునీత, ఖాజా, కె.మంజుల, శ్వేత తదితరులు పాల్గొన్నారు.

